16-11Pg1fVRS.qxd:16-11Pg1fVRS.qxd 1/1/02 9:09 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM



కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 285 పేజీలు: 16 వెల: 8.00


# ఇంధన రంగంలో సైబర్ భద్రత



శనివారం విశాఖలో ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఎంఒయు కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండి జెరెమీ జర్గెన్స్, సిఎస్ కె.విజయానంద్

## ఎఐ ద్వారా విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలు తగ్గించే చర్యలు

## ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు

## సిఇసిఆర్‌సి ఏర్పాటుపై ఎంఒయు కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

## వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో రాష్ట్రం కీలక ఒప్పందం

## తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుదుత్పత్తి: మంత్రి లోకేష్

**విశాఖపట్టణం, నవంబరు 15, ప్రభాతవార్త:** ఇంధన భద్రత కోసం మెరుగైన రక్షణ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదే సమయంలో టెక్నాలజీని వినియోగించి ప్రజలకు లబ్ధి కలిగేలా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు ఉండాలని అభిప్రాయపడ్డారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఇంధన భద్రత, విద్యుత్ రంగంలో అధునాతన టెక్నాలజీ వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకుంది. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటుపై జూనినీతో ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు మాట్లాడుతూ 'ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు జూనినీ ముందుకు రావడం సంతోషం. ప్రపంచం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగం గురించే ఆలోచన చేస్తోంది. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఏపీలో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగాం. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలి. అప్పుడే ఇంధన రంగంలో సుస్థిరత సాధ్యం అవుతుంది. వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలు, గృహాలు ఇలా అన్నిటికీ ఇలా ప్రతి రంగానికీ విద్యుత్ అవసరమే. ఈ మేరకు విద్యుత్ డిమాండ్‌ను >>2



## ఇంటికో పారిశ్రామికవేత్త ప్రభుత్వ లక్ష్యం

### ఎపిని భారత్ టెక్ రాజధానిగా మారుస్తాం

### ఆర్‌టిఐహెచ్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్

### ఆరు సంస్థలతో ఎంఒయు

**విశాఖపట్నం, నవంబరు 15 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉంది. అభివృద్ధి, పరిపాలన, భాగస్వామ్యాన్ని నేడు ఇన్నోవేషన్ నిర్ణయిస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆర్ టిఐహెచ్ - వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ -ఇన్నోవేషన్, ఇంక్లూజన్ అండ్ ఇంపాక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలన్నది మా విజన్. దీనిని కొంతమందికి మాత్రమే దక్కే హక్కుగా కాకుండా ఆచరణీయ మార్గంగా చూడాల్సి ఉంది. 2029నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నొవేషన్ ఆధారిత రాష్ట్రంగా మార్చాలని మేము కోరుకుంటున్నాం. ఈ రంగంలో 20వేలకు పైగా స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలు, 10 ప్రధాన రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయడం మా లక్ష్యం. ఇది కేవలం స్టార్టప్ ల సంఖ్య గురించి మాత్రమే కాదు. విద్యార్థులు, ఎంఎస్ఎంఇలు, భారీ పరిశ్రమలు, ప్రభుత్వంతో సహా అందరిలోనూ ఇన్నోవే షన్ మైండ్ సెట్ కల్పించే మా ప్రధాన ధ్యేయం. మీ కలలు నిజం కావాలంటే ముందు కలలు కనాలిమీ కలలు నిజం కావాలంటే ముందు కలలు కనాలని ఏపీజే అబ్దుల్ కలాం గారు చెప్పారు. 90వ దశకంలో చంద్రబాబునాయుడు గారు కూడా ఇంటికో ప్రొఫెషనల్ గురించి మాట్లాడారు. ఈ రోజు కుటుంబానికో పారిశ్రామికవేత్త గురించి మాట్లాడుతున్నారు. ప్రతిభను గ్రామ స్థాయిలోనే గుర్తించి వారి ఆలోచనను పెంచడంతో పాటు వాటిని అమలుపరిచే విధంగా >>2

### ఎర్రచందనం అక్రమరవాణా నిరోధానికి

## ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

### పోలీసు, అటవీశాఖల మధ్య సమన్వయం ప్రధానం: డిసిఎం పవన్



**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద అని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పర్యావరణపరంగానూ, ఆధ్యాత్మికంగానూ, ఆర్థికంగానూ దీనికి ఉన్న ప్రాధాన్యం అపారమైందని ఏపీ ఉపముఖ్యమంత్రి అన్నారు. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. పవన్ కళ్యాణ్ శనివారం మధ్యాహ్నం అటవీశాఖ ఉన్నతాధికారులతో ఎర్ర చందనం పరిరక్షణ, అక్రమ రవాణా నిరోధానికి ఉన్న మార్గాలపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడు >>2

# సిఐ సతీష్‌ది హత్యేనా!

### సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు

### ఘటనా స్థలంలో మరిన్ని ఆధారాల కోసం అన్వేషణ




వివరాలపై ఆరా తీస్తున్న సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్

**తాడిపత్రి, నవంబరు 15, ప్రభాతవార్త:** తిరుమల పరకామణి చోరీ కేసులో కీలకంగా ఉన్న సీఐ సతీష్ కుమార్‌ది హత్యేననే దిశగా పోలీసులకు పలు ఆధారాలు లభిస్తున్నాయి. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి వద్ద శుక్రవారం ప్రాణాలు కోల్పోయిన పూర్వ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి(ఎవిఎస్‌వో) సతీష్ కుమార్ కేసును పోలీసు ఉన్నతాధికారులు ప్రతిష్టాత్మకంగా తీసు కున్నారు. పరకామణి కేసును విచారిస్తున్న >>2



## నేడు విజయవాడకు సిజెఐ గవాయ్


**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం విజయవాడకు రానున్నారు. ఉదయం 11 గంటలకు >>2

Download the App here.
TRUST
VERIFIED CAR HISTORY**
AVAIL 3 FREE SERVICES** @5000++ MARUTI SUZUKI SERVICE STATIONS
QUALITY
376 QUALITY CHECK POINTS
UP TO 1 YEAR WARRANTY**
TRUE VALUE CERTIFIED
For enquiry, call 1800 102 1800 | Visit www.marutisuzukitruevalue.com
VISAKHAPATNAM: VARUN MOTOR - SIRIPURAM: 9966739777, PENDURTHI: 7799224440 GAJUWAKA: 8886020044, MURALINAGAR: 9052267733 | JAYABHERI AUTOMOTIVES MADDILAPALEM : 8008333557, GOPALAPATNAM :7780636899 | SRIKAKULAM: VARUN MOTOR : 8886521999 | VIZIANAGARAM: JAYABHERI AUTOMOTIVES : 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR(AUTO NAGAR): 9885173738 | VARUN MOTORS(HUKUMPETA) : 8886616717 | KAKINADA: SB MOTOR : 8886661920.
*T&C Apply. For detailed T&C kindly visit nearest dealership. **Verified Car History & Warranty applicable on True Value certified cars. Free service is applicable on labour charges only. Images used are for illustration purposes only.

16-11pg2exHMNWJQET.qxd:16-11pg2exHMNWJQET.qxd 1/1/02 9:13 AM Page 1





శనివారం విశాఖలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెర్మీ జర్గన్స్‌తో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# ఇంధన రంగంలో సైబర్ భద్రత

>> తట్టుకునేందుకు మరింత విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ప్రజలకు లాభాలుకల్గించేలా, మరింత మేలు జరిగేలా ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా విధానాలను కూడా తయారు చేసుకుంటున్నాం. ట్రాన్స్ మిషన్ నష్టాలను కూడా గణనీయంగా తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టాం. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రజలకు ప్రయోజనాలు కలిగేలా వ్యవస్థలు ఉండాలి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ఏపీలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టునువేగంగా చేపట్టాం అని ముఖ్యమంత్రి వివరించారు.

**డేటా సెంటర్లకు విద్యుత్ తక్కువ ఖర్చులో ఇవ్వగలగాలి: నారా లోకేష్:** ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకువెళ్తోంది. 6 గిగావాట్ల సామర్ధంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశాం. ఇప్పుడది సాకారం అయ్యింది. ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్ తయారు చేయటం ఓ సవాలు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ము ఖ్యమైన అంశం. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే ఖర్చులు పెరిగిపోతాయి. అందుకే ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు వాటిని నిజం చేస్తున్నారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుంది. సీఎం ఆలోచన చేస్తే దానిని తక్షణం అమలు చేయాలని ఆదేశిస్తారు. అందుకే మంత్రులుగా మేమూ అధికారులు అంతా వాటిని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను." అని లోకేష్ చెప్పారు.

**గ్రీన్ ఎనర్జీలో ఏపీకి భారీగా పెట్టుబడులు : మంత్రి గొట్టిపాటి:** ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ టెక్నాలజీ కోసం మాత్రమే కాకుండా ఇంధన వ్యవస్థల రక్షణ కోసం CECRC ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ఏపీ 160 గిగావాట్ల గ్రీన్ విద్యుత్ ఉత్పత్తి దిశగా భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ఈ సమయంలో విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని మంత్రి గొట్టిపాటి అభిప్రా యప డ్డారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరేమీ జర్గన్స్ మాట్లా డుతూ ఏఐ ట్రాన్సిషన్ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినం దనీయమని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన భద్రత విషయంలో భారత్‌లో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయని... ఇలాంటి సమయంలో వ్యవస్థల రక్షణ అత్యంత కీలకమైన అంశమని వివరిం చారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరమవుతాయని జేరేమీ సూచించారు. ఈకార్యక్రమంలో సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

# సిఐ సతీష్‌ది హత్యేనా!

>> సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ స్వయంగా సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి కొన్ని వివరాలను ఆరాతీశారు. ఆయనతో పాటు ఘటనా స్థలానికి వచ్చిన డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీష్, ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరిలను ఆయన పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. సీన్ రీ కన్‌స్ట్రక్షన్‌లో భాగంగా 50 కిలోల మనిషి ఆకార బొమ్మను రైలు నుంచి పడదోసి ప్రయోగాత్మక ప్రక్రియను చేపట్టమని ఆయన సూచించినట్లు తెలిసింది. అలాగే సతీష్ కుమార్ ప్రయాణించిన బోగిలోని సహ ప్రయాణీకుల వివరాలు ఆరా తీయాలని ఆయన పోలీసు అధికారులకు సూచించారు. సతీష్ కుమార్ చరవాణితో పాటు ఆయన భార్య మమత చరవాణిల్లోని కాల్ లిస్ట్‌ను పరిశీలించడానికి వాటిని ఎఫ్ఎస్ఎల్‌కు పంపాలని ఆయన సూచించారు. సంఘటనా స్థలమంతా పోలీసు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలను నమోదు చేసుకున్నారు. సతీష్ కుమార్ మృత దేహంతో పాటు కిందపడిపోయిన ఆయన చరవాణి ఏ మాత్రం పగిలిపోకపోవడం కూడా పోలీసు అధికారుల్లో పలు అనుమానాలను రేకెత్తించింది. సీన్ రీకన్‌స్ట్రక్షన్‌లో భాగంగా అదే రైలు అదే వేగంతో వెళుతుండేలా బొమ్మను కూర్చోబెట్టి, నిల్చోబెట్టి, తోస్తున్నట్లు వివిధ ప్రక్రియలు నిర్వహించి పరిశీలించారు. వాస్తవగా సతీష్‌కుమార్ మృతదేహం పడి ఉన్న దూరం, బొమ్మలు వివిధ ప్రక్రియల్లో పడిన దూరాలకు పోలికే లేకపోవడంతో సతీష్ కుమార్‌ది హత్యేననడానికి ఇప్పటి వరకు లభించిన ఆధారాలకు మరింత బలం చేకూరినట్లయిందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. సతీష్ ప్రమాదవశాత్తు రైలు నుంచి పడినా, ఆత్మహత్యకు పాల్పడినా మొహం వైపు తీవ్రగాయాలు కావాలి కాని, తల వెనుక వైపు, వీపు వైపు గాయాలు కావడం పలు అనుమానాలకు తావిస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు దీన్ని హత్యగా పరిగణించి ఆ కోణంలోనే దర్యాప్తు ముమ్మరం చేయడంతో త్వరలోనే ఓ నిర్ధారణకు రావచ్చని తెలుస్తోంది. సతీష్ మృతి విచారణ మరింత వేగవంతం చేయడానికి ఇప్పటికే 10 పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. రాష్ట్రస్థాయిలో సంచలనం రేకెత్తించిన పరకామణి కేసులో కీలక అధికారి మరణం కూడా అంతే స్థాయిలో సంచలనంగా మారడం గమనార్హం.


సంఘటన పునర్నిర్మాణ(సీన్‌రీకన్‌స్ట్రక్షన్) తీరును పరిశీలిస్తున్న పోలీసులు

# సిఐ సతీష్‌కుమార్ మృతిపై కేసు నమోదు

## తాడిపత్రి సబ్‌డివిజన్‌కు కేసు బదలాయింపు

**గుత్తి, నవంబరు 15 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే రిజర్వుడు సిఐగా విధులు నిర్వహిస్తున్న సతీష్‌కుమార్ శుక్రవారం తెల్లవారుజామున గుత్తి జిఆర్‌పి పరిధిలోని కోమలి రైల్వే స్టేషన్ సమీపంలో మృతి చెందిన సంఘటనలో స్థానిక రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూల్ జిల్లా పత్తికొండకు చెందిన బ్రహ్మయ్య, చిదంబరమ్మ కుమారుడైన సతీష్‌కుమార్ గతంలో తిరుమలలో ఏవిఎస్ఓగా విధులు నిర్వహించేవారు. గత మూడు నెలల క్రితం గుంతకల్లు రైల్వేకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన తిరుమల దేవస్థానం పరకామణి కేసు వ్యవహారంలో సాక్ష్యం ఇచ్చేందుకై గురువారం రాత్రి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్‌నెంబర్ 12794)లో ఏ1 కోచ్ సీటు నెంబర్ 29లో గుంతకల్లు నుండి తిరుపతికి ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయంకోమలి రైల్వే స్టేషన్ సమీపంలో కి.మీ.373/911 సమీపంలో మృతుడిగా అగుపించాడు. గమనించిన రైల్వేకీ మెన్ షంషేర్ ఈ సమాచారాన్ని కోమలి రైల్వేస్టేషన్ మేనేజర్ రమేష్‌బాబుకు అందించాడు. ఆయన జిఆర్‌పి ఏఎస్ఐ ప్రేమ్‌కుమార్‌కు సమాచారం ఇచ్చారు. తదుపరి మృతుడి వద్ద ఉన్న ఐడీ కార్డు మేరకు ఆయన వివరాలను తెలుసుకున్నారు. తదుపరి మృతుడి సోదరుడు హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిఆర్‌పి ఇన్‌చార్జ్ ఎస్ఐ చంద్ర కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు అధికారి గుంతకల్లు రైల్వే సిఐ అజయ్‌కుమార్ మాట్లాడుతూ రిజర్వుడు సతీష్‌కుమార్ మరణం ప్రమాదవశాత్తు కాదని హత్య జరిగినట్లు వైద్యనివేదికలో తెలుస్తోందన్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసును తాడిపత్రి పోలీస్‌సబ్ డివిజన్ తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు కేసు బదలాయించామని తెలిపారు. అయితే ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది.

# టెక్స్‌టైల్స్‌లో రూ.4380కోట్ల పెట్టుబడులు

## సీఎం చంద్రబాబు, మంత్రి సవిత సమక్షంలో ఒప్పందాలు

## కుదిరిన 7ఎంఓయులు, 6,100ఉద్యోగాల రాక

### విశాఖ,చిత్తూరు.గుంటూరు,శ్రీసత్యసాయి,అనకాపల్లిలో పరిశ్రమల ఏర్పాటు

### రూ.4వేల కోట్లతో ఫిన్లాండ్‌కు చెందిన ఇన్ఫినిటెడ్ ఫైబర్ సంస్థ పెట్టుబడులు

**విశాఖపట్నం, నవంబరు 15,ప్రభాతవార్త:** విశాఖలో జరిగిన సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో టెక్స్‌టైల్స్ రంగంలో రూ.4380.38కోట్ల మేరక 7ఏంఓలు జరిగాయి. ఈ ఒప్పందాలతో ప్రత్యక్షంగా 6100ఉద్యోగాలు లభించనున్నాయి. విశాఖ సమ్మిట్‌లో శనివారం మంత్రి సవిత సమక్షంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. టెక్నికల్ టెక్స్‌టైల్స్, రీసైకి ్లంగ్, గారె ్మంట్స్, సిల ్క్ అప్పారెల్స్ రంగాల్లో ఈ పెట్టుబడులు పెట్టడానికి ఇన్వెస్టర్స్ ఆసక్తి చూపారు. విశాఖపట్నం, చిత్తూరు, గుంటూరు, శ్రీసత్యసాయి, అనకాపల్లి జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడిదారుల ముందుకొచ్చారు. కామధేను సటికా సంస్థ రూ.90కోట్లతో కృష్ణాజిల్లా మచిలీపట ్నంలో పరిశ్రమ ఏర్పాటు చేయనున్నారు. ఈ పరిశ్రమతో 650మందికి ఉద్యోగాలు రానున్నాయి. చిత్తూరు జిల్లా గంద్రాజుపల్లిలో జీనియస్ ఫిల్టర్స్ సంస్థ రూ.120కోట్లు, దీంతో 250మందికి ఉపాధి లభించనుంది. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో అరవింద్ అపెరల్ పార ్క్ రూ.20కోట్లు పెట్టుబడులు పెట్టనుంది, దీనివల్ల 2వేల ఉద్యోగాలు రానున్నాయి. గుంటూరులో వామిని ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.35కోట్లు, విశాఖలో ఎంవిఆర్ టెక్స్‌టైల్స్ రూ.105.38కోట్ల మేరక పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థ యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ సంస్థ ఏర్పాటుతో 900ల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అనకాపల్లిలో బిసీయుబిఈ టెక్స్‌టైల్స్ యాజమాన్యం రూ.10కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 100మందికి ఉపాధి కల్పించనుంది.

సీఎం చంద్రబాబు సమక్షంలో రూ.4వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం ఫిన్లాండ్‌కు చెందిన ఇన్ఫినిటెడ్ ఫైబర్ సంస్థ ఏపిలో రూ.4వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు, మంత్రి సవిత సమక్షంలో ప్రభుత్వంతో ఇన్ఫినిటెడ్ ఫైబర్ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ విశాఖలో ఏర్పాటుకానుంది, టెక్స్‌టైల్స్ రీసైక్లింగ్ టెక్నాలజిని ఈ సంస్థ భారత్ కు తొలిసారి తీసుకొస్తుంది. మొత్తం 7ఒప్పందాలు ద్వారా ఏపి టెక్స్ టైల్స్ రంగంలో రూ.4380.38కోట్ల మేర పెట్టుబడులు తరలివచా ్చయి. ఈ పరిశ్రమల ఏర్పాటుతో 6100ఉద్యోగాలు రానున్నాయి.

**టెక్స్‌టైల్స్ రంగానికి ఊతం : మంత్రి సవిత**

విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో చేసుకున్న ఒప్పందాతో ఏపి టెక్ ్స్‌టైల్ ్స రంగానికి ఊతం లభించిందని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత ్వంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతనటెక్స్‌టైల్స్ విధానంతో ఏపిలో పెట్టుబడులు పెట్టడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారన్నారు. వారే కాక మరింత మంది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఈ పరిశ్రమలను ఆరు నెలల్లో నెలకొల్పనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

# ఇంటికో పారిశ్రామికవేత్త ప్రభుత్వ లక్ష్యం

>> కృషిచేయడం జరుగుతుంది. పెద్ద కంపెనీలు ఎప్పుడూ పెద్ద పెద్ద కార్యాలయాల్లో ఉద్భవించలేదు. సమాజంలోని సమస్యల నుంచి ఉద్భవించాయి. ఇక్కడ కూడా అలాంటి ఎంతోమంది ఉన్నారు. మాకు కావాల్సింది కూడా అదే. ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాడం, యువ వ్యాపారవేత్తలను నడిపించడం, వారికి శిక్షణ ఇవ్వడం, తగిన వేదిక కల్పించడమే ప్రభుత్వ లక్ష ్యం. మా దార్శనికతకు కార్యరూపం ఇచ్చే సంస్థగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH) పనిచేస్తుంది. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులు ఆవిష్కర్తలను కలిపే ఒక వేదిక ఇది. వీటిద్వారా డీసెంట్రలైజ్డ్ ఇన్నోవేషన్ ను ప్రోత్సహిస్తాం. ప్రతి హబ్ అండ్ స్పోక్ కేంద్రాలు కార్పొరేట్, అకడమిక్ పార్టనర్ల ఆధ్వర్యంలో ఉంటాయి. దీనివల్ల ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యంతో బలమైన ఇన్నోవేషన్ నెట్‌వర్క్ రూపుదిద్దుకుంటుంది. ఆర్ టిఐహెచ్ ద్వారా మన దగ్గర ప్రస్తుతం పూర్తిస్థాయిలో స్టార్టప్ లైఫ్‌సైకిల్ ఉంది. ఐడియా డిస్కవరీ, ఫ్యూచర్ ఫౌండర్స్, కేటలిస్టు, వెలాసిటీ ల్యాబ్స్ ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడమే మా లక్ష ్యం. APIC, MIవిని ద్వారా ప్రోటోటైపింగ్, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ యూనిట్ల ద్వారా ఇంక్యూబేషన్ చేపడతాం. ఆంధ్రప్రదేశ్‌ను భారత్ కు టెక్ రాజధానిగా మారుస్తాంమేం పరిపాలనలో కొత్తధనాన్ని నేరుగా ప్రవేశపెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను భారత్ కు టెక్ రాజధానిగా మారుస్తాం. కోఇన్నోవేటర్స్, స్టార్టప్‌లకు ప్రభుత్వం తొలి కస్టమర్ గా ఉంటుంది. ఆర్ టిఐహెచ్ GovTech ద్వారా వాస్తవిక సమస్యలను గుర్తించి వెనువెంటనే పరిష్కరిస్తాం. హ్యాకథాన్‌లు నిర్వహించి స్టార్టప్‌లు అమలు, స్కేల్ చేయగలిగే సొల్యూషన్‌లు అందిస్తాం. ఇది కొత్త మోడల్ !! ప్రజా సమస్యల ఆధారంగా పరిష్కారాలకు ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహిస్తాం. ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలో గుర్తింపు పొందాలన్నదే మా లక్ష ్యం. ముఖ్యంగా ఇక్కడ ప్రారంభించి ప్రపంచాన్ని గెలవాలనుకునే మహోన్నత లక్ష ్యం కలిగిన కొత్తతరం ఎంటర్ ప్రెన్యూర్స్ కోసమే ఈ ప్రయత్నం.

వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్ అన్నది కేవలం నినాదం కాదు. ఇది కొత్త అభివృద్ధి నమూనా. దీన్ని సాధించేందుకు, AP Innovation !! Startup Policy 2024 ను ప్రవేశపెట్టాం. విద్యార్థి దశ నుంచి వ్యాపారవేత్తగా ఎదిగేందుకు ఇందులో స్పష్టమైన మార్గాలు ఉన్నాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. నారా లోకేష్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూమంత్రి నారా లోకేష్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకోవడం జరిగింది. ఏపీ వాగ, స్టార్టప్ యూఏఈ, క్వాంటమ్ ఏఐ, AIM/AIG, స్టార్టప్ రన్ వే, ఆర్ఆర్ పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. ఆర్ఆర్ పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.10వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ కార్యక్రమంలో ఆర్ టిఐహెచ్ సిఇఓ పి.ధాత్రి రెడ్డి, టాటా ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి అరోరా, బ్లాక్ బక్ కో ఫౌండర్ రాజేష్ యాబాజీ, ఎండియా పార్టనర్స్ ఎండి సతీష్ ఆంద్ర, ప్రొఫెసర్ రమేష్ లోకనాథన్, గ్లోబల్ అలయెన్స్ ఫర్ మాస్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (GAME) కో ఫౌండర్ మదన్ పాడకి తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి బోధనలు మార్గదర్శక కాంతి పుంజాలు

## కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సత్యసాయి బాబా బోధనలు సమాజానికి మార్గదర్శక కాంతి పుంజాలు అని భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ పేర్కొన్నారు. ఆయన శనివారం భగవాన్ సత్య సాయి బాబా మహా సమాధి నీ ప్రత్యేకంగా దర్శించుకుని భక్తిపూర్వక ప్రార్థనలు చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి జన్మ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. భగవాన్ సందేశాన్ని, వారి పవిత్ర సేవా మిషన్‌ను ప్రపంచానికి చాటుకోవడంలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న నిరంతర కృషిని పీయూష్ గోయల్ హృదయపూర్వకంగా అభినందించారు. అనంతరం సత్యసాయి భక్తులను ఉద్దేశించి కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, 2016లో తొలిసారి ప్రశాంతినిలయానికి వచ్చినప్పుడు అనుభవించిన ఆ దివ్యానుభూతి, తిరిగి అడుగు పెట్టగానే మళ్లీ తన హృదయాన్ని అలుముకుందని ఆయన సంతోషంగా పంచుకున్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ప్రతి హృదయంలో నాటిన మానవత విలువలను కొనియాడారు. ముఖ్యంగా "అందరినీ ప్రేమించండి, అందరినీ సేవించండి (లవ్ ఆల్ సర్వ్ ఆల్) అందరికీ సహాయం అందించు ఎవరిని బాధ పెట్టకు" (హెల్ప్ ఎవర్ హర్ట్ నెవెర్ ) అన్న దివ్య సందేశాల్ని ఎంతో ప్రేమగా స్మరించారు. ఈ విలువలను సమాజంతో పంచుకోవడం ఎంతో ముఖ్యమని, ఇవే భారతదేశానికి నిజమైన బలం , మార్గదర్శక కాంతి గా అభివర్ణించారు. భగవాన్ వారి జన్మ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని , భవిష్యత్తులో పుట్టపర్తికి మరింత తరచుగా రావాలని ఉందన్న తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. సేవాదళ్ సభ్యులు, భక్తులు మరియు శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న విశిష్ట సేవలను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, భగవాన్ ప్రేమ మరియు నిస్వార్థ సేవా సందేశాన్ని ప్రశాంతినిలయం ద్వారా , అనేక కార్యక్రమాల ద్వారా ప్రపంచ మంతటా వ్యాప్తి చేయడం అభినందనీయమన్నారు.


సత్యసాయి మహాసమాధి వద్ద పూలమాలలు సమర్పిస్తున్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

>> తూ ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలి. ఎర్ర చందనం విక్రయాల ద్వారా సమకూరే ఆదాయంలో నిర్దేశిత శాతం ఎర్ర చందనం విత్తనాలు జల్లడం, ఎర్ర చందనం వనాలు అభివృద్ధి, సంరక్షణకు కేటాయించే ఆలోచన చేస్తున్నామ్మ అని చేశారు. శేషాచలం అడవుల నుంచి ఒక్క ఎర్రచందనం దుంగ కూడా అక్రమంగా బయటకు వెళ్లకూడదనీ, దీని కోసం ఓ పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. వ్యవస్థలన్నీ సమన్వయంతో పని చేస్తే అక్రమార్కుల ఆటకట్టించడం అసాధ్యం కాదన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకొన్న కింగ్ పిన్స్ ను చట్టం ముందు నిలపడానికి ప్రత్యేక బృందాలను పోలీసుఅటవీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

చెట్లను నరకడానికి వస్తున్న కూలీలు, మేస్త్రీలు, సూపర్ వైజర్లు, గోదాము కీపర్లు వంటి కిందిస్థాయి వారిని గుర్తించి, వారికి చట్టంపై అవగాహన కల్పించి కౌన్సిలింగ్ చేసి, ఇతర ఉపాధి మార్గాలు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. "2015లో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పట్లోనే దీని కోసం ప్రత్యేకంగా ఆలోచించి రెడ్ సాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశారు. కార్యకలాపాలను విస్తృతం చేశారు. ఐజీ స్థాయి అధికారిని టాస్క్ ఫోర్స్ కు నియమించి, అటవీపోలీసు అధికారులతో ప్రత్యేకంగా దళం ఏర్పాటు చేయించి ముందుకు వెళ్లారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత టాస్క్ ఫోర్సును ఓ పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేశారు. తత్ఫలితంగా అక్రమ రవాణాకు ద్వారాలు తెరిచినట్లయింది. ఫలితంగానే 2019-24 మధ్య లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికి అక్రమంగా తరలించారు. నేను ఇటీవల సందర్శించిన తిరుపతిలోని 8 గోదాముల్లో 2,63,267 ఎర్రచందనం దుంగలున్నాయి. కేవలం పట్టుబడిన దుంగలను బట్టి చూస్తేనే సుమారు 2 లక్షల చెట్లు నరికినట్లు అర్థమవుతోంది. మరి అక్రమ మార్గాల్లో ఎన్ని లక్షల చెట్లను నరికివేశారో ఊహకు అందటం లేదు.

ఎర్రచందనం అనేది పర్యావరణహితమైన చెట్టు. అత్యంత పటిష్టంగా శేషాచలం అడవుల్లో మాత్రమే పెరిగే అరుదైన వృక్షం. ఇక నుంచి ఎర్రచందనం ఒక్క దుంగ కూడా బయటకుపోకుండా చేయాలి. దీనికి మన ముందున్న దారులన్నీ వినియోగించుకుందాం. మళ్లీ టాస్క్ ఫోర్సుకు జీవం పోసి, అక్రమ రవాణా నిరోధించే ప్రణాళికపై ముఖ్యమంత్రితో మాట్లాడుతాను. స్మగ్లర్లపై పెట్టిన కేసుల్లోనూ న్యాయస్థానాల నుంచి వేగంగా తీర్పులు రావడం శుభసూచకం. అటవీ శాఖ సిబ్బంది ఎర్ర చందనం సంరక్షణను ఒక సంకల్పంలా తీసుకోవాన్నారు.

# వారం - వర్జ్యం

16-11-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ద్వాదశి తె.4.48
హస్త రా.2.11
వర్జ్యం : ఉ.11.08 - 12.55
దు.ము.3.59-4.44
రాహుకాలం - సా.4.30-6.00

# వార్తాఫలం

**మేషం:** ఏ కార్యక్రమాన్ని చేపట్టినా ఆలోచించి నిర్ణయాలు తీసుకోండి. బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి.

**వృషభం:** పెద్దల అభీష్టం మేరకు మాత్రమే స్థిరాస్తి వ్యవహారాలలో ముందడుగు వేయండి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలకు సంబంధించి ఫలప్రదమైన చర్చలు కొనసాగిస్తారు. పారిశ్రామిక రంగాలవారికి విజయవంతమైన కాలం.

**కర్కాటకం :** ఎదుటివారు మీతో సంభాషించేటప్పుడు వారి మాటలలోని మంచిని మాత్రమే గ్రహించండి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:** మీరు ఎదురు చూస్తున్నా ఉత్తర్వులు చేతికి అందుతాయి. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కన్య :** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గోవ్యతకు ప్రాధాన్యతనిస్తారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** ఎవరికి తెలియకుండా రహస్య కార్యాచరణ సాగిస్తారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**వృశ్చికం:** అనుకోని అవకాశాలు లాభిస్తాయి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు.

**మకరం:** కుటుంబ సభ్యులతో కలిసి తీర్థ యాత్రలు చేస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు.

**మీనం :** మీలోని లోటుపాట్లు గుర్తించి కొన్ని అలవాట్లలో మార్పులు చేస్తారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

# ప్రభుత్వోద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు కల్పించండి

## రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు

**విజయవాడ,నవంబరు 15,పభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. తీర్పు ప్రతి అందిన ఆరు నెలల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. పిటీషనర్‌ను స్కూలు అసిస్టెంట్ పోస్టుల్లో నియమించే వ్యవహారాన్ని పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ ఇటీవల ఈ తీర్పు ఇచ్చారు. మెగా డీఎస్సీ లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ కల్పించకపోవడాని ్న సవాలు చేస్తూ ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన ట్రాన్స్‌జెండర్(ఉమన్) కె.రేఖ హైకోర్టులో వ్యాజ్యం చేశారు. ట్రాన్స్‌జెండర్లకు పోస్టులు నోటిఫై చేయకపోవడంతో అధికారులు తనను ఉద్యోగానికి ఎంపిక చేయలేదన్నారు. పోస్టులు కేటాయించకపోవడం సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధమన్నారు. పిటీషనర్ తరపున న్యాయవాది ఎం.సాల్మన్‌రాజు వాదనలు వినిపించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి రిజర్వేషన్లు కల్పించాలని తీర్పు ఇచ్చారు. కుటుంబం, సమాజం నుండి ఎదురవుతున్న వివక్ష కారణంగా ట్రాన్స్‌జెండర్లు సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలకు దూరమయ్యారు. వారిని తిరిగి జనజీవనంతో మిళితం చేయాలి. వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో, అన్ని రంగాల్లో అవకాశం కల్పించడానికి సమగ్ర విధానం అవసరం అని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ చట్టం 2019 తీసుకొచ్చింది. ఈ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాలు ట్రాన్స్‌జెండర్లకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలి' అని జస్టిస్ ఎన్.విజయ్ తన తీర్పులో పేర్కొన్నారు.

# నేడు విజయవాడకు సిజెఐ గవాయ్

>>మంగళగిరిలోని సీకే కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్ అనే అంశంపై ప్రసంగిస్తారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొంటారు. సీజేఐ పర్యటన నేపథ్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్ జడ్జి బి.సాయి కల్యాణ చక్రవర్తి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిదంబరం, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ సీ కన్వెన్షన్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సింహా తదితరులు పాల్గొన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు పాల్గొంటారు.

# లిక్కరు స్కామ్ నిందితుడు అనిల్ చోకరాకు 21 వరకు రిమాండ్

## రిమాండ్ రిపోర్టులో అనేక కీలకాంశాలు వెల్లడి



**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసు లో ఏ49 అనిల్ చోకరాను ముంబైలో అరెస్టు చేసి విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. శనివారం విచారణ చేపట్టారు. అయితే ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ కేసులో కీలక నిందితుడుగా ఉన్న అనిల్ చోఖ్రా రిమాండ్ రిపోర్ట్లో సంచలన అంశాలు పొందుపర్చారు. అనిల్ చోఖ్రా.. లిక్కర్ స్కాం కేసులో ఎ1 రాజ్ కేసిరెడ్డి, ఎ7 ముప్పిడి అవినాష్ రెడ్డితో చేతులు కలిపి మనీ ల్యాండరింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ముంబై కేంద్రంగా షెల్ కంపెనీల ద్వారా నిధులను చట్టవిరుద్ధంగా అనిల్ చోకరా మళ్లించినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఆ ధనాన్ని మద్యం సిండికేట్‌లకు, అప్పటి ప్రభుత్వ పెద్దలకు ముడుపులు చెల్లించడానికి ఉపయోగించారని దర్యాప్తులో నిర్ధారిం చారు. రూ.77.55 కోట్లను ఆదాన్, లీలా, స్పై నుంచి ముంబైకి చెందిన నాలుగు షెల్ కంపెనీల ద్వారా బ్లాక్ మనీ మార్పిడి చేసినట్లు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. లిక్కర్ స్కాం కేసులో బ్యాంకు ఖాతాలను సృష్టించి, డబ్బులురూటింగ్ చేయడంలో అనిల్ చోఖ్రా కీలక పాత్ర పోషించాడు. తాజాగా ఏ49గా ఉన్న అనిల్ చోఖ్రాకు ఏసిబికోర్టు రిమాండ్ విధించింది. ఈనెల 21వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఏసిబి కోర్టు ఆదేశాలు ఇచ్చింది.

16-11Pg3exHMNWJQET.qxd:16-11Pg3exHMNWJQET.qxd 1/1/02 9:25 AM Page 1



## వంతెన కూలి కాలువలో పడిన టిప్పర్

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం పాముల పాడు గ్రామంలో ప్రమాదవశాత్తు వంతెన కూలింది. దోసపాడు చానల్ కాలువలో టిప్పర్ లారీ పడిపోయింది. అధిక లోడుతో టిప్పర్ లారీ రావడంతోనే వంతెన కూలింది. ఈ ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వంతెన కూలడం వల్ల మండలంలోని పలు గ్రామాలకు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. గతంలో సైతం: పెదపారుపూడు మండలం ఈదుల మద్దాలి గ్రామ సమీపంలో వంతెన మధ్య భాగం కూలి ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో పెదపారుపూడి నుంచి విజయవాడకు వెళ్లే మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. 8 నెలల కిందట వంతెన కుంగిపోవటంతో భారీ వాహనాలు ప్రయాణించకుండా అధికారులు చర్యలు చేపట్టారు. గుడివాడకంకిపాడు రహదారి అధ్వానంగా ఉండడంతో వాహనదారులు ఈ రహదారినే రాకపోకలు సాగిస్తున్నారు.

# అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ సిటీగా అమరావతి

### న- విశాఖ భాగస్వామ్య సదస్సులో మంత్రి నారాయణ - దేశవిదేశాల నుంచి హాజరైన పెట్టుబడిదారులకు అమరావతి గురించి వివరించిన మంత్రి

**విశాఖపట్నం,నవంబర్ 15,ప్రభాతవార్త :** అమరావతి రాజధాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ సిటిగా నిర్మిస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టంచేశారు.అమరావతి నిర్మాణం ద్వారా భవిష్యత్ తరాలకు స్థిరమైన రాజధాన్ని అందిస్తున్నామన్నారు.విశాఖలో జరుగుతున్న 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సులో ప్లీనరీ సెషన్‌లో స్థిరమైన నగరాలు - ఫ్రం విజన్ టు ఇన్వెస్ట్‌మెంట్స్ అనే అంశంపై మంత్రి నారాయణ ప్రసంగించారు.అమరావతి ప్రజా రాజధానిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను దేశ విదేశాల పారిశ్రామిక వేత్తలకు మంత్రి నారాయణ వివరించారు.అటు అమరావతిపై నిపుణులతో పాటు పెట్టుబడి దారులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.సదస్సులో మంత్రి నారాయణ అమరావతిపై ఇంకా ఏమన్నారంటే..అమరావతి ప్రజారాజధాని 217చకిమీ విస్తీర్ణంతో దేశంలోని రాజధాని నగరాల్లో ప్రత్యేకంగా నిలుస్తుంది.దేశంలోని అతి పెద్ద ల్యాండ్ పూలింగ్ పథకం లో స్వచ్ఛంధంగా పాల్గొన్న 29వేల కంటె ఎక్కువ మంది రైతులు నుంచి అమరావతి జన్మించిందన్నారు.అఖండ మద్దతు నుంచి జన్మించింది.అమరావతిని ఆర్థికంగా, శక్తివంతమైన,పర్యావరణ పరంగా స్థిరమైన, రాబోయే తరాలకు అవకాశాలను సృష్టించేలా నిర్మిస్తున్నామన్నారు. 2050నాటికి 3.5మిలియన్ల జనాభాతో 35బిలియన్ డాలర్ల జిడిపితో 1.5మిలియన్ల ఉపాధి అవకాశాలు కల్పించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం.సింగపూర్ ప్రభుత్వం ఇచ్చిన మాస్టర్ ప్లాన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అమరావతి నిర్మాణం జరుగుతుందని మంత్రి చెప్పారు.సుమారు 90కిమీ పొడవైన ఇన్నర్ రింగురోడ్డు,190కిమీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే అనుమతి వచ్చింది.దేశంలోనే రద్దీగా ఉండే విజయవాడ రైల్వే స్టేషన్ కేవలం 10కిమీల మేర ఉండగా,కొత్తగా నిర్మిస్తున్న హైదరాబాద్-నంబూరు రైల్వే లైన్ కేపిటల్ సిటిని ఆనుకొని వెళ్తుందన్నారు.గన్నవరం ఎయిర్‌పోర్టుతోపాటు కొత్తగా మరో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు మచిలీపట్నం పోర్టు కనెక్టివిటీ అమరావతికి ఉంది.30శాతం బ్లూ గ్రీన్ రాజధానిగా 7సహజమై ద్వీపారు, 21కిమీ నదీతీరం అమరావతిని అత్యంత అనుకూల వాతావరణం ఉన్న రాజధానిగా మారుస్తాయన్నారు. అమరావతి నివాసయోగ్యమైన ప్రజాకేంద్రిత రాజధానిగా నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. 5-10-15నిమిషాల నివాసయోగ్యంగా ప్రణాళికా బద్ధంగా నిర్మాణం జరుగుతుందన్నారు. అమరావతిలో ఉండే ప్రజలు అత్యవసర సేవలకు 5నిమిషాలు,వినోద ప్రదేశాలకు 10నిమిషాలు,పని ప్రాంతాలకు 15నిమిషాల్లో చేరుకునేలా నివాసయోగ్యంగా అమరావతి నిర్మాణం ఉంటుందన్నారు.360కిమీ ట్రంక్ రోడ్లు,1500కిమీ రోడ్డు నెట్వర్ క్‌తో ట్రాఫిక్ సజావుగా సాగేలా ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి చెప్పారు.




## ఎపిలో సెమి కండక్టర్స్, చిప్ డిజైనింగ్ యూనిట్ ఏర్పాటుచేయండి

### సిలికాన్ జెన్ చైర్మన్ చిదంబరంతో మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం,నవంబరు 15:** ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ !! తయారీ - సెమీకండక్టర్స్ లో పేరెన్నిగన్న సిలికాన్ జెన్ సంస్థ చైర్మన్ చీదా చిదంబరంతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఎపిలో కోలొకేటెడ్ ఓశాట్ తో సెమీ కండక్టర్స్ ఫ్యాబ్రికేషన్ (ఫ్యాబ్), చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎపి ఐటి, సెమీ కండక్టర్స్ పాలసీ 2.0లో దేశంలోనే అత్యుత్తమ ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. సంస్థ చైర్మన్ చీదా చిదంబరం మాట్లాడుతూ.... ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ఇన్‌ప్యాకేజ్ సొల్యూషన్స్ కోసం అధునాతన 3డీ వేఫర్ స్టాకింగ్‌పై తాము దృష్టి సారించినట్లు చెప్పారు. తి౹ బిశిగేలు, దిశిగేలు, హైబ్యాండ్‌విడ్త్ మెమరీ, పవర్ మేనేజ్‌మెంట్ ౹దిలు తయారీపై తమకు ఆసక్తి ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై తమ సంస్థలో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## మైనింగ్ లీజుల్లో సిఎఫ్ఓ సరిహద్దుల తనిఖీ



ఐదు మైనింగ్ లీజుల హద్దులనుతనిఖీ చేస్తున్న సిఎఫ్ఓ

**డి.హిరెహాళ్ నవంబరు 15 ప్రభాతవార్త** కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లోని బళ్లారి రిజర్వ్ ఫారెస్ట్ లో సంతరించుకున్న వివాదాస్పదంగా మారిన ఇనుప గనులు లీజులు సరిహద్దుల బౌండరీలను సర్కిల్ ఫారెస్ట్ అధికారిని యశోదాబాయి తనిఖీ చేశారు. శనివారం ఆమె సోషల్ ఫారెస్ట్రీ డిఎఫ్ఓ గురుప్రభాకర్ స్థానిక అటవీ శాఖ అధికారులతో కలిసి అనంతపురం జిల్లా డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం వన్, ఓఎంసీ వన్, హెచ్ సిద్ధాపురం వన్, మలపనగుడి వన్ లీజు గనులతో పాటు కర్ణాటక మైనింగ్ లీజులను చూపే సరిహద్దు బౌండరీలను పరిశీలించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 6 మంది కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గత 15 రోజులు వివాదాస్పదమైన ఐదు మైనింగ్ లీజుల్లో నిర్వహించిన సర్వే తో పాటు ఇరు రాష్ట్రాల సరిహద్దులను సర్వే బృందం చరవాణిలో నిక్షిప్తం చేసిన సర్వే చిత్రాలు, రికార్డుల మేరకు మ్యాప్ చిత్రపటాలను ఆమె పరిశీలించినట్లు తెలిసింది. సుప్రీంకోర్టు పునర్నియమించిన 6 మంది సభ్యులకు కమిటీ ఈనెల 26న వివాదాస్పద గనుల లీజులను క్షేత్రస్థాయిలో నిర్ధారించేందుకు రానున్న సందర్భంగా సిఎఫ్ఓ పరిశీలనకు ప్రాముఖ్యత సంతరించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్, గనులు భూగర్భ శాఖ, అటవీ శాఖలు అధికారులు, సిబ్బంది వివాదాస్పద మైనింగ్ లోని ఐదు లీజుల్లో డ్రోన్, లిడార్ సర్వేను క్షేత్రస్థాయిలో 15 రోజులపాటు సరిహద్దుల బౌండరీల సర్వేను నిర్వహించారు. ఓఎంసీ, బిఐఓపి, వైఎం, ఏజీఎం, ఏఎంసీ లీజు గనుల్లో మూడు శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన సరిహద్దు బౌండరీల సర్వేను నిజనిర్ధారణ కమిటీ ఓఎంసీ యజమాని గాలి జనార్దన్ రెడ్డి ఆయా లీజు మైనింగ్‌ల్లో అన్యాక్రాంతం, అక్రమ తవ్వకాలు, అవినీతికి పాల్పడ్డారా లేదన్న అంశాలను తేల్చాల్సి ఉంది. ఈనెల 26 తర్వాత నిజనిర్ధాలను కమిటీ ఎలాంటి నివేదికలను సుప్రీంకోర్టుకు సమర్పించనుందని ఆయా మైనింగ్ లీజుల యజమానులతో పాటు కర్ణాటక కు చెందిన మైనింగ్ లీజుల యజమానులు, స్థానిక ప్రాంతం ప్రజలు, కార్మికులు వేచి చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రామచంద్రుడు, డిఆర్ఓ దామోదర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ సాగర తీరాన పెట్టుబడుల సునామీ

### ఫలించిన చంద్రబాబు కృషి - సిఎం సమక్షంలో రూ. 7,63,210 కోట్ల పెట్టుబడులకు ఎంఒయూలు - మంత్రుల సమక్షంలో రూ. 5,62,506 కోట్ల పెట్టుబడులకు ఎంఒయూలు - 3 రోజుల్లో రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు - విశాఖ సమ్మిట్‌ను బిగ్ హిట్ చేసిన పారిశ్రామిక వేత్తలు

**విశాఖపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త** విశాఖ సాగర తీరానికి పెట్టుబడుల సునామీ వచ్చింది. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల సంఖ్యలో ఎంఓయూలు కుదిరాయి... లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... అదే స్థాయిలో ఉద్యోగాల కల్పనపై కంపెనీల నుంచి హామీలు వచ్చాయి. రెండు రోజుల పాటు జరిగే 30వ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకోవాలని భావిస్తే... పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో మూజు రోజుల పాటు ఎంఓయూలు కుదుర్చుకోక తప్పని సరైంది ప్రభుత్వానికి. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు కాగా వీటి ద్వారా 16,31,188 ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. వాస్తవానికి భాగస్వామ్య సదస్సులో భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. రెండు రోజుల్లో సుమారుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తే... పారిశ్రామిక తగ్గేదెలే అన్నట్టుగా విశాఖ నగరానికి పోటెత్తారు. ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరింది. దీంతో ప్రభుత్వ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.అంచనాలకు మించి 30 శాతానికి మించి అదనంగా పెట్టుబడులుకూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే చంద్రబాబు నేతృత్వంలోని సర్కార్... పారిశ్రామికాభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ప్రతి 15 రోజులకోసారి కెబినెట్ సమావేశాలు పెట్టుకున్న తరహాలో ఎస్ఐపీబీ సమావేశాలు పెట్టుకుంది. వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సు నాటికే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏపీపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని ప్రభుత్వం వివిధ సందర్భాల్లో చెబుతూనే ఉంది. దీన్ని మరింతగా కొన సాగించాలని... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశాఖ తీరాన భాగస్వామ్య సదస్సును చేపట్టాలని ప్లాన్ చేసింది. దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించారు. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. దీంతో భాగస్వామ్య సదస్సు నిర్వహించిన రెండు రోజుల్లో భారీగా పెట్టుబడులు వచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం కూడా అంచనాతో ఉంది. అయితే మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలను 100 శాతం చేరుకోవడంతో పాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయింది. ముఖ్యమంత్రి సమక్షంలోనే సగానికి పైగా పెట్టుబడులకు ఒప్పందాలుమూడు రోజుల పాటు జరిగిన ఒప్పందాల్లో మొత్తంగా రూ. 13,25,716 కోట్ల ఒప్పందాలు జరిగితే... అందులో సగానికి పైగా ఒప్పందాలను ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగాయి. మూడు రోజుల పాటు చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ.7,63,210 పెట్టుబడులు. 123 ఎంఓయూల ద్వారా ఈ పెట్టుబడులు వచ్చాయి. మూడు రోజుల పాటు జరిగిన ఎంఓయూల మేళాలో తొలి రోజున రూ. 3,65,304 కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. రెండో రోజున రూ. 3,49,476 కోట్లు.

## గ్రీన్ ఎనర్జీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సహకారం అందించండి

### స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను మేమే తయారు చేస్తాం

### వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరేమి జుర్గెన్స్‌తో మంత్రి లోకేష్ భేటీ




**విశాఖపట్టణం, నవంబర్ 15, ప్రభాతవార్త** :వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరక్టర్ జెరేమీ జుర్గెన్స్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2070 నాటికి భారత్ నెట్‌జీరో ఉద్గారాలు సాధించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరం రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో బలమైన గ్రీన్ ఎనర్జీ వ్యవస్థను నిర్మించడం అత్యవసరం. ఆంధ్రప్రదేశ్ లో మేము మార్పుకోసం ఎదురుచూడటం లేదు. మార్పును తెచ్చే క్రమంలో మేం ముందు వరుసలో ఉన్నాః మా రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పునరుత్పాదక ఇంధన రంగంలో !!115 బిలియన్ల పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. భారతదేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30!! ఆంధ్రప్రదేశ్ లోనే సాధించాలన్నది మా ధ్యేయం. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు. విద్యుత్ భద్రత, ఆర్థిక పోటీ, పర్యావరణ సంరక్షణకు మేం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాం. మా లక్ష్యసాధనకు మీ వంతు సహకారం అందించండి.ఈరోజు ప్రపంచం పరస్పరం అనుసంధానమైన నేపథ్యంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలకం. అక్టోబర్ 2023 నుండి సెప్టంబర్ 2024 వరకు, భారతదేశంలో 369 మిలియన్లకి పైగా సైబర్‌సెక్యూరిటీ ఘటనలు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 2033 నాటికి సైబర్‌దాడులు సుమారు !!1 ట్రిలియన్ నష్టాలను కలిగించనుందని అంచనా. ఇవి చాలా ఆందోళనకరమైన అంశం. ఇవి కీలకమైన మౌలిక సదుపాయాలకు అడ్డంకులు సృష్టించి, ఆర్థిక అభివృద్ధి ప్రతిబంధకంగా మారతాయి. ఆంధ్రప్రదేశ్ ఐటి హబ్ గా అభివృద్ధి చెందుతోంది. మా రాష్ట్రంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ రంగాలు వేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయి. ఈ ప్రయాణం సజావుగా సాగాలంటే బలమైన సైబర్ సెక్యూరిటీ అవసరం. ఇదే సమయంలో, మాకు ఒక అనుకూల అంశం కూడా ఉంది. మా విద్యార్థుల 70!! కీగినిలీ కార్యక్రమాల్లో చేరారు. ఇది స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారు చేసుకునేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల ప్రొఫెషనల్ సైబర్ నిపుణుల లోటును తీర్చే అవకాశం మాకు ఉంది. చమురు సహజ వాయువు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్ సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకారాన్ని అందించండి.

### ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కాకినాడ, మూలపేటల్లో నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఎల్జీ కెమ్ సంస్థకు సీఎం ప్రతిపాదన జేఎస్ డబ్ల్యుతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్ కు పూర్తి సహకారం అందిస్తామన్న ముఖ్యమంత్రి ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సూచించిన సీఎం డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్.. రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు లో భాగస్వామి కావాలని కోరిన సీఎం.

# పరకామణి కేసు రాజీలో అసలు 'దోషు' లెవరు?

### - పూర్వ ఎవిఎస్ఓ హత్యతో తేలని దర్యాప్తు సందిగ్ధత



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు పరకామణి భవనంలో చోరీ కేసును అనుకూలంగా మలచుకుని రాజీచేసిన ఉదంతంలో ఫిర్యాది,పూర్వ ఏవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్ హత్యతో కర్త,కర్మ,క్రియ ఎవరనేది తేల్చడంలో సిఐడి అధికారులు తలలుపట్టుకునే పరిస్థితి ఎదురైంది. ఈ కేసు దాదాపు ఓ కొలిక్కి వచ్చి అసలు దోషులెవరనేది తేల్చేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఉన్నఫళంగా శుక్రవారం వేకువజామున అనంతపురంజిల్లాతాడిపత్రి సమీపంలో రైల్వేట్రాక్‌పై మృతదేహంగా తేలడం పెద్ద సంచలనం కలిగిస్తోంది. ఇంతటి దారుణానికి ఎవరు ఒడిగట్టారు, పరకామణి కేసులో రాజీచేసుకునేలా ఒత్తిడి చేసిన వారెవరు,నిందితుడు రవికుమార్‌నుండి లబ్ధిపొందిన వారెవరనేది తేల్చడంలో సతీశ్‌కుమార్ వాంగ్మూలం కీలకమనేది సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్, ఇతర అధికారులు భావించారు. ఇప్పుడు అసలు కీలక వ్యక్తి, పూర్వ ఏవిఎస్ఓ హత్యతో దర్యాప్తు ఎలా సాగనుందనేది ఆసక్తికరంగా మారింది. టిటిడి వర్గాలు కూడా ఒకింత అనుమానం వ్యక్తంచేస్తున్నారు. 2023 ఏప్రిల్‌లో పరకామణి నుండి విదేశీ కరెన్సీని రవికుమార్ చేతివాటం చూపి చోరీచేశాడనడంలో కీలక వ్యక్తి,సాక్షి పూర్వ ఏవిఎస్ఓ సతీశ్‌కుమారే. ఆయన ఫిర్యాదుపై నమోదైన కేసును 2023 మేనెల 30న ఛార్జిషీట్ దాఖలు చేయడం, సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో రాజీకుదుర్చుకోవడం వంటివి చకచకా జరిగిపోయాయి. ఈ ఉదంతంలో కీలకవ్యక్తిగా ఉన్న ఏవిఎస్ఓ పై ఒత్తిడి తీసుకువచ్చిందెవరనేది ఇప్పుడు తేలాల్సిన మొదటి ప్రశ్న. ఆయనపై అధికారి సివిఎస్ఓగా పనిచేసిన నరసింహకిశోర్ ప్రోద్బలం చేశారనేది వైసిపి నేతలు చెబుతున్న ప్రధాన ఆరోపణలు. అయితే ఇంకా అసలు దోషులెవరనేది తేల్చాలంటే సిఐడి డిజి ,సిఐడి బృందం , గత విజిఓ, ఇద్దరు సిఐలు, ఓ ఎస్ఐ కీలకంగానే ఉన్నారు. గత టిటిడి బోర్డులో పెద్దలు, ఓ ఉన్నతాధికారి, ఓ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరించి వాటాలు పంచుకున్నారనేది బలమైన ఆరోపణలు కూడా. ఈకేసు వివరాలు సిఐడి ఐజి ద్వారా డిసెంబర్ 2కి హైకోర్టు ధర్మాసనంకు సీల్డుకవర్‌లో నివేదిక సమర్పించేందుకు వేగంగా విచారణ చేస్తున్న సమయంలో సతీశ్‌కుమార్ మరణంతో సిఐడి అధికారులు కలతచెందారు. చోరీకేసులో నిందితుడుగా ఉన్న రవికుమార్ హైకోర్టును ఆశ్రయించి తన ఆస్తుల విచారణపై నిలుపుదలచేయాలని పిటిషన్‌దాఖలు చేసిన సందర్భంలా దారుణం జరగడం కూడా అనేక అనుమానాలకుతావిస్తోంది.




సమావేశంలో మాట్లాడుతున్న అనుముల వంశీకృష్ణ

## రాజ్యసభ, ఎమ్మెల్సీ రిజర్వేషన్‌లు ఇవ్వాలి

### ఆదివాసీల సదస్సు డిమాండ్

**విజయవాడ, నవంబర్ 15, ప్రభాతవార్త** :ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవులలో రిజర్వేసన్లు అమలు చేయాలని, ఈ మేరకు కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని ఆదివాసీ రాష్ట్ర సదస్సు కేంద్ర ప్రభుతానిన డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలో బిరా ్సముండా 150వ జయంతి సందర్భంగా జరిగిన ఆదివాసీల రాష్ట్ర సదస్సు లో ఆదివాసీ మేధావుల ఫోరం రాష్ట్రాధ్యక్షుడు వంశీకృష్ణ అధ్యక్షత వహించి మట్లాడుతూ ఆదివాసీలకు నామినేటెడ్ పోస్టులివ్వడంలో తీవ్ర వివక్ష నెలకొందని, రాజకీయ పార్టీలన్నీ ఆదివాసీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ వివక్షను ఎదుర్కోవాలంటే రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల్లో రిజర్వేషన్ కల్పించడం తప్పదన్నారు. ఈ రిజర్వేషన్ల చట్టం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని వరప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్రాధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు, ఎరుకుల హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు ధర్మ.

# రూ.ఐదుకోట్లతో అదనంగా నెయ్యి నిల్వ ట్యాంకర్లు

### - రూ.2.24లక్షల కిలోల నెయ్యికి దాత సహకారం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యనైవేద్యాలు ,లడ్డూప్రసాదాల తయారీకోసం అవసరమైన నెయ్యిని బూందీపోటులో నిల్వచేసుకునే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంది. ఇందుకోసం దాత సహకారంలో ఐదుకోట్ల రూపాయలతో అదనంగా నాలుగు ట్యాంకర్లు ఏర్పాటుజరిగింది. ఈ నూతన నెయ్యిట్యాంకర్లు ఆలయానికి పక్కనే ఉన్న నెయ్యిట్యాంకర్లు సమీపంలోనే ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో నెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లు సరఫరా చేసే నెయ్యిని ఈ నూతన ట్యాంకర్లలో నిల్వచేసేలా చూడనున్నారు. ఇప్పటికే తిరుమలలో ఆలయానికి పక్కనే బూందీపోటుకు అనుబంధంగా ఉన్న నెయ్యిట్యాంకర్లలో 85వేల లీటర్లు నిల్వచేసుకునే సామర్థ్యం ఉంది. గతంలో 24,500లీటర్ల నెయ్యి మాత్రమే నిల్వచేసుకునే సదుపాయం ఉండేది. అయితే ఇతరరాష్ట్రాల నుండి డెయిరీలు నెయ్యిసరఫరాలో జాప్యం జరుగుతుండటంతో వాటి సామర్థ్యాన్ని ఐదేళ్లక్రిందట పెంపుచేశారు. ప్రస్తుతం టిటిడి దాత సహకారంతో మరో నాలుగు నెయ్యి ట్యాంకర్లను ఏర్పాటుచేసింది. ఇందులో 2.24లక్షలు కిలోల నెయ్యినిల్వకు అవకాశం కలుగుతుంది. ప్రస్తుతం తిరుమలలో నాలుగులక్షల వరకు లడ్డూలు రోజువారీగా తయారుచేస్తున్నారు. ఇందుకు రోజుకు 500లీటర్లుపైగా నెయ్యి విని యోగిస్తున్నారు. లడ్డూల తయారీలో నెయ్యి కీలకం కావున నెయ్యినిల్వలను పెంచుకునేందుకు టిటిడిఅధికారులు శ్రద్ధ చూపారు. ఎన్.(శీనివాసన్ విరాళంగా అందించిన ఐదుకోట్ల రూపాయలతో పనులు చేపట్టారు.

## ఆంధ్రప్రదేశ్ బాలల సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా పరుచూరి లోహిత్

### ప్రధాన కార్యదర్శిగా మన్నవ రిషిత్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తన్నీరు రెహాన్ ఎన్నిక

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ అనుబంధ సంఘం ఆంధ్రప్రదేశ్ బాలల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పరుచూరి లోహిత్ (ఎన్టీఆర్ జిల్లా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మన్నవ రిషిత్ (ఈ ఏలూరు జిల్లా) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తన్నీరు రెయిన్ (బాపట్ల జిల్లా) గౌరవాధ్యక్షులుగా మందగల సాయికుమార్ ఎన్నిక. విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర బాలల సమ్మేళనం కార్యక్రమంలో విజయవాడ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పరుచూరి లోహిత్ అధ్యక్షులుగా ఏలూరు జిల్లాకు చెందిన మన్నవ రిషిత్ ప్రధాన కార్యదర్శిగా బాపట్ల జిల్లాకు చెందిన తన్నీరు రెయిన్ ఆర్గనైజేషన్ కార్యదర్శిగా మంద గళ్ళ సాయికుమార్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా లంకా గోవిందరాజులు రాష్ట్ర కోఆర్డినేటర్గా ఎన్నికైనట్లు అఖిల భారతీయ యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు తెలిపారు. ఉపాధ్యక్షులుగా బాణాల జాహ్నవి విజయవాడ, జల్లిక భగత్ గుంటూరు లాస్య శ్రీకాకుళం, మనోహర్ నెల్లూరు సహాయ కార్యదర్శులుగా పి చైత్ర ప్రియ రాజమండ్రి అప్ప రాజు శ్రీరామ్ పల్నాడు కోశాధికారిగా షణ్ముఖప్రియ.

# 'కల్తీ' నెయ్యి కేసులో గత 'పోటు' తప్పిదాలు

**తిరుమల, నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** అసంఖ్యాక మంది భక్తులు గడచిన ఐదేళ్ళలో కొన్ని వందలసార్లు తిరుమల లడ్డూ నాణ్యత లేదని, రుచితగ్గిందని చేసిన ఫిర్యాదులు అప్పట్లో దుమారం రేపాయి. లడ్డూలు గట్టిగా ఉన్నాయని,పంచిపెట్టేందుకు చూసినా తునగడం లేదని కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రతినెలా శుక్రవారం జరిగే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలోనూ దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు లడ్డూనాణ్యతపై పెదవిరిచారు. లడ్డూల నాణ్యత పెంచాలని, నెయ్యి వాసన లేకపోయిందని, పంచదార ,కలకండ పలుకులు తప్ప కుంకుమపువ్వు,జీడిపప్పు, ఎండుద్రాక్ష, పచ్చకర్పూరం మిశ్రమం అస్సలు కనిపించడం లేదని ఫిర్యాదు చేసిన సందర్భాలు కోకొల్లలు. దీనిపై అప్పట్లోనే టిటిడి అధికారులు ఆ సమయానికి ఏదో ఒక సమాధానం చెప్పి చేతులు దులుపేసుకున్నారు. అప్పుడే లడ్డూపై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో ఏకంగా టిటిడి ఉన్నతాధికారులు పట్టుబట్టి ఆలయ డిప్యూటీ ఇఒ సమక్షంలో పోటు అధికారితో కలసి వైష్ణవబ్రాహ్మణులతో వైభవోత్సవ మండపంలో మీడియాకు వివరణతో కూడిన తప్పులు వెల్లడించారు. లడ్డూనాణ్యతపై "2023 డిసెంబర్ 9వతేదీ" తిరుమలలో పోటులో పనిచేస్తున్న వైష్ణవ బ్రాహ్మణులతో దిట్టంప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నామని, కొన్ని తరాలనుంచి పారంపర్యంగా స్వామివారి పోటులో సేవలందిస్తూ లడ్డూల తయారీ జరుగుతోందని పలికించారు. లక్షమందిపైగా భక్తులు వస్తున్నారని, అవసరమైన మేరకు రోజువారీగా 3.50లక్షల లడ్డూలు తయారుచేస్తున్నామని అప్పట్లో వెల్లడించారు. లడ్డూల తయారీలోరాజీలేని ధోరణితో పనిచేస్తున్నామని వైష్ణవ బ్రాహ్మణులు మనసులో మాట బలవంతంగా బయటపెట్టారు. గత అధికారులుకూడా లడ్డూ నాణ్యతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ఆరోజు పలికారు. పోటులో వైష్ణవ బ్రాహ్మణులు కొన్ని తరాలుగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పడం కొసమెరుపు.లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గేప్రసక్తేలేదని వారిద్వారా స్పష్టం చేయించారు.

16-11pg7exHMNWJQET.qxd:16-11pg7exHMNWJQET.qxd 1/1/02 9:32 AM Page 1



# విజయవాడ విమానాశ్రయానికి పూర్వవైభవం : విప్ యార్లగడ్డ

**గన్నవరం, నవంబర్ 15, ప్రభాతవార్త :** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి పూర్వవైభవం తెచ్చేందుకు కేంద్రప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ భరోసా ఇచ్చారు. ఇండిగో సంస్థ ఏర్పాటు చేసిన విజయవాడ-సింగపూర్ డెరెక్ట్ విమానసర్వీసును శనివారం ఉదయం గన్నవరం విమానాశ్రయంలో యార్లగడ్డ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా విమానాశ్రయ టెర్మినల్‌లో జరిగిన కార్యక్రమంలో కేకుకోసి, మొదటి ప్రయాణికునికి బోర్డింగ్‌పాస్‌ను యార్లగడ్డ చేతులమీదుగా అందచేసారు. ఈసందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ 2014-19 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గన్నవరం విమానాశ్రయంలో ప్రయాణికుల వార్షిక సగటు ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని, తదుపరి వచ్చిన వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో విమాన సర్వీసులు తగ్గిపోవటంతో ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబునాయుడు చేపట్టిన చర్యలకు తోడు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు చొరవతో గన్నవరం విమానాశ్రయానికి విమానసర్వీసులు పెరిగాయని చెప్పారు. ప్రస్తుతం రోజుకు 45 విమానసర్వీసులు అందుబాటులో ఉండగా 4వేలమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడితూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు ఎక్కువ మంది విదేశాల్లో ఉన్నారని, వీరికి అందుబాటులో గన్నవరం విమానాశ్రయం ఉందని, ఇక్కడి నుండి విదేశాలకు కనెక్టివిటీని పెంచగలిగితే ఈఐదు జిల్లాల వాసులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎమ్మెల్యే యార్లగడ్డ తెలిపారు. ఖతార్, అరబ్‌ఎమిరేట్స్‌కి గన్నవరం నుండి నేరుగా విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడికి ప్రతిపాధనలు పంపించినట్లు చెప్పారు. గన్నవరం నుండి సింగపూర్‌కి మంగళ, గురు, శనివారం వారానికి మూడురోజులపాటు ఈవిమానసర్వీసు నడుస్తుందని వివరించారు. ఇంటిగ్రేటెడ్ భవనం నిర్మాణం పూర్తికావచ్చిందని త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కి, ఇండిగో సంస్థకు ఎమ్మెల్యే వెంకట్రావ్ కృతజ్ఞతలు తెలిపారు. విమానాశ్రయానికి భూములు ఇచ్చిన రైతుల సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసీమోహన్, విమానాశ్రయ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

# నాణ్యత విషయంలో విద్యార్థులు, తల్లితండ్రుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలి

## స్థానిక అశోక్ నగర్ లోని కె.పి . డి టి హైస్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరు, నవంబర్, 15 : ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించిన తరవాతే విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. స్థానిక అశోక్ నగర్ లోని కె.పి. డి టి హైస్కూల్ ని శనివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం నాణ్యత , విద్యా బోధనల స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి కలెక్టర్, డీఈఓ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఏజెన్సీ వారు, ఉపాధ్యాయులు ఎటువంటి రాజీ పడవద్దన్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచి, శుచి తప్పనిసరిగా ఉండేలా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. కె.పి. డి టి హైస్కూల్ లో భోజనం నాణ్యతను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు ఇంటివద్దనుండి బాక్స్ లలో భోజనాన్ని తీసుకురావడంపై కలెక్టర్ వారిని పిలిచి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను సమస్యలను గురించి కలెక్టర్ అడుగగా, పాఠశాలలో ఫ్యాన్లు తక్కువగా ఉన్నాయని, విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఫ్యాన్లు ఏర్పాటుచేయాలని విద్యార్థులు కోరారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ లలో అందించే మధ్యాహ్న భోజనం పూర్తి నాణ్యతతో ఉండాలని, ఎంఈఓ లు, సంబంధిత ప్రతీరోజు భోజనాన్ని తనిఖీ చేయడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, భోజనం నాణ్యతను పర్యవేక్షించడం తమ పర్యటన లో ఒక భాగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. పాఠశాల తనిఖీలో భాగంగా 8వ తరగతిలో విద్యార్థినులను కలెక్టర్ కొన్ని ప్రశ్నలు వేశారు. ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని చదవవలసిందిగా కలెక్టర్ విద్యార్థినులను కోరగా, చదవలేకపోవడం, ఉపాధ్యాయులను ప్రశ్నించగా వారు కూడా సక్రమంగా జవాబు ఇవ్వకపోవడంపై కలెక్టర్ ఉపాధ్యాయులపై ఆగ్రహంవ్యక్తం చేశారు.

# విజయవాడలో నేడు రచయిత్రి గొల్లపల్లి లక్ష్మి స్మారక సాహిత్య పురస్కారాల ప్రదానం

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కవిత్వం , నానీలు , అంబేడ్కర్ గేయాల రచయిత, గొప్ప సాహిత్యాన్ని సృష్టించి తనదైన శైలిలో అనేకంశాల పట్ల అవగాహన కలిగిన రచయిత్రి గొల్లపల్లి లక్ష్మి స్మారక సాహిత్య పురస్కారాలను విజయవాడలో ఈ నెల 16న అందిస్తుందని బరవే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగిరాల సోనీ తెలిపారు.గొల్లపల్లి లక్ష్మి బుద్ధుడు దగ్గర నుంచి కాన్షీరాం , అంబేద్కర్ వరకు, అనేక సాహిత్య ప్రక్రియలలో సామాజిక దృక్పథంతో సాహిత్య సేవ చేసారని తెలిపారు.ఆమె పేరిట ఇచ్చే స్మారక ప్రతిభ పురస్కారాల సభ విజయవాడలో గల బుక్ ఫెస్టివల్ సొసైటి హాల్ నందు ఆదివారం ఉదయం 10గంలకు జరుగుతుందన్నారు.

# సాహిత్య అంబరాన ధృవతార 'ఎక్స్ రే కొల్లూరి'



కొల్లూరికి నివాళిని అర్పిస్తున్న ఎక్స్‌రే సభ్యులు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** దుర్మార్గ సమాజ విధ్వంసానికి, సంస్కారవంతమైన ఆదర్శ సమాజ నిర్మాణానికి పోరాటం చేసిన సాహిత్య అంబరాన ధృవతార "కొల్లూరి "అని ఎక్స్ రే ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు అన్నారు. శనివారం ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో ఇటీవల మరణించిన ప్రముఖ సాహితీవేత్త, ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లూరి సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయ రాజు ప్రసంగం కొనసాగిస్తూ కొల్లూరి మినీ కవితా ఉద్యమ రథసారధిగా సాహిత్యానికి ఇతోధిక సేవలు అందించారని అన్నారు. కొల్లూరి లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ ల ద్వారా అద్భుత సేవలు అందించారని అన్నారు. అక్షరం మీద మక్కువతో, కవిత్వం మీద ప్రేమతో కొల్లూరి అద్భుతమైన సేవలు అందించారని, తుమ్మలపల్లి కళాక్షేత్రం లో మహాకవి శ్రీశ్రీ విగ్రహ స్థాపన విషయంలో వ్యయప్రయాసలను లెక్కచేయలేదని శ్రీశ్రీ సాహిత్యానిధి కన్వీనర్ సింగంపల్లి అశోక్ కుమార్ అన్నారు. సంస్థ కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ తన ఆరోగ్యాన్ని సైతం నిరక్ష్యం చేసి సమాజ సేవా కార్యక్రమాలు కొల్లూరి చేసారు అన్నారు.

# పిఠాపురంలో పార్టీ ప్రక్షాళన పై పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లాబ్యూరో నవంబర్ 15 (ప్రభాతవార్త)** నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, పర్యవేక్షణ, పార్టీ అభివృద్ధి కోసం ఏర్పాటైన ఐదుగురు సభ్యుల కమిటీ నుంచి మర్రెడ్డి శ్రీనివాసు నుతొలగించినట్లు సమాచారం నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా ఉన్న మర్రెడ్డి శ్రీనివాస్ పార్టీ నాయకులను గ్రూపులుగా విభజించి కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఇటీవల అధినేత పవన్ కళ్యాణ్ కు సీనియర్లు ఫిర్యాదులు చేశారన్న నేపథ్యంలో కమిటీ నుంచి తొలగించినట్లు సమాచారం, మూడు నెలల క్రితం ఇన్చార్జి స్థానంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహణ కు ఐదుగురితో కమిటీ.. ఆ కమిటీలో సభ్యులుగా ఎంపీ ఉదయ శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే దొరబాబు, మర్రెడ్డి శ్రీనివాసలను అధిష్టానం నియమించిన విషయం విధితమే. మర్రెడ్డి పై వస్తున్న ఫిర్యాదులతో ఫైవ్ మెన్ కమిటీ నుంచి కూడా తొలగిస్తూ నిర్ణయించినట్లుగా తెలుస్తుంది. ఎంపీ ఉదయం శ్రీనివాస్ కు మర్రెడ్డి కిపొంతన కుదరకపోవడంతోగత కొంతకాలంగా దూరం పెడుతూ ఉండడంతో తొలగింపుకు కారణం అని చెప్పుకుంటున్నారు. మర్రెడ్డి స్థానంలో గొల్లప్రోలు మండలం చేబ్రోలు పార్టీ కార్యక్రమాల కుఏర్పాట్లు చేసిన ఒదూరి కిషోర్ ను నియమించినట్లు సమాచారం. ఇటీవల మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ ఎన్ వర్మ ఇచ్చిన ఎందుకు మర్రెడ్డి వెళ్లడం పార్టీ పెద్దలకు నచ్చకపోవడంతో పక్కన పెట్టారని స్థానికంగా జరుగుతున్న చర్చ.

# దుర్గమ్మ ఆలయంలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 15, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణలు పాల్గొని ఆలయ అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛాంధ్ర నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.

**- ఈనెల 21 నుండి అర్ధమండల భవానీ దీక్షలు ప్రారంభం:**

ఈనెల 21నుండి 25 వరకు అర్ధమండల భవానీ దీక్షల స్వీకారం జరుగుతుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. డిసెంబర్ 4న మార్గశిర పూర్ణిమ పర్వదినాన సత్యనారాయణపురంలోని శ్రీ శృంగేరి పీఠ పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం నుండి కలశజ్యోతి ఉత్సవం నిర్వహిస్తామని అక్కడినుండి ఊరేగింపుగా నగర వీధుల్లో కలశజ్యోతుల ప్రదర్శన నిర్వహిస్తూ శ్రీ అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని, శ్రీ స్వామి అమ్మవార్లు ప్రత్యేక పల్లకీ వాహనంలో నగర ప్రజలను అనుగ్రహిస్తారని ఇఓ తెలిపారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:**

దుర్గమ్మవారి ఆలయంలో శనివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. చతుర్వేద స్వస్తి, పంచహారతులు, మహానివేదనలు గావించారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

**- దుర్గమ్మ సేవలో హరీష్ శంకర్:**

దుర్గమ్మవారి ఆలయ ఘాట్‌రోడ్డుపై, ఘాట్‌రోడ్డు మార్గంలోని శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయం వద్ద ఇఓ వికె శీనా నాయక్ ఆదేశాల మేరకు శనివారం ఏర్పాటు చేసిన విద్యుదీపాలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

# మూర్ఛ వ్యాధిగ్రస్తులకు విజయవాడ జీజీహెచ్‌లో అధునాతవైద్యసేవలు :న్యూరో సర్జరీ విభాగం డాక్టర్ బాబ్జీ శ్యాంకుమార్

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ జీజీహెచ్(కొత్త ప్రభుత్వ ఆస్పత్రి)లో ఈ నెల 17న జాతీయ ఎపిలెప్సిడే( మూర్ఛనియంత్రణ దినోత్సవం) నిర్వహిస్తున్నారు.శనివారం ఇందుకు సంబంధించి ఆస్పత్రి న్యూరో సర్జరీ విభాగం డాక్టర్ బాబ్జీ శ్యాంకుమార్ ఒక ప్రకటన విడుదల చేసారు. న్యూరో సర్జరీ విభాగం అత్యంత నాణ్యమైన, ఆధునీక వైద్యాన్ని ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తోంది. ఎంతో అంకితభావంతో,నైపుణ్యంతో ప్రజలకు వైద్య సేవలందిస్తున్నామన్నారు న్యూరో సర్జరీ విభాగం ఓపీ సేవలు,ఇన్ పేషెంట్ సేవలు, క్లిష్టమైన ఆపరేషన్లను అంకితభావంతో,నైపుణ్యంతో సమర్థవంతంగా ప్రజలకు అందిస్తోంది.మూర్ఛ వ్యాధికి ఆపరేషన్ ఎప్పుడు అవసరపడుతుందనే విషయాన్ని వివరిస్తూ మందులతో మూర్ఛవ్యాధి నియంత్రణ లోకి రానప్పుడు.మెదడులో కణుతుల వలన మూర్ఛ వస్తున్నపుడు,మెదడులో రక్తనాళాలు పొంగి,అన్యూరిజమ్స్ ఏర్పడి వాటి కారణంగా మూర్ఛ వ్యాధి వచ్చినపుడు సర్జరీ అవసమన్నారు.మెదడులో చీము గడ్డలు చేరి,వాటి వలన మూర్ఛ వస్తే ఆపరేషన్ ఉపయోగపడుతుందన్నారు.మెదడులో కణుతులను,చీముగడ్డలను ఓపెన్ సర్జరీతో తొలగించవచ్చు అన్నారు.అన్యూరిజమ్స్‌ను క్లిప్పింగ్ ఆపరేషన్ ద్వారా నయం చేయగలం.

# ఎర్ర చందనం రక్షణకు సంకల్పం తీసుకుందాం

## ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

**సచివాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త :** ఎర్రచందనం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సందప. పర్యావరణపరంగాను,ఆధ్యాత్మికంగాను ఆర్థికంగాను దీనికి ఉన్న ప్రాధాన్యం అపారమైంది.దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.ఎర్రచందనం విక్రయాల ద్వారా సమకూరే ఆదాయంలో నిర్ధేశిత శాతం ఎర్ర చందనం విత్తనాలు జల్లడం,ఎర్ర చందనం వనాలు అభివృద్ధి సంరక్షణకు కేటాయించే ఆలోచన చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి,ఆటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టంచేశారు.శేషాచలం అడవుల నుంచి ఒక్క ఎర్రచందనం దుంగ కూడా అక్రమంగా బయటకు వెళ్ళ కూడదని దీనికోసం ఓ పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు.చెట్లను నరకడానికి వస్తున్న కూలీలు,మైస్త్రీలు,సూపర్ వైజర్లు,గోదాము కీపర్లు వంటి కిందిస్థాయి వారిని గుర్తించి వారికి చట్టపరమైన అవగాహన కల్పించి కౌన్సిలింగ్ చేసి,ఇతర ఉపాధి మార్గాలు చూపించాల్సిన అవసరం ఉందన్నారు.పవన్ కళ్యాణ్ శనివారం మధ్యాహ్నం అటవీశాఖ ఉన్నతాధికారులతో ఎర్రచందనం పరిరక్షణ,అక్రమ రవాణా నిరోధానికి ఉన్న మార్గాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత టాస్క్‌ఫోర్స్‌ను ఓ పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేశారు.తత్ఫలితంగా అక్రమ రవాణాకు ద్వారాలు తెరిచినట్లయింది. ఫలితంగానే 2019-24మధ్య లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికి అక్రమంగా తరలించారు.నేను ఇటీవల సందర్శించిన తిరుపతిలోని 8 గోదాముల్లో 2,63,267ఎర్రచందనం దుంగలున్నాయి.కేవలం పట్టుబడిన దుంగలను బట్టి చూస్తేనే సుమారు 2లక్షల చెట్లు నరికినట్లు అర్థమవుతుంది,మరి అక్రమ మార్గాల్లో ఎన్ని లక్షల చెట్లను నరికివేశారో ఊహకు అందటం లేదు.వైసీపీ హయాంలో అంతరాష్ట్ర ఒప్పందాలను పట్టించుకోలేదు,ఫలితంగా ఎర్రచందనం సరిహద్దులు దాటి వేర్వేరు ప్రాంతాల్లో పట్టుకున్నా దాన్ని వెనక్కు తీసుకురాలేకపోయారు.

# కృత్రిమమేథను అనుసరించడం కాదు.. మనమే ముందుండి నడిపిద్దాం!

## ఏఐ అవకాశాలపై సదస్సులో మంత్రి లోకేష్

**విశాఖపట్నం, నవంబర్ 15:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇకపై భవిష్యత్ సాంకేతికత కాదు... అది ఇప్పుడు ఇక్కడే ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ - ఉద్యోగాల భవిష్యత్తు - సవాలును అవకాశంగా మార్చుకోవడం అనే అంశంపై సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ప్రాంగణంలో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పారిశ్రామిక విప్లవం వచ్చిన ప్రతిసారి ఉద్యోగాలు పెరుగుతాయి. ఏఐ ఇప్పుడు పరిశ్రమల పనితీరును సమూలంగా మార్చేస్తోంది, ఉత్పాదకతకు పునర్నిర్వచిస్తోంది, పని నియమాలను రాస్తోంది. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఎఐని మనమే ముందుండి నడిపించడం, లేదా అది చూపిన మార్గంలో నడవడం. అడ్డంకులు, అసమానతలు లేకుండా ఎఐ ద్వారా మరింత డైనమిక్ గా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం మన చేతిలో ఉంది. ఇందుకోసం మూడు విభాగాలుగా ఫ్రేమ్ వర్క్ ను రూపొందించుకోవాల్సి ఉంది. 1. పునఃనైపుణ్యం 2).పునఃనిర్వచించడం 3).పునరాలోచించడం. ఒకసారి నేర్చుకొని జీవితాంతం పనిచేసే కాలం పోయింది. చిరకాల అభ్యాసం ఇక విలాసం కాదు... అవసరం. రీస్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ ద్వారా రేపటి ఉద్యోగాలకు అనువైన ఎకోసిస్టమ్ ను మనం నిర్మించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యూచర్ స్కిల్స్ ప్రాజెక్ట్ ఇప్పటికే ప్రారంభమైంది. ఏఐ ఎథిక్స్, డేటా స్టోరీటెల్లింగ్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, సస్టెంజబుల్ టెక్నాలజీ మీద మా ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఎఐ శిక్షణ, నైతిక పర్యవేక్షణ, మానవ యంత్రాల సహకారంతో 2025నాటికి ప్రపంచవ్యాప్తంగా 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఒక అంచనా. భవిష్యత్ సాంకేతికలతో ఉద్యోగాలు పొందటమే కాకుండా, వాటిలో అసాధారణ, చురుకైన పాత్ర పోషించేలా మన యువతను తయారు చేయాలి.ఎఐ సాంకేతికత భవిష్యత్తుకు ఒక బ్రిడ్జిగా ఉండాలి తప్ప అడ్డంకి కాకూడదు. ఎఐ విప్లవం పట్టణ, గ్రామాల మధ్య, పురుషులు, మహిళలు మధ్య, నైపుణ్యం కలిగిన వారు, వెనుకబడిన వారి మధ్య అంతరాలను పెంచకూడదు. భారతదేశ జనాభాలో 65శాతం మంది 35ఏళ్లలోపు వయస్కులు ఉన్నారు. ఈ డెమొగ్రఫిక్ డివిడెండ్ ను డిజిటల్ లిటరసీ, వొకేషనల్ ట్రైనింగ్, ఎంటర్ ప్రెన్యూరల్ మద్దతుతో భవిష్యత్ వ్యవస్థకు పెట్టుబడిగా మలచుకోవచ్చు. ఈ సమయంలో మనం పెద్దగా ఆలోచించాలి, తెలివిగా పని చేయాలి, తగిన శ్రద్ధ చూపాలి. భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుంది!!నేతలు, పాలసీ మేకర్లు, ఉపాధ్యాయులు, పౌరులు దీనిని కొత్తమార్గంవైపు నడిపించాలి. మార్పును అడ్డుకోవడం కాదు... దాని రూపకల్పనలో మనమంతా భాగస్వాములు కావాలి. కొత్త టెక్నాలజీకి భయపడకుండా దానిని మరింత సౌలభ్యంగా మార్చుకుందామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'ఈజ్ ఇండియా రెడీ ఫర్ అథెంటిక్ ఏఐ' నివేదికను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అనంతరం నారా లోకేష్ సమక్షంలో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎండీ, సీఐఐ వైస్ ప్రెసిడెంట్ సుచిత్ర కె.ఎల్లాతో సీఐఐ ఒప్పందం కుదుర్చుకుంది. వచ్చే ఐదేళ్లలో విజయవాడలో 30వేల మంది యువతకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ, కెరియర్ కౌన్సిలింగ్, ఉద్యోగాల కల్పన కోసం ఈ ఎంఓయూ చేసుకోవడం జరిగింది.

# జగన్‌పై అక్రమాస్తుల కేసులు తేలేదాకా ష్యూరిటీగా సమర్పించిన ఆస్తులు విడుదల చేయకండి :సిబిఐ

**ఔవిజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ టీజీ హైకోర్టులో మరో కీలక పిటిషన్ కోర్టులో దాఖలు చేసింది. అక్రమాస్తుల కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ స్తంభింపజేసిన జగతి పబ్లికేషన్స్, ఇందిరా టెలివిజన్ కరెంట్ ఖాతాల నిర్వహణ నిమిత్తం హామీగా ఆస్తులను సమర్పించారు.ఈ ఆస్తులను కోర్టులో కేసులు తేలేదాకా విడుదల చేయరాదంటూ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. ఒకసారి తీర్పు వెలువరించాక అందులో ఏవైనా అంకెలు, ఇతర క్లరికల్ తప్పులు ఉంటే తప్ప ఎలాంటి సవరణా చేయరాదని స్పష్టం చేసింది. 2021లో తుది ఉత్తర్వులివ్వగా ఇప్పుడు వాటిపై దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్ విచారణార్హం కాదని కొట్టివేయాలంది. ఆర్థిక నేరంలో జప్తు చేసిన ఆస్తులకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలంది. కరెంట్ ఖాతాల నిర్వహణలో భాగంగా 2012లో కోర్టు ఆదేశానుసారం హామీగా సమర్పించిన మూడు స్థిరాస్తులను విడుదల చేయాలంటూ జగతి పబ్లికేషన్స్, జనని ఇన్‌ఫ్రా, ఇందిరా టెలివిజన్‌లు పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ జె.శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. సీబీఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపిస్తూ జగన్ కేసు దర్యాప్తు సందర్భంగా జగతికి చెందిన సుమారు రూ.46.82 లక్షలున్న కరెంట్ ఖాతాలను స్తంభింపజేసిందన్నారు. మీడియా నిర్వహణ, ఉద్యోగులను పరిగణనలోకి తీసుకుని ఖాతాల నిర్వహణకు షరతులతో హైకోర్టు అనుమతించిందన్నారు. ఇందులో భాగంగా రూ.23.42 లక్షలకు బ్యాంకు గ్యారంటీ, రేవన్ ఇన్‌ఫ్రాకు బెంగళూరు సమీపంలోని నల్లూరులో రూ.6.30 కోట్ల విలువైన 9 ఎకరాలకు చెందిన మూడు ఆస్తులను హామీగా సమర్పించాయన్నారు. కేసు విచారణ పూర్తయ్యేదాకా ఇది అమల్లో ఉంటుందన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసిన కేసులో మొదట రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన ఆస్తులను జప్తు చేసిందని, తర్వాత ట్రిబ్యునల్ జప్తు చెల్లదనడంతో ఈడీ హైకోర్టును ఆశ్రయించిందన్నారు. బ్యాంకు గ్యారంటీతో దాన్ని విడుదల చేయాలని హామీ ఇచ్చినప్పటికీ ప్రధాన పిటిషన్ ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. అది తేలేదాకా రేవన్ ఇన్‌ఫ్రా ఆస్తుల విషయంలో నిర్ణయం తీసుకోరాదన్నారు. సండూర్ నుంచి క్లాసిక్ రియాల్టీకి, క్లాసిక్ రియాల్టీ ద్వారా రేవన్ ఇన్‌ఫ్రాలోకి నిధుల మళ్లింపు జరిగిందన్నారు. ఇది నేరపూరిత సొమ్మేనని తెలిపారు. జగతి, జనని, ఇందిరా టెలివిజన్‌లతోపాటు రేవన్ ఇన్‌ఫ్రా కూడా జగన్‌కు చెందినదేనని పేర్కొన్నారు. అందువల్ల ఈ పిటిషన్‌లను కొట్టివేయాలని కోరారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది జి.అశోక్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ రేవన్ ఇన్‌ఫ్రాకు జగతి, జనని, ఇందిరా టెలివిజన్‌లతో సంబంధంలేదని తెలిపారు. ఇదే విషయాన్ని ఈడీ ట్రిబ్యునల్ స్పష్టం చేసిందన్నారు. రేవన్ ఇన్‌ఫ్రా కేవలం హామీగానే ఆస్తుల పత్రాలను ఇచ్చిందన్నారు. ప్రస్తుతం హామీ నుంచి రేవన్ ఇన్‌ఫ్రా వైదొలగుతుండటంతో మరో రకంగా హామీ సమర్పిస్తామన్నారు. బ్యాంకు గ్యారంటీ లేదంటే ఫిక్స్‌డ్ డిపాజిట్ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. స్తంభింపజేసిన బ్యాంకు కరెంట్ ఖాతాల నిర్వహణకు అనుమతిస్తూ తాత్కాలిక ప్రాతిపదికన ఉత్తర్వులు జారీ చేస్తున్నామని, ఆచరణలో ఇబ్బందులుంటే సవరణకోసం కోర్టుకు రావచ్చంటూ ఇదే హైకోర్టు పేర్కొన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.959 కోట్లు

## - స్థానిక సంస్థలకు జమ:సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలు మండల జిల్లా పరిషత్తులకు 15వ ఆర్థిక సంఘం నిధులు 2025 - 26వ ఆర్థిక సంవత్సరంలో తొలి విడత నిధులను కేంద్రం విడుదలచేసింది. ఈ నిధులను పంచాయతీలకు జమచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులను మంజూరు చేసింది. గ్రామ పంచాయతీలఖాతాలకు, మండల జిల్లా పరిషత్తులకు త్వరలో జమ చేయబోతుంది. ఈ మేరకుపరిపాలన అనుమతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండు జీవోలు జిఓ ఆర్ టి నెంబర్ 825, 826 కలిపి 410 కోట్లు అన్ టైడ్ గ్రాంట్ వేర్వేరుగా ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు 202526 సంవత్సరానికి అన్ టైడ్ గ్రాంట్ కింద తొలి విడతగా ఒక జీవోలో రూ. 365.69 కోట్లు, రెండో జీవోలో రూ.45.06 కోట్లు విడుదల చేశారని టైడ్ గ్రాంట్ కింద ఈ మేరకు శుక్రవారం సాయంత్రం జీవోను విడుదల చేశారు 548.28 కోట్ల రూపాయలను రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక సంఘం నిధులు విడుదలైనాయి రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ త్వరలో నిధులను ఖాతాలకు జమ చేయబోతున్నారు ఈ సందర్భంగా అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంపిన 15వ ఆర్థిక సంఘం 20252026 తొలి విడత నిధులను గ్రామపంచాయతీలు,జిల్లా పరిషత్తులు,మండల పరిషత్లకు విడుదల చేసేదానికి పరిపాలన అనుమతులను విధులు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు .

# చేతిలో చిన్న పుస్తకం ఉంటే జీవన గమనానికి ఎంతో ఉత్తేజం

## :ఎన్టీఆర్ బుక్‌ట్రస్టు చైర్మన్ తొండెపు దశరథ్ జనార్ధన్

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** చేతిలో చిన్న పుస్తకం ఉంటే, ఒంటరి జీవన గమనానికి ఎంతో ఉత్తేజంగా ఉంటుందని శాసనమండలి మాజీ సభ్యుడు,ఎన్టీఆర్ బుక్‌ట్రస్టు చైర్మన్ తొండెపు దశరథ్ జనార్దన్ అన్నారు.పుస్తకాలు జ్ఞానంతో పాటుగా మంచి నడవడికను నేర్పిస్తాయన్నారు.పుస్తక పఠనం అనేక విధాలుగా మంచిని కలిగిస్తోందన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల రెండవ రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథిగా జనార్దన్ పాల్గొని పుస్తక ప్రదర్శన ప్రారంభించారు.ఈ ప్రదర్శనలో వంద సంవత్సరాలు క్రితం ఉన్న పుస్తకాలను, తాళపత్ర గ్రంథాలను ,మతములు, చరిత్రలు, సాహిత్యం, విజ్ఞాన సర్వస్వాలు, ఆరోగ్యం, వాస్తు, జ్యోతిష్యం, గజిట్స్ ప్రదర్శించారు.ఈ ప్రదర్శన కు విచ్చేసిన చిన్నారులను ఉద్దేశించి టి డి జనార్ధన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన గనులు అని ఎన్నో రకాల పుస్తకాలు ఉన్నాయని ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటే మంచి మేధావులు అవుతారు ఉన్నత శిఖరాలకు వెళతారు కాబట్టి ప్రతి విద్యార్థి పుస్తక పఠనం చిన్ననాటి నుంచే అలవాటు చేసుకోవాలని.. ఇక్కడ భద్రపరిచిన పాత దినపత్రికలు తనకు స్వర్గీయ ఎన్టీఆర్ గారు జీవిత చరిత్రకు ఎంతో ఉపయోగపడినవని ఇట్లాంటి వాటిని పదికాలాలు ఉండేటట్లు భద్రపరుచుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కే రమాదేవి, సిబ్బంది జి ఉమారాణి, వై ధనలక్ష్మి, డి నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, పి .ఫణి బాబు, సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు, లైబ్రరీఎన్ మల్లికా, లతా, 100 మంది పైగా విద్యార్థిని విద్యార్థులు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆలిండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ స్టేడియం

## మంత్రి లోకేష్‌తో ఎఐఎఫ్‌ఎఫ్ చైర్మన్ కళ్యాణ్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 15:** రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌తో ఆలిండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ చైర్మన్ కళ్యాణ్ చౌబే భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటీవల డిఎస్సీ రిక్రూట్ మెంట్ లో 3శాతం రిజర్వేషన్ అమలు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా చౌబే మాట్లాడుతూ... అమరావతిలో 12 ఎకరాల్లో తి.సీసీ ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించనున్నట్లు చెప్పారు. గ్రాస్ రూట్స్ ఫుట్‌బాల్ సాధికారత కోసం పిఇటిలకు ఫుట్‌బాల్ శిక్షణ ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖతో తి.సీసీ భాగస్వామ్యం వహించనున్నట్లు తెలిపారు. ఎపిలో ఫుట్‌బాల్ శిక్షకులను గ్రేడ్ చేయడం, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఎఐఎఫ్ ఎఫ్ క్రియాశీలకం వ్యవహరిస్తున్నట్లు చౌబే చెప్పారు.

# డిఎంకెతోనే కాంగ్రెస్ జట్టు

## తమిళనాట పాతపొత్తులతోనే కొనసాగించాలని నిర్ణయం



**చెన్నై,నవంబరు 15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురైన ఘోర పరాభవం, తమిళనాడు రాజకీయ సమీకరణాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ ఫలితాల నేపథ్యంలో డీఎంకే కూటమి నుంచి బయటకు వచ్చి కొత్త ప్రయోగాలు చేసే ఆలోచనను కాంగ్రెస్ అధిష్ఠానం దాదాపుగా విరమించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌ను తమ కూటమిలోకి తీసుకురావాలని ఆశించిన నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళ వెట్రి కళగం (టివికె) పార్టీకి పెద్ద నిరాశే ఎదురైంది. బీహార్‌లో పుంజుకోవాలని భావించిన కాంగ్రెస్ పార్టీకి అనూహ్యమైన దెబ్బ తగలడంతో ఇప్పటికే బలంగా ఉన్న పొత్తులను కొనసాగించడమే మేలని పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తోంది. తమిళనాడులో 2019 నుంచి డీఎంకేకాంగ్రెస్ కూటమి వరుస విజయాలు సాధిస్తోంది. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి మెరుగైన ఫలితాలు రాబట్టింది. జాతీయ స్థాయిలో పార్టీ వ్యూహాలను పునఃసమీక్షించుకుంటున్న తరుణంలో తమిళనాడులో విజయవంతమైన కూటమిని వదులుకోవడానికి అధిష్ఠానం సిద్ధంగా లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు కాంగ్రెస్‌ను కలుపుకొని డీఎంకే, అన్నాడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా బలమైన కూటమిని నిర్మించాలని టీవీకే ఆశించింది. నటుడు విజయ్ ఇటీవల స్థిరమైన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పిలుపునివ్వడంతో కాంగ్రెస్ తమతో కలుస్తుందని టీవీకే నేతలు గట్టిగా నమ్మారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్న కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా స్థాయి నేతలు టీవీకే వైపు చూస్తున్నారనే ప్రచారం కూడా జరిగింది. తమ కూటమిలో చేరితే ఎక్కువ సీట్లు, మంత్రి పదవులు దక్కుతాయని వారు భావించారు. రాష్ట్రవ్యాప్తంగా తమకు 26 శాతం ప్రజాదరణ ఉందని టీవీకే అంతర్గత సర్వేలు చెబుతున్నాయని, కాంగ్రెస్ తోడైతే త్రిముఖ పోరులో గట్టి పోటీ ఇవ్వొచ్చని ఆ పార్టీ నేతలు అంచనా వేశారు. విజయ్, రాహుల్ గాంధీ మధ్య 2012 నుంచి ఉన్న స్నేహం కూడా పొత్తు చర్చలకు దోహదపడుతుందని భావించారు. అయితే, బీహార్ ఫలితాలతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కొత్త ప్రయోగాలతో రిస్క్ తీసుకునే బదులు, స్థిరమైన, విజయవంతమైన డీఎంకే కూటమిలోనే కొనసాగడం ఉత్తమమని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

## నితీశ్‌తో చిరాగ్ భేటీ: కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై చర్చలు



**పాట్నా, నవంబరు 15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే అద్భుత విజయం సాధించిన నేపథ్యంలో కూటమిలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ పాశ్వాన్) అధినేత చిరాగ్ పాశ్వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిన్న ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఈ రోజు ఆయన ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2020 నాటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూసిన తర్వాత తన పని అయిపోయిందని చాలామంది అనుకున్నారని పేర్కొన్నారు. ఈ విజయం తనకు ఎంతో విలువైనదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో తదుపరి చర్యలపై నితీశ్ కుమార్‌తో చర్చించినట్లు వెల్లడించారు. బీహార్‌లో చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి ముఖ్యమంత్రిని అభినందించామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు వెల్లడించారు. 2005లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేసి 29 స్థానాల్లో విజయం సాధించిందని, ఆ తర్వాత ఇవే తమకు అత్యుత్తమ ఫలితాలు అని అన్నారు. తమ కూటమిలో ఎల్‌జేపీ, జేడీయూ పాత్రపై ఎన్నికల సమయంలో ఎన్నో అసత్య ప్రచారాలు చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ తాము కలిసికట్టుగా ముందుకు సాగామని అన్నారు. 2025లో మాపై నమ్మకం ఉంచి ఎన్డీయే మాకు ఐదు ఎంపీ స్థానాలు కేటాయిస్తే విజయం సాధించామని, ఒక్క ఎమ్మెల్యే లేని మాకు 29 స్థానాలు కేటాయిస్తే 19 గెలుచుకున్నామని అన్నారు. గెలవలేని స్థానాలను తమకు కావాలనే ఇచ్చారని జేడీయూపై విమర్శలు చేశారని, తద్వారా తమ మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. కానీ ఈ ఫలితాలు ఆ ఆరోపణలను తిప్పికొట్టాయని అన్నారు. ఆర్జేడీ క్రమంగా తన ప్రాబల్యాన్ని కోల్పోతోందని చిరాగ్ పాశ్వాన్ అన్నారు. 90లలో నడిచిన జంగిల్ రాజ్‌ను ప్రజలు మరోసారి తిప్పికొట్టారని అన్నారు.

## 96 లక్షలమంది ఫాలోవర్లున్నా ఎన్నికల్లో ఓటమి..



**పాట్నా,నవంబరు 15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ యూట్యూబర్ మనీశ్ కశ్యప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జన్‌సురాజ్ పార్టీ అభ్యర్థిగా చన్‌పటియా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన ఫలితాల్లో ఘోర పరాజయం చవిచూశారు. సోషల్ మీడియాలో 96 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నప్పటికీ, రాజకీయాల్లో అనుభవజ్ఞులైన ప్రత్యర్థుల ముందు ఆయన నిలవలేకపోయారు. చన్‌పటియా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ రంజన్ బీజేపీ అభ్యర్థి ఉమాకాంత్ సింగ్‌పై 37,000 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే, ఇదే స్థానం నుంచి పోటీ చేసిన 34 ఏళ్ల మనీశ్ కశ్యప్ ఏకంగా 50 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. సోషల్ మీడియాలో ఉన్న ప్రజాదరణ ఎన్నికల్లో ఓట్లుగా మారలేదు. యూట్యూబర్‌గా బీహార్‌లో మంచి గుర్తింపు పొందిన మనీశ్ కశ్యప్, 2023లో తీవ్ర వివాదాల్లో చిక్కుకున్నారు. తమిళనాడులో బీహార్‌కు చెందిన వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ ఆయన రూపొందించిన కొన్ని వీడియోలు తీవ్ర కలకలం సృష్టించాయి. ఈ ఘటనపై తమిళనాడు, బీహార్ పోలీసులు విచారణ జరపగా, అవి నకిలీ వీడియోలని తేలింది. తప్పుడు సమాచారం ప్రచారం చేశారనే ఆరోపణలతో అప్పట్లో ఆయన అరెస్ట్ కూడా అయ్యారు. ఆ తర్వాత 2024లో బీజేపీలో చేరిన మనీశ్, అనంతరం జన్‌సురాజ్ పార్టీ టికెట్‌పై ఈ ఎన్నికల బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు.

## భారత్‌నుంచి వెళ్లి పాక్ వ్యక్తిని పెళ్లాడిన పంజాబ్ మహిళ



**న్యూఢిల్లీ, నవంబరు 15:** పాకిస్థాన్ వెళ్లిన భారతీయ సిక్కు మహిళ అక్కడ అదృశ్యమైంది. మతంతో పాటు తన పేరు మార్చుకున్న ఆమె ఆ దేశానికి చెందిన వ్యక్తిని పెళ్లాడింది. మతపరమైన యాత్ర కోసం పాక్ వెళ్లిన ఆ మహిళ భారత్‌కు తిరిగి రాకపోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పంజాబ్‌లోని కపుర్తలాకు చెందిన 52ఏళ్ల సరబ్‌జీత్ కౌర్, భర్త కర్నైల్ సింగ్ నుంచి విడాకులు తీసుకున్నది. ఆమెకు ఇద్దరు కుమారులు. గురునానక్ దేవ్ 555వ జయంతిని పురస్కరించుకుని భారత్‌కు చెందిన 1,900 మందికి పైగా యాత్రికుల బృందం నవంబర్ 4న వాఘా అట్టారి సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశించారు. పాక్ పంజాబ్ ప్రావిన్స్‌లోని చారిత్రక గురుద్వారాలను వారు సందర్శించారు. మరోవైపు నవంబర్ 13న ఈ బృందం భారత్‌కు తిరిగి వచ్చింది. అయితే ఈ బృందంతో కలిసి వెళ్లిన సరబ్‌జీత్ కౌర్ పాకిస్థాన్‌లో అదృశ్యమైంది. ఇమ్మిగ్రేషన్ ఎగ్జిట్ క్లియరెన్స్ కోసం రిపోర్ట్ చేయలేదని పాకిస్థాన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించారు. ఆమె మిస్సింగ్‌పై దర్యాప్తు చేశారు. సరబ్‌జీత్ కౌర్ ఇస్లాం మతంలోకి మారి పాకిస్థాన్‌లోని ఒక వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. తన పేరును నూర్‌గా మార్చుకున్న ఆమె లాహోర్ సమీపంలోని షేక్‌పురాకు చెందిన నాసిర్ హుస్సేన్‌ను వివాహమాడింది. ఉర్దూలో ఉన్న 'నిఖానామా' (ఇస్లామిక్ వివాహ ఒప్పందం) కాపీ కూడా బయటపడింది. మరోవైపు పాకిస్థాన్ పోలీసులు ఈ విషయాన్ని భారతీయ అధికారులకు తెలియజేశారు. దీంతో సరబ్‌జీత్ కౌర్, ఆమె కుటుంబం గురించి పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు. పంజాబ్‌లోని ముక్త్‌సర్ జిల్లా నుంచి ఆమె పాస్‌పోర్ట్ పొందినట్లు గుర్తించారు. పాస్‌పోర్ట్‌లో మాజీ భర్త పేరుకు బదులు తండ్రి పేరు ఉన్నట్లు కనుగొన్నారు. మాజీ భర్త కర్నైల్ సింగ్ గత 30 ఏళ్లుగా బ్రిటన్‌లో నివసిస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. పాక్‌లో అదృశ్యమై మతం మారి అక్కడి వ్యక్తిని పెళ్లాడిన సరబ్‌జీత్ కౌర్ గురించి మరింతగా దర్యాప్తు చేస్తున్నారు.

## కరెన్సీనోట్ల ముద్రణకు చైనాతో నేపాల్ ఒప్పందం




### 430మిలియన్ నోట్ల డిజైన్ ముద్రణకు డీల్ ఓకే

**ఖాట్మండు, నవంబరు 15:** భారత్ పొరుగు దేశం నేపాల్ తమ కరెన్సీ నోట్లను చైనాలో ముద్రణ చేయిస్తోంది. నేపాల్ రాష్ట్ర బ్యాంక్ చైనా బ్యాంక్ నోట్ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ తో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో నేపాల్ 1,000రూపాయల నోట్లను చైనా ప్రింట్ చేయనుంది. మొత్తం 430 మిలియన్ల నోట్లను డిజైన్ చేసి, ముద్రించి, సరఫరా చేయడానికి ఇరుదేశాల మధ్య ఒప్పందంకుదిరింది. 16.985 మిలియన్ల డాలర్ల ఖర్చుతో ఈ పని చేయడానికి అత్యంత తక్కువ ధరకు చైనా టెండర్ వేసింది. గతంలో నేపాల్ కరెన్సీ నోట్లు భారత్‌లోనే ప్రింట్ అయ్యేవి, 1945 నుంచి 1955 వరకు నేపాల్ కరెన్సీ నోట్లునాసిక్‌లోని సెక్యూరిటీ ప్రెస్‌లో తయారయ్యేవి. 2015 వరకు నేపాల్‌కు సంబంధించిన కొన్ని రకాలనోట్ల ప్రింటింగ్‌ను ఇండియా హ్యాండిల్ చేసింది. ఆ తర్వాత నుంచి నేపాల్ తమ నోట్‌ప్రింటింగ్ కాంట్రాక్టులు చైనాకు అప్పగించింది. అయితే భారత్‌ను కాదని చైనాకు అప్పగించడం వెనుక పలు కారణాలు ఉన్నాయి. గత మూడేళ్లుగా చైనా ప్రభుత్వ ఆధీనంలోని సంస్థ చైనా బ్యాంక్ నోట్ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ నేపాల్ నోట్లను వరుసగా ఏడుసార్లు ముద్రించడానికి బిడ్లను గెలుచుకుంది. ఈ సమయంలో దాదాపు 2.38 బిలియన్ నోట్ల ముద్రణ కోసం ఈ కంపెనీ నేపాల్ నుంచి దాదాపు 63మిలియన్ డాలర్లను ఆర్జించింది. భారత్‌తో పోల్చితే చైనాలో తక్కువ ధరలో ప్రింటింగ్ అవుతోంది. అయితే నేపాల్ భారత్ నుంచి చైనాకు నోట్ల ప్రింటింగ్ షిఫ్ట్ చేయడానికి ఖర్చు మాత్రమే కారణం కాదు. నేపాల్ కొత్త కరెన్సీ నోట్లలో లిపులేఖ్, లింపియాధుర, కాలాపానీ వంటి వివాదాస్పద ప్రాంతాలు ఆ దేశంలో భాగంగా ముద్రించింది. ఇక ఈ నోట్లను భారత్‌ముద్రిస్తే రాజకీయంగా సున్నితమైన సమస్య అవుతుంది. దీంతో పాటు చైనా ఆధునిక భద్రతా ఫీచర్లను కూడా అందిస్తుండటం వల్ల నేపాల్ భారత్‌ను కాదని చైనాను ఎంచుకుంది. ప్రస్తుతం నేపాల్ అన్ని నోట్లు చైనాలో ముద్రిస్తున్నారు.ఇలా చైనా వద్ద తమ కరెన్సీని ముద్రించకుంటున్నది నేపాల్ ఒక్కటే కాదు. బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా, థాయిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ వంటి ఇతరదక్షిణాసియా దేశాలు కూడా చైనాలోనే తమ డబ్బును ముద్రించుకుంటున్నాయి. ఇక చైనాలో ఉన్న బ్యాంక్ నోట్ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ప్రపంచంలోనే అతిపెద్ద డబ్బును ప్రింటింగ్ చేసే సంస్థ. చైనా బిఎన్‌పిసి కాకుండా జపాన్‌లోని నేషనల్ ప్రింటింగ్ బ్యూరో, రష్యా గోజ్నాక్, అమెరికాలోని బ్యూరో ఆఫ్ ఎన్‌గ్రేవింగ్ అండ్ ప్రింటింగ్ కరెన్సీ వంటి సంస్థలు అత్యాధునిక టెక్నాలజీ ఉన్న కరెన్సీ ముద్రణతో పాటు హైసెక్యూరిటీ డాక్యుమెంట్లను ప్రింట్ చేస్తాయి.

## ఒకే కుటుంబంలోని ఎనిమిది మందిపై విషప్రయోగం

**బాగేపల్లి(కర్ణాటక), నవంబరు 15:** కర్ణాటకలోని బాగేపల్లి సమీపంలో ఒక గ్రామంలో పాత కక్షల నేపథ్యంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మందిపై విషప్రయోగం జరిగింది. మధ్యాహ్న భోజనం చేసిన కొద్దిసేపటికే వారంతా తీవ్రమైన వాంతులు, కళ్లు తిరగడంతో అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యుల్లో ఒక బాలిక స్పృహలోకి వచ్చిన తర్వాత పోలీసులకు ఇచ్చిన సమాచారంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. తమకు తెలిసిన చౌడారెడ్డి అనే వ్యక్తి భోజనానికి ముందు నీళ్లు తాగే నెపంతో ఇంట్లోకి వచ్చాడని, వంటగదిలో కొంతసేపు గడిపాడని బాలిక తెలిపింది. ఆమె సమాచారం ఆధారంగా పోలీసులు చౌడారెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా, అసలు విషయం బయటపడింది. బాధితుల పక్కింట్లో నివసించే పాపిరెడ్డి అనే వ్యక్తితో వారికి చాలా కాలంగా డ్రైనేజీ విషయంలో గొడవలున్నాయి. ఈ క్రమంలో పాపిరెడ్డి సూచన మేరకే తాను వారి భోజనంలో విషం కలిపినట్లు చౌడారెడ్డి అంగీకరించాడు. మొదట పురుగుల మందు కలిపినట్లు అనుమానించినా, విచారణలో భాగంగా సాంబారులో విషపూరితమైన ఉమ్మెత్తకాయల రసం కలిపినట్లు నిందితులు ఒప్పుకున్నారు. ఈ ఘటనపై చిక్కబళ్లాపూర్ ఎస్పీ కుశాల్ చౌక్సీ స్పందిస్తూ, ఇది పక్కా ప్రణాళికతో చేసిన చర్య.నిందితులు బాధితుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశారు.



## 100లోపు మెజార్టీతో గెలిచిన అభ్యర్థులు

**పాట్నా,నవంబరు 15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పలు నియోజకవర్గాల్లో పోరు చివరి వరకు ఉత్కంఠగా సాగింది. చివరి రౌండ్ వరకు హోరాహోరీగా సాగి అతి తక్కువ మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థులు ఉన్నారు. మూడు స్థానాల్లో అభ్యర్థులు 100 లోపు మెజార్టీతో విజయం సాధించడం విశేషం. రాష్ట్రంలో బీఎస్పీ గెలుచుకున్న ఏకైక సీటు కూడా కేవలం 30 ఓట్లతో గెలవడం గమనార్హం. 243 స్థానాలున్న బీహార్‌లో బీఎస్పీ 192 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. రామ్‌గడ్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన సతీశ్ కుమార్ యాదవ్ తన సమీప బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ సింగ్‌పై 30ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కౌంటింగ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. అర్ధరాత్రి తర్వాత ఫలితాలు వెలువడ్డాయి. సతీశ్ కుమార్ యాదవ్‌కు 72,689 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థికి 72,659 ఓట్లు వచ్చాయి. భోజ్‌పురి జిల్లాలోని సందేశ్ నియోజకవర్గంలో జేడీయూ అభ్యర్థి రాధాచరణ్ షా సమీప ఆర్జేడీ అభ్యర్థి దీపుసింగ్‌పై 27 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అగియాన్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మహేశ్ పాశ్వాన్ సమీప సీపీఐ(ఎంఎల్) అభ్యర్థి శివప్రకాశ్ రంజన్‌పై 95 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నబీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జేడీయూ అభ్యర్థి చేతన్ ఆనంద్ 112 ఓట్ల మెజార్టీతో ఆర్జేడీ అభ్యర్థి ఆమోద్ కుమార్ సింగ్‌పై గెలుపొందారు. ధాకా నియోజకవర్గం స్థానాన్ని ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ రెహమాన్ గెలుచుకున్నారు. ఇక్కడి బీజేపీ అభ్యర్థి పవన్ కుమార్ జైస్వాల్ 178ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఫోర్బ్స్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ బిస్వాన్ 221 ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థి విద్యాసాగర్‌పై విజయం సాధించారు.



## ఐదు బిలియన్ డాలర్ల దావా వేస్తా

### బిబిసికి ట్రంప్ మరో షాక్

**వాషింగ్టన్, నవంబరు 15:** అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంతో బిబిసి చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకుగాను ఆ సంస్థపై 5 బిలియన్ డాలర్ల దావా వేస్తానని ట్రంప్ ఆ మీడియా సంస్థను హెచ్చరించారు. కాగా బిబిసి తన చర్యలతో ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని ఆయన న్యాయబృందం ఇప్పటికే మీడియా సంస్థకు లేఖ రాసింది. దీనిపై క్షమాపణలు చెప్పిన మీడియా సంస్థ ట్రంప్ డిమాండ్ చేసిన బిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో ఆసంస్థపై దావా తప్పదంటూ అమెరికా అధ్యక్షుడు మరోసారి హెచ్చరించారు. వచ్చే వారంలో బిబిసిపై 1 బిలియన్ డాలర్ల నుంచి 5 బిలియన్ డాలర్ల వరకు కోర్టులో దావా వేయనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ సమస్య గురించి బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో చర్చించనున్నట్లు తెలిపారు. 2021 జనవరి 6వ తేదీన వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై తన మద్దతుదారులు దాడులు చేసిన సందర్భంగా ట్రంప్ సుమారు గంటపాటు ప్రసంగించారు. దీనిని తన పనోరమ డాక్యుమెంటరీలో బిబిసి తప్పుగా ఎడిట్ చేసింది. ప్రభుత్వ నిధులతో నడిచే బిబిసికి ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేయాల్సి వచ్చింది. దీనిపై మీడియా సంస్థ క్షమాపణలు చెప్పినా బిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇవ్వాల్సిందిగా ట్రంప్ లేఖ రాశారు. అమెరికా అధ్యక్షుడి ప్రసంగాన్ని సవరించినందుకు తాను, బిబిసి సంస్థ చింతిస్తున్నట్లు ఛైర్మన్ సమీర్ షా శ్వేతసౌధానికి తిరిగి వ్యక్తిగత లేఖ పంపారు.



## ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా గ్లైడ్ బాంబులు

### సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి ధ్వజం

**కీవ్, నవంబరు 15:** మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరే సూచనలు ఏమాత్రం కనిపించడం లేదు. పరస్పర దాడులు కొనసాగుతున్న ఈ తరుణంలోఒకరిపై ఒకరు తీవ్రఆరోపణలు చేసుకుంటున్నారు. తాజాగా రష్యా తన ఆయుధాల ఉత్పత్తిని భారీగా పెంచుతూ తమకు సరికొత్త ముప్పును సృష్టించేందుకు సిద్ధమవుతోందని ఉక్రెయిన్ సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి సంచలన ఆరోపణలు చేశారు. రష్యా ఈ ఏడాది చివరి నాటికి 1.20లక్షల గ్లైడ్ బాంబులను తయారు చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆ అధికారి వెల్లడించారు. వీటిలో సుమారు 500 కొత్త లాంగ్ రేంజ్ వెర్షన్ బాంబులు కూడా ఉన్నాయని ఇవి 12 కిలో మీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా చేరుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు. ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ అధికారి ఆరోపణల ప్రకారం రష్యన్ దళాలు ప్రస్తుతం ప్రతిరోజూ ఉక్రెయిన్ భూభాగంలోని వివిధ ప్రాంతాలపై 200 నుంచి 250 వరకు గ్లైడ్ బాంబులతో దాడులు చేస్తున్నాయి. ఈ గ్లైడ్ బాంబుల పరిధిని రష్యా క్రమంగా పెంచుకుంటూ పోతోందని భవిష్యత్తులో 400 కిలో మీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ధ్వంసం చేయగలిగే బాంబుల తయారీకి మాస్కో ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రష్యా తయారు చేస్తున్న ఈ చవకైన, విధ్వంసకర బాంబుల కారణంగా ఉక్రెయిన్‌కు తీవ్ర నష్టంవాటిల్లే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీవ్ సైన్యాలు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. అయితే పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలను రష్యా ఎప్పటిలాగే ఖండించింది. ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ అధికారి చేస్తున్న ఆరోపణలపై మాస్కో వెంటనే స్పందించలేదు.2022లో ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి దాడి ప్రారంభమైనప్పటి నుంచి రష్యా తన ఆయుధాల తయారీని భారీగా పెంచింది. సైనిక అవసరాల కోసం మాస్కోలోని రక్షణ రంగానికి చెందిన కర్మాగారాలు 24 గంటలూ అవిశ్రాంతంగా పని చేస్తు న్నాయి. ఈ నేపథ్యంలోనే రష్యా తన సైనిక శక్తిని ప్రదర్శిస్తూ అనేక విన్యాసాలు నిర్వహిస్తోంది. గత నెలలో రష్యా సైన్యం భారీస్థాయిలో అణువిన్యాసాలు నిర్వహించింది. అధ్యక్షుడు పుతిన్ స్వయంగా పర్యవేక్షించిన ఈ విన్యాసాలలో అణుశక్తి ఆధారిత సబ్‌మెర్సిబుల్ డ్రోన్ పోసిడాన్, బురె వెస్ట్‌నిక్ క్షిపణులను విజయవంతంగా పరీక్షించినట్లు పుతిన్ సైనికఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో వెల్లడించారు. ఈ భారీస్థాయి ఆయుధోత్పత్తి ప్రణాళికలు ఉక్రెయిన్‌లో ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.

### శిఖాగార్గ్ విమాన ప్రమాదం కేసు..

## రూ. 317 కోట్ల పరిహారం చెల్లించాలని షికాగో కోర్టు ఆదేశం



**వాషింగ్టన్, నవంబరు 15:** బోయింగ్ విమాన ప్రమాద ఘటనలో ఓ భారతీయ కుటుంబానికి కోర్టులో ఊరట లభించింది. 35.85 మిలియన్ డాలర్లు (రూ.317 కోట్లు) చెల్లించాలని విమాన తయారీ సంస్థను షికాగోలోని ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఆరేళ్లపాటు కొనసాగిన ఈ న్యాయ పోరాటంలో చివరకు విజయం దక్కింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. 2019లో ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ విమానం (737 మాక్స్) ప్రమాదానికి గురైంది. ఆ ఘటనలో భారతీయ పౌరురాలైన శిఖాగార్గ్ మరణించారు. అప్పుడు ఐరాసలో కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న ఆమె యుఎన్ ఎన్విరాన్‌మెంట్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనేందుకు నైరోబీకి వెళ్తున్నారు. ఆ సమయంలో ఆమె పిహెచ్‌డి చేస్తున్నారు. భారతీయ సంప్రదాయం అంటే మక్కువ చూపే శిఖ చీరకట్టులో విమానం ఎక్కారని ఆ రోజుల్ని కుటుంబ సభ్యులు గుర్తు చేసుకున్నారు. ఆ విమానం ఇథియోపియోలోని బోలె అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే కూలిపోయింది. దాంతో 150 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మార్చిలో ఈ ఘటన జరగ్గా దానికి ఐదు నెలల ముందే ఇండోనేసియాలో మరో ప్రమాదానికి గురైంది. ఈ రెండు ఘటనల్లో కలిపి సుమారు 340 మంది మృతి చెందారు. వీటికి సంబంధించిన కేసుల్లో పరిహారం ఇచ్చి, చాలావరకు కేసుల్ని బోయింగ్ పరిష్కరించుకుంది.

## సంక్షిప్తంగా..

### కేంద్ర మాజీ మంత్రిపై బిజెపి క్రమశిక్షణ వేటు




**పాట్నా, నవంబరు 15:** బీజేపీ అధిష్ఠానం పార్టీపై విమర్శలు చేస్తూ క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టింది. కేంద్ర మాజీ మంత్రి, బీహార్‌కు చెందిన సీనియర్ నేత ఆర్‌కే సింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన మరుసటి రోజే ఈ చర్య తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నారనే ఆరోపణలతో ఆయనపై ఈ వేటు వేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.కొంతకాలంగా ఆర్‌కే సింగ్ ఎన్డీయే నాయకత్వంపైనా, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వంపైనా తీవ్ర ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.

### రాజకీయాలనుంచి తప్పుకున్న లాలూ కుమార్తె రోహిణి



**పాట్నా,నవంబరు 15:** బీహార్ ఎన్నికల్లో ఆర్జేడీకి గట్టి షాక్ తగిలిన విషయం తెలిసిందే. రెండు విడతల్లో 243 స్థానాలకు జరిగిన ఎలక్షన్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయేకూటమి 202 స్థానాల్లో జయభేరి మోగించింది. ఇక అధికారంలోకి రావాలనుకున్న ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కూటమి ఘోర పరాభవం పాలైన విషయం తెలిసిందే. ఈ ఓటమి నుంచి కోలుకోకముందే ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్‌కు మరో షాక్ తగిలింది. ఆయన కుమార్తె రాజకీయాలకు గుడ్‌బై చెప్పారు. ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్‌కుమార్తె రోహిణి ఆచార్య సంచలన ప్రకటనచేశారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, కుటంబంతో సంబంధాలను కూడా తెంచుకుంటున్నట్లు వెల్లడించారు.

### దినసరి కూలీకి రూ.35 కోట్ల జీఎస్టీ బిల్లు



**మోఘా, నవంబరు 15:** పంజాబ్‌లోని మోఘాకు చెందిన కార్మికుడికి సుమారు 35 కోట్ల జీఎస్టీ బిల్లు వచ్చింది. దీంతో షాకైన ఆ వ్యక్తి సదురు శాఖను కలిశాడు. మోఘాలోని బోహ్నా చౌక్‌కు చెందిన అజ్మీర్ సింగ్ అనే రోజు వారి కార్మికుడికి 35కోట్ల జీఎస్టీ బిల్లు వచ్చింది. తిండి కోసం తిప్పులు పడే తనకు ఎలా ఆ బిల్లు వచ్చిందా అని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడతను. గతంలోనూ ఓసారి అజ్మీర్ సింగ్‌కు భారీగానే జీఎస్టీ బిల్లు వచ్చింది. 2022లో అతనికి 21 లక్షల జీఎస్టీ నోటీసు జారీ చేశారు. అప్పుడు కూడా ఆయన జీఎస్టీ ఆఫీసుకెళ్లాడు. విచారణ చేయమని కోరాడు. కానీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు రెండేళ్లే తర్వాత 35 కోట్ల జీఎస్టీ బిల్లు రావడం గమనార్హం.

### ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి



**కైలాశ్‌పూర్(యుపి),నవంబరు 15:** ఉత్తరప్రదేశ్‌లోని శ్రావస్తి జిల్లా కైలాశ్ పూర్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ముంబై నుంచి గ్రామానికి తిరిగి వచ్చిన ఓ కుటుంబం మృత్యువాత పడింది. భార్యాభర్తతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే విగతజీవులయ్యారు.ఒకే ఇంట్లో ఐదుగురు చనిపోవడంతో గ్రామంలో తీవ్ర భయాందోళనను రేకెత్తించింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో భార్యాపిల్లలను చంపి భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు తేలింది. ఈ దారుణానికి భర్త ఎందుకు ఒడిగట్టాడనే విషయం ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

### కాంగ్రెస్ ఎమ్మెల్యేపై ఇడి మనీలాండరింగ్ కేసు



**బెంగళూరు, నవంబరు 15:** కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ కృష్ణ సెయిల్‌పై మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం స్పెషల్ కోర్టులో ప్రాసిక్యూషన్ ఫిర్యాదు దాఖలు చేసింది. కార్వార్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన సతీశ్ కృష్ణ మల్లికార్జున్ షిప్పింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనే జింగ్ డైరెక్టర్. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 నిబంధనల కింద ఈడీ కంపెనీపై సైతం ప్రాసి క్యూషన్ ఫిర్యాదును దాఖలు చేసింది. ఇనుప ఖనిజాన్ని అక్రమంగా ఎగుమతి చేయడంతో ప్రభుత్వ ఖజానాకు రూ.44.09 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ పేర్కొంది. ఈ నెల ప్రారంభంలో ఎమ్మెల్యే సతీశ్ కృష్ణకు చెందిన రూ.21 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈ కేసులో సతీష్ కృష్ణను సెప్టెంబర్‌లో ఈడీ అరెస్టు చేసింది. ఆ వైద్య కారణాలతో ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈడీ స్పెషల్ పీఎంఎల్‌ఏ కోర్టు రద్దు బెయిల్‌ను రద్దు చేసింది.

16-11Pg6exHMNWJQE.qxd:16-11Pg6exHMNWJQE.qxd 1/1/02 9:20 AM Page 1





## ఎపిలో మ్యాజిక్ డ్రెయిన్లు అద్భుతం

### - చత్తీస్‌గఢ్ అధికారుల బృందం సంకేతాలు
### - రాష్ట్రంలో 'ఉపాధి హామీ' పనులపై పరిశీలన

**విజయవాడ, నవంబరు 15,ప్రభాతవార్తప్రతి నిధి:** రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరును చత్తీస్‌గఢ్‌కు చెందాఇన 19 మంది అధికారుల బృందం పరిశీలించింది. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా రెండు రోజులుగా అన్నమయ్య జిల్లాలోని పలు గ్రామ పంచాయితీల్లో పర్యటించింది. అనంతరం రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కృష్ణతేజను తాడేపల్లి కార్యాలయంలో కలిసింది. పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశమైంది. ఏపీలో ఉపాధి హామీ పథకం అమలు ఆదర్శనీయంగా ఉంది. మ్యాజిక్ డ్రెయిన్ విభాగం అద్భుతం. దీన్ని దేశమంతా అమలు చేస్తే స్వచ్ఛ గ్రామాలు ఏర్పడతాయి. వర్షపునీరు భూమిలో ఇంకడంతో పాటు దోమలు లేని ఆరోగ్యకరమైన గ్రామాలను చూడగలుగుతాం. చత్తీస్‌గఢ్ లోనూ అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసారు.



దాడిలో ధ్వంసం అయిన దృశ్యాలు

## వైసిపి కార్యాలయాన్ని ధ్వంసం చేసిన టిడిపి వర్గీయులు

### - దాడిని ఖండించిన వైయస్ జగన్

**హిందూపురం నవంబర్ 15 ప్రభాతవార్త** హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి కార్యాలయం పై తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ముకుమ్మడిగా రాళ్లు, కర్రలతో దాడి చేసి ధ్వంసం చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో జరిగిన ఈ ఘటన హిందూపురంలో కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ ఆర్సిపి రాష్ట్ర వ్యాప్త ఆందోళన నిర్వహిస్తున్న క్రమంలో హిందూపురంలో రచ్చబండ కోటి సంతకాల సేకరణతో అపార్టీ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో శనివారం లేపాక్షి మం డలం శిరివరం లో కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ను ఉద్దేశించి వేణు రెడ్డి అనుచితంగా మాట్లాడారని పేర్కొంటూ టిడిపి కన్వీనర్లు తదితర నాయకులు వైసిపి కార్యాలయం చేరుకున్నారు. సిమెంట్ ఇటు కలు, కర్రలతో కార్యాలయం పై దాడికి దిగారు. ఆ సమయంలో అక్కడ ఉ న్న ఐదు ఆరుగురు వైసీపీ కార్యకర్తలు అడ్డుకున్నందుకు ప్రయ త్నించగా వారిని చితకబాదారు. తర్వాత దీపిక చాంబర్లోకి వెళ్లి అదే స్థాయిలో విధ్వంసం చేశా రు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కింద వేసి పగలగొట్టారు. వైఎస్ జగన్ చిత్రపటాన్ని ఇతర ఫోటోలను కూడా అదే రీతిన చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా పంపించి వేయడం పై వైసీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొని పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, వేణురెడ్డి వెంటనే అక్కడికి చేరుకున్నారు. మీడియాతో వేణు రెడ్డి మాట్లాడుతూ ఈ దాడి పిరికిపంద చర్య అని అభివర్ణించారు. ఈ దుర్ఘటన హిందూపురానికే మాయని మచ్చని అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై ఇటీవల తాము చేపట్టిన ర్యాలీ భారీగా సక్సెస్ కావడానికి జీర్ణించుకోలేక ఈరోజు హిందూపురం కొడికొండలో బాలకృష్ణ ఉండి తన వారిని రెచ్చ గొట్టి వైసిపి కార్యాలయంపై దాడి చేయించారని విమర్శించారు. మూడుసార్లు మిమ్మల్ని హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపిస్తే ఇలాంటి ఘటనలకు పాల్పడతారా అంటూ ప్రశ్నించారు. అధినేత జగన్ రెండోసారి సీఎం కాగానే మీ ఊహ కూడా అందనంత ప్రతీకారం ఉంటుందని హెచ్చరించారు. బాలకృష్ణ ఇక్కడ ఓడిపోతే వైసిపి అధికారంలో మీ పరిస్థితి ఏంటో ఊహించుకోండి తెలుగు తమ్ముళ్లు అన్నారు. హిందూపురం ప్రజలు కూడా ఇలాంటి వాటిని గమనించాలని చేతులెత్తి మొక్కుతున్నానన్నారు. ఏమాత్రం హిందూపురం ను అభివృద్ధి చేయని వారి కింద బానిసల్లాగా మీరు ఉంటారా అంటూ ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ మాట్లాడుతూ సంఘటనను తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదుచేసుకొని చర్యలు తీసుకోవాలని కోరారు.

# తిరుమల సమాచారం

## దేశవ్యాప్తంగా శ్రీవారి ఆలయాల నిర్మాణం వేగవంతంచేయాలి

### - అమరావతి, ఒంటిమిట్ట, తిరుచానూరు ఆలయాల మాస్టర్‌ప్లాన్‌లపై సూచనలు - ఇఒ సింఘాల్



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతనధర్మాన్ని మరింతగా వ్యాప్తి చేయడానికి, మతమార్పిడిలను అడ్డుకట్టవేయడానికి దేశవ్యాప్తంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ అధికారులను ఆదేశించారు. అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి సంబంధించి ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో ఉత్తరప్రత్యుత్తరాలను మరింతగా పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం కోసం భూసేకరణకు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలురాయాలని ఇఒ సూచించారు. అమరావతి, ఒంటిమిట్ట, తిరుచానూరు ఆలయాల మాస్టర్‌ప్లాన్‌లపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి, ఆలయాల్లో లైటింగ్స్,గ్రిల్స్ విషయాలపై ఆర్కిటెక్ అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. శనివారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ ఓ.బాలాజీ, సిఇ సత్యనారాయణ, ఐటి జిఎం డి.ఫణికుమార్‌నాయుడు, రవాణ జిఎం శేషారెడ్డి, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలసి ఇఒ సింఘాల్ పలు విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో శ్రీవారి భక్తుల సౌకర్యార్థం,వివిధ ప్రాంతాలను భక్తులు సులువుగా గుర్తించేలా సూచిక బోర్డులను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. టిటిడి ఆలయాల్లో ఉత్సవాల సమయంలో ఆలయాల సుందరీకరణలో భాగంగా ఉద్యానవనవిభాగం, విద్యుత్‌విభాగం సమన్వయంతో పనిచేయాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి భూముల మాస్టర్‌డేటా బేస్‌ను ఏర్పాటుచేయాలని, కల్యాణమండపాల నిర్వహణపై నివేదిక తయారుచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## తిరుచానూరు ఆలయానికి నగదు లెక్కింపు యంత్రం విరాళం



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ నగదు లెక్కింపు యంత్రాన్ని విరాళంగా అందించారు. శనివారం ఉదయం 3.45లక్షల రూపాయలు విలువైన ఈ యంత్రాన్ని యోగిమల్లవరం శాఖ నగదు లెక్కింపు యంత్రాన్ని అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ ఏఇఒ దేవరాజులు, ఇన్స్పెక్టర్ చలపతిరి అందజేశారు. అనంతరం బ్యాంకు అధికారులకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం చేయించితీర్థప్రసాదాలు అందజేశారు.

## మదనపల్లి కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు అరెస్ట్

### మిగిలిన నిందితుల కోసం నాలుగు బృందాలతో గాలింపు

**మదనపల్లె క్రైమ్ నవంబర్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో నిందితుల అరెస్టు వివరాలను మీడియాకు తెలిపారు. డి.ఎస్.పి మహేంద్ర కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మీడియాకు శనివారం మదనపల్లి పట్టణం ఎస్బిఐ కాలనీ లోని గ్లోబల్ ఆసుపత్రి యజమాని, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో అనాథరైజ్డ్ గా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరుగుతున్నాయి. ఈ రాకెట్లు సుమారు 15 మంది వరకు ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఏడు మందిపై కేసు నమోదు చేయక వారిలో ఆరు మందిని శనివారం అరెస్ట్ చేశారు. మరో డాక్టర్ పరారీలో ఉండడంతో ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. వీరు కాక మరో ఎనిమిది మందిని గుర్తించి వారి పాత్ర పై దర్యాప్తు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని విశాఖపట్నం ఆనందపురం మండలం బొడ్డపాల్యం కు చెందిన సాడి కృష్ణ భార్య యమున (29) ఈనెల తొమ్మిదిన పథకం ప్రకారం కిడ్నీ రాకెట్ లోని ముఠా సభ్యులు మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు. డాక్టర్ల బృందం సిబ్బందితో కలిసి, యమునా తో పాటు మరొకరికి కిడ్నీ లను తొలగించి అమరచడం జరిగిందని చెప్పారు. ఒకరికి సక్సెస్ కాగా యమునా, ఆపరేషన్ వికటించి మృతి చెందడం జరిగిందని దర్యాప్తు తేలినట్లు డిఎస్పి మహేంద్ర పేర్కొన్నారు. ఈ కేసులో డాక్టర్ ఆంజనేయులు, ఎ2 బెంగళూరుకు చెందిన ఓ డాక్టర్, అలాగే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో డయాలసిస్ మేనేజర్ బాలరంగడు అలియాస్ బాలు, కదిరి డయాలసిస్ మేనేజర్ మెహరాజ్, కిడ్నీ రాకెట్ లో కీలక పాత్ర పోషించిన విశాఖకు చెందిన పెళ్లి పద్మ,, కాకర్ల సత్య, యమునా ప్రియుడు సూరిబాబు లను అరెస్టు చేయగా, బెంగళూరు చెందిన కిడ్నీ రాకెట్ లో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టర్ని అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులు ఉన్నారని వారిని కూడా త్వరలోనే పక్క ఆధారాలతో అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. మిగిలిన నిందితులను అదుపులోకి తీసుకోవడం కోసం నాలుగు బృందాలతో గాలింపులు చేపడుతున్నట్లు డిఎస్పి తెలిపారు. పోలీస్ బృందాలు కర్ణాటక, తెలంగాణ, గోవా రాష్ట్రాల్లో గాలిస్తున్నట్లు తెలిపారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు జరిమానా, జైలు శిక్ష

### తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఎడిజె కోర్టు న్యాయమూర్తి

**తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 15 ప్రభాతవార్త :** .. కోర్టుకు హాజరు కాకపోవడంతో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహామూర్తి శనివారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదై, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా చేశారు. ఈ ముద్దాయి ఎర్రచందనం అక్రమ రవాణాచేస్తూ తిరుపతి జిల్లా టీఎన్ పాళెం బీటు పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, తిరువన్నామలై జిల్లాకు చెందిన అన్నామలై విజయకుమార్. కాగా ఇతను కోర్టుకు హాజరు కాకపోవడంతో న్యాయమూర్తి నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేశారు. దీంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి తీసుకుని వచ్చి, కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## బూందీపోటుకు అధునాతన కన్వేయర్ బెల్ట్

### - ముడిపదార్థాల రవాణాకు సులభ ప్రక్రియ



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో ముందుగా బూందీ తయారీ సామర్థ్యం పెంచేందుకు వీలుగా ముడిపదార్థాలు రవాణాకు అధునాతన కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుచేస్తున్నారు. ఇప్పటికే నూతన కన్వేయర్‌బెల్ట్ యంత్రంతిరుమలకు చేరుకుంది. తిరుమలలో భక్తుల భద్రతను మెరుగుపరచడానికి లడ్డూ ప్రసాదాల తయారీలో సామర్థ్యాన్ని పెంచడానికి కొత్త కన్వేయర్‌బెల్ట్‌లు ఏర్పాటవుతున్నాయి. కొత్తసదుపాయంతో బూంది తయారీకి ముడిపదార్థాలు తరలించడం,లడ్డూలను విక్రయశాలకు తరలించే విధానం వేగంగా జరగనుంది. ఈ మార్పులు తిరుమల ఆలయ నిర్వహణలో సామర్థ్యాన్ని ,భక్తులకు మెరుగైన సౌకర్యాన్ని అందించేందుకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళవెంకయ్యచౌదరి చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో ఆలయానికి వెనుకవైపు ఉగ్రాణం నుండి దేవదేవునికి నిత్యనైవేద్యాల ప్రసాదాల తయారీకి వినియోగించే అన్ని ముడిపదార్థాలను, చక్కెర,బియ్యం, నెయ్యి వంటి వాటిని కన్వేయర్‌బెల్ట్‌ద్వారానే ఆలయంలోపలకు చేరవేస్తున్న విధానం అమలవుతోంది. ఇక్కడ సిబ్బంది అనుక్షణం అప్రమత్తతతో దీన్ని నిర్వహిస్తున్నారు. ఆలయంలోపలకు మహాద్వారం మీదుగా తీసుకెళ్లడం భక్తులకు అసౌకర్యంగా, ఇబ్బందికరంగా మారుతుంది. ఈ నేపథ్యంలో కన్వేయర్‌బెల్ట్ యంత్రం ద్వారా సులభంగా నేరుగా వకుళమాత పోటకు చేరవేస్తున్నారు.

## బీహార్ గెలుపు డబుల్ ఇంజన్ మలుపు : ఎంపి పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15( ప్రభాతవార్త):** కామన్వెల్త్ సమావేశాలు, ఐక్య రాజ్య సమితి (యుఎన్‌ఓ) సమావేశాలలో పాల్గొనడం తనకు దక్కిన రెండు అరుదైన గౌరవాలని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కామన్వెల్త్ సమావేశాల్లో మహిళా సాధికారిత గురించి వివరించినట్లు ఆమె గుర్తుచేసారు. తాజాగా యుఎన్‌ఓ వెళ్లిన బృందానికి కూడా నాయకత్వం వహించడం, జనరల్ అసెంబ్లీలో అణుశక్తి గురించి మాట్లాడ్డం ఆనందంగా ఉందన్నారు. వినాశనానికి కాకుండా ప్రజాహితానికి అణుశక్తిని ఎలా వినియోగించాలో వివరించినట్లు ఎంపీ పురందేశ్వరి చెప్పారు. ముఖ్యంగా కాన్సర్ వంటి చికిత్సలకు, విద్యుతు ఉత్పత్తి వంటి అభివృద్ధి కోసం ఎలా వినియోగించవచ్చో వివరించినట్లు తెలిపారు. స్థానిక క్వారీ ప్రాంతంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 200స్థానాలకు పైగా గెలుచుకోవడం అద్భుత విజయమని ఆమె అన్నారు. సుపరిపాలనకు, అభివృద్ధికి, సంక్షేమానికి బీహార్ ప్రజలు స్పష్టమైన సంకేతం ఇచ్చారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా బీహార్ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో మరింత ముందుకు వెళుతుందని ప్రజలు విశ్వసించి, ఎన్డీయేకు పెద్ద పీట వేశారని ఆమె విశ్లేషించారు . ఈ విజయాన్ని బాధ్యతగా తీసుకుని ఎన్డీయే పాలన సాగిస్తుందన్నారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రాజమండ్రి రైల్వే స్టేషన్ కి 270 కోట్లు తెచ్చామని ఎంపీ పురందేశ్వరి ప్రస్తావించారు. గోదావరి పుష్కరాలలోగా పనులు పూర్తిచేయడానికి వీలుగా ఫ్లాట్ ఫారమ్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్టేషన్ కి ఇరువైపులా అభివృద్ధి పనులు ఇలా 3 ప్యాకేజ్ లు గా విభజించి టెండర్లు పిలవాలని రైల్వే మంత్రి అశ్వినీ విష్ణవ్ తో మాట్లాడినట్లు ఆమె తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఈస్ట్ రైల్వే స్టేషన్ వైపు రోడ్డు విస్తరణ పనులలో జాప్యాన్ని కూడా అధిగమిచనున్నట్లు ఆమె సూచించారు. కొవ్వూరులో రెండు రైళ్లు, ఆపడానికి అనుమతి తెచ్చామని అలాగే అనపర్తిలో జన్మభూమి ఎక్స్ ప్రెస్ ఆపాలన్న డిమాండ్ ని ఎన్నికల సమయంలో ప్రజలు తమ దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని రైల్వే మంత్రి అష్వని వైష్ణవ దగ్గరకు తీసుకెళ్లి వివరించామని ఎంపీ పురందేశ్వరి గుర్తుచేసారు. జన్మభూమి హాల్ట్ కి కూడా అనుమతి వచ్చిందన్నారు. పొగాకు రైతులు అధిక పంటపై పెనాల్టీ గతంలో రద్దుచేయించామని, అయితే ఇప్పుడు కూడా అధికం గా పంట పండించారని, ఈ విషయాన్నీ కేంద్రమంత్రి పియాష్ గోయల్ దృష్టికి తీసుకెళ్లామని, స్లాబ్ వారీగా తగ్గించే కార్యక్రమం చేయనున్నట్లుతెలిపారు.

## పిజి లాసెట్, పిజిఎల్ సెట్ ప్రవేశాలకు నోటిఫికేషన్

**తిరుపతి,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉన్నతవిద్యామండలి ఆదేశాలతో తిరుపతి పద్మావతి మహిళవిశ్వవిద్యాలయం ఆదధ్వర్యంలో ఏపి లాసెట్, పిజిఎల్‌సెట్ రెండోవిడత ప్రవేశాలకు వెబ్‌కౌన్సిలింగ్‌కు ఈనెల 16న మొదలవుతుంది. రిజిస్ట్రేషన్ ప్రాసెసింగ్ ఫీజుచెల్లింపులు 16వతేదీ నుండి 19వతేదీ వరకు జరుగుతుందని కన్వీనర్ ఆచార్య సీతాకుమారి తెలిపారు.



## భక్తులతో పోటెత్తిన కాణిపాకం ఆలయం

### - దర్శనానికి నాలుగు గంటల సమయం

**కాణిపాకం, నవంబర్ 15 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శని,ఆదివారాలు వారాంతపు రోజులు కావడంతో శనివారం ఆలయ దర్శనార్థం పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు.

ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం పెద్దఎత్తున తరలి రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు కూడా క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు నాలుగు గంటల సమయం వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

## ప్రకృతికి చేసిన ద్రోహానికి తగిన మూల్యం తప్పదు

### - 'ఎక్స్' ఆపరేషన్ అరణ్య అనే హ్యాష్‌ట్యాగ్‌తో డి సిఎం పవన్ పోస్టు
### -విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై అసహనం

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** అడవులు ప్రకృతికి జరిగిన ద్రోహానికి బాధ్యులైన వారు తగిన మూల్యం చెల్లించక తప్పదని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన చేసిన ఒక ట్వీట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆపరేషన్ అరణ్య అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఆయన పెట్టిన పోస్ట్, ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడానికి సిద్ధమవుతోందనే బలమైన సంకేతాలను ఇస్తోంది. శేషాచలం, తూర్పు కనుమల్లో సహజ వనరుల దోపిడీపై ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. కొంతకాలం క్రితం తాను ది వైల్డ్ ఈస్ట్ అనే పుస్తకాన్ని చదవడం ప్రారంభించానని, అందులోని వివరాలు తనను తీవ్రంగా ఆశ్చర్యపరిచాయని పవన్ కల్యాణ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. "వ్యవస్థ కళ్లెదుటే శేషాచలం, తూర్పు కనుమల్లోని ఎర్రచందనం, మన అమూల్యమైన సహజ సంపదను ఎలా దోచుకున్నారో ఈ పుస్తకం కళ్లకు కట్టినట్టు చూపిస్తుంది. రాజకీయం ముసుగులో దాక్కున్న



కొందరు నేతలు పూర్తిస్థాయి మాఫియా డాన్లలా ఎలా వ్యవహరించారో ఇది బహిర్గతం చేస్తుంది" అని ఆయన వివరించారు. పుస్తకంలోని ఒక పాత్ర తనను ప్రత్యేకంగా ఆకట్టుకుందని పవన్ తెలిపారు. "ఓ చిన్నపాటి కాంట్రాక్టర్, అధికార దాహంతో ఎర్రచందనం స్మగ్లింగ్ సామ్రాజ్యానికి అధినేతగా ఎలా మారాడో రచయిత అద్భుతంగా చూపించారు. అది చదువుతుంటే కేవలం నేరాన్ని అర్థం చేసుకోవడమే కాదు.. మన నేల, అడవులు, ప్రకృతి, ప్రజలకు జరిగిన ద్రోహాన్ని అనుభూతి చెందవచ్చు" అని ఆయన వివరించారు. ఇక అటవీ భూముల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టంచట్టం కఠినంగానే ఉందిటవీ భూముల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టం కఠినంగా ఉందని పవన్ కల్యాణ్ మరో "ఎక్స్" పోస్టులో స్పష్టం చేసారు.. చట్టం ప్రకారం ముందుకు వెళ్లాల్సిన విధి అధికార యంత్రాంగంపై ఉంది. అటవీ ఆస్తులను కబ్జా చేస్తే కఠిన చర్యలకి ఉపక్రమించండి. మంగళంపేట అటవీ భూముల వ్యవహారం చూస్తే చట్టం కఠినంగా ఉన్నా అమలు ఆ విధంగా లేకపోవడం మూలంగానే ఆక్రమణలు సాగాయి. మంగళంపేట సర్వే నంబరు 295, 296ల్లో ఉన్న అసలు భూమి విస్తీర్ణం ఎంత..? అది కాలానుగుణంగా ఎలా పెరిగింది అనేది కీలకమైన అంశం. సర్వే నంబర్లను సబ్ డివిజన్ చేసి, అటవీ భూములను ఓ ప్రణాళిక ప్రకారం కలిపేసుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఓ రకమైన భూ లెక్కలు, అండంగల్ లో మరో రకం భూ లెక్కలు కనిపిస్తున్నాయి. వెబ్ ల్యాండ్ నమోదులోనూ మతలబు ఉన్నట్టు కనిపిస్తోంది. ఇదంతా ఎలా జరిగింది..? ఎవరి ప్రమేయం ఉంది అనే అంశాలపై దృష్టి పెట్టాలి.

## విశాఖలో అక్రమంగా గోమాంసం నిల్వ

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సీరియస్

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)** విశాఖలో అక్రమంగాగో మాంసం నిల్వ ఘటనపై డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు..గో మాంసం నిల్వ చేసిన ముఠాఅసలు మూలాలు వెంటనే బయటపడాలంటూ.. విశాపోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటవెనుక ఎవరి ప్రమేయం ఉన్నా.. ఎలాంటి ఉపేక్ష ఉండదనిఆయన తేల్చి చెప్పారు. విశాఖలో భారీ స్థాయిలో గోమాంసంనిల్వలు వెలుగులోకి రాగానే.. పవన్ కల్యాణ్ స్వయంగాపోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కు కాల్ చేసి కేసుకు సంబంధించిపూర్తి వివరాలు తెలుసుకున్నారు. అంత పెద్ద ఎత్తున గోమాంసాన్ని ఒకే చోట ఎలా నిల్వ చేశారో? ఎక్కడి నుంచితెచ్చారో? ఎక్కడికి తరలించడానికి సిద్ధమయ్యారో? వీటిఅన్నిటి పై ఆయన వివరంగా ఆరా తీశారు. డిఆర్ఐ అధికారులు మిత్ర కోల్డ్ స్టోరేజీలో.. 1.89 లక్షల కిలోగోమాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు.. ఆ తర్వాత కేసునుపోలీసులకు అప్పగించినట్లు పోలీస్ కమిషనర్ బాగ్చి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు వివరించారు. దాడుల సమయంలోకోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారకొనసాగుతోందని కూడా తెలిపారు. ఈ గోమాంసం ఎక్కడినుంచి తెచ్చారు? అక్రమ రవాణా నెట్వర్క్ ఎంత పెద్దది?అవసరమైన అనుమతుల విషయంలో ఏయే ఉల్లంఘనలుజరిగాయి.

## క్రికెట్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### - భారత మహిళ క్రికెటర్ చరణికి టిటిడి ఛైర్మన్ ఆశీర్వాదం



**తిరుమల, నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** భారత మహిళ క్రికెటర్ చరణి భవిష్యత్తులో క్రికెట్‌లో మరిన్ని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ,ఇందుకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కలగాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆకాంక్షించారు. మహిళా క్రికెట్ వరల్డ్‌కప్ పోటీల్లో భారత్ జట్టు ఘనవిజయం సాధించిన నేపథ్యంలో చరణి కుటుంబంతో కలసి తిరుమలకుకాలినడకన వచ్చారు. శనివారం ఉదయం నైవేద్యవిరామ సమయంలో ఆలయం వద్దకు రాగానే ఆలయ అధికారులు స్వాగతం పలికి ఆమెకు, కుటుంబసభ్యులకు శ్రీవారి దర్శనం చేయించారు. ఆలయంలో రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవదేవుడు తిరుమల శ్రీవారి ఆశీస్సులతోనే ప్రపంచకప్‌లోరాణించామని చరణి తెలిపారు. తనకెంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆమె తిరుమలలోని ఛైర్మన్ బిఆర్‌నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఛైర్మన్ నాయుడు, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి చరణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుశ్శాలువ కప్పి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడికి రూ.74లక్షల విద్యుత్ బస్సు విరాళం



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దేవునిపట్ల భక్తివిశ్వాసాలతో దాత 74.24లక్షలు విలువైన విద్యుత్‌బస్సును విరాళంగా అందించారు. శనివారం ఉదయం పూణేకు చెందిన పినాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం ఆలయం ముందు పూజలుచేసి తాళాలను, రికార్డులను ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, డిఐ వెంకటాద్రినాయుడుకు అందజేశారు. భక్తులను ఉచితంగా తరలించేందుకు ఈ బస్సును వినియోగించుకోనున్నారు.

### ఇద్దరు ఎర్రచందనం దొంగలు అరెస్ట్

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఇద్దరు ఎర్రచందనం దొంగలను అరెస్ట్ చేశారు. వారినుండి కారును స్వాధీనం చేసుకున్నారు. శ్రీవారిమెట్టుమార్గంలో అక్రమంగా రవాణా చేస్తున్న తొమ్మిది ఎర్రచందనం దుంగలను పట్టుకున్నారు. కూంబింగ్‌లో ఈ అక్రమరవాణా, స్మగ్లర్లు తమిళనాడు కృష్ణగిరి ధర్మపురికి చెందినవారని ఎస్పీ శ్రీనివాసులు తెలిపారు.

16-11 pg 9..qxd:16-11 pg 9..qxd 1/1/02 8:21 AM Page 1



# పసందైన వంటలు



## సూర్యకళ చంద్రకళ ..

కావలసినవి: మైదాపిండి, పంచదార, భోయా 2 కప్పుల చొప్పున, నెయ్యి 4 టేబుల్ స్పూన్లు, , జీడిపప్పుల పొడి పావు కప్పు, పిస్తా గింజల పలుకులు టేబుల్ స్పూన్, ఉప్పు జటికెడు, నిమ్మరసం చెంచా, యాలకుల పొడి అర చెంచా, కుంకుమపువ్వు కొద్దిగా, నూనె సరిపడ. **తయారీ:** మైదాపిండిలో పంచదార, ఉప్పు, నెయ్యి వేసి.. కొద్ది కొద్దిగా నీళ్లు పోస్తూ కలపాలి. మొత్తగా అయ్యాకు మూత పెట్టేసి, అర గంట ఫ్రిజ్లో ఉంచాలి. ఈలోగా భోయాలో బాదం, జీడిపప్పుల పొడి, యాలకుల పొడి, కుంకుమపువ్వు వేసి పక్కనుం చాలి. మరో పాత్రలో బంచదారకు గ్లాసు నీళ్లు, నిమ్మరసం జత చేసి మరిగించాలి. ఏడెనిమిది నిమిషాల తర్వాత దించాలి. ఫ్రిజ్లోంచి పిండి తీసి కొంత చిన్నచిన్న పూరీల్లా ఒత్తుకోవాలి. ఒక దానిమీద ఎమ్మకాయంత ఖోయా ఫిల్లింగ్ ఉంచి, రెండో దానితో కప్పేయాలి. రెండు అంచులనూ కలుపుతూ... కొంచెం కొంచెం మెలితిప్పినట్లు చేయాలి. ఇవి సూర్యకళ. ఇక చంద్రకళ కోసం.. మిగిలిన పిండితో కాస్త పెద్ద పూరీలు ఒత్తుకోవాలి. ఒక్కో పూరీ మీద.. బోయా ఫిల్లింగ్ ఉంచి, సొగానికి మడిచి, అంచులనూ కలుపుతూ.. మెలితిప్పాలి. అన్నీ తయారయ్యాక.. కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించి, పంచదార పాకంలో వేయాలి. రెండు నిమిషాలు ఉంచి.. మరో పాత్రలోకి తీసి.. పిస్తా పలుకులు చల్లాలి. అంతే.. నోరూరించే సూర్యకళ చంద్రకళ తయారైనట్లే..

## పాల కాయలు ..



**కావలసినవి:** బియ్యం 2 కప్పులు, బెల్లం కప్పు, వెన్న పావు కప్పు, నువ్వులు మూడుచెంచాలు, ఉప్పు చిటికెడు, యాలకుల పొడి పావు చెంచా, నూనె వేయించేందుకు సరిపడా తయారీ. బెల్లంలో కొన్ని నీళ్లు పోసి మరిగించి, వడకట్టాలి, బియ్యం కడిగి ఐదు గంటలు వానబెట్టి, శుభ్రమైన వస్త్రం మీద ఆరబోయాలి. పొడిబారక,, గ్రైండ్ చేయాలి. ఈ పిండిలో బెల్లం నీళ్లు, వెన్న, నువ్వులు, ఉప్పు, యాలకుల పొడి వేసి కలపాలి. పిండి మరీ గట్టిగా కాకుండా చలిమిడిలా మెత్తగా ఉండాలి. ఇందు లోంచి చిన్న ముద్దను తీసుకుని అంగుళమంత పొడుగ్గా పాలకాయలు చేసుకోవాలి. ఇంకో అరంగుళం పొడవున్నా బాగానే ఉంటాయి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో దొరగా వేయించాలి.

## పనస తొనలు..



**కావలసినవి:** గోధుమపిండి, బెల్లం అర కిలో చొప్పున, నెయ్యి అర కప్పు, ఉప్పు చిటికెడు, యాలకుల పొడి అర చెంచ**తయారీ:** బెల్లంలో అర గ్లాసు నీళ్లు, యాలకుల పొడి పోసి మరిగించాలి. కాస్త చిక్కబడ్డాక దించేసి.. వడకట్టాలి. గోధుమపిండిలో ఉప్పు, నెయ్యి వేసి.. కొన్ని చొప్పున నీళ్లు పోస్తూ.. మెత్తగా అయ్యేలా కలపాలి. దాన్ని తడి వస్త్రంతో కప్పి.. అర గంట పక్కనుంచాలి. దీనితో మూడు లేదా నాలుగు మందమైన రొట్టెలు చేయాలి. రొట్టె సాయిజును బట్టి చతురస్రం ఆకారంలో ఆరు లేదా ఎనిమిది ముక్కలు చేయాలి. ఒక్కోదాన్ని చివరి వరకూ తెగకుండా ఐదారు చీలికలు చేసి.. పైన, కింద విడివిడిగా అంచులు కలిపేయాలి. తక్కినవాటితోనూ ఇలాగే చేయాలి. అన్నీ అయ్యాక కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని బెల్లం పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి మరో పాత్రలోకి తీస్తే వడ్డించుకోవడం సరి. ✶

# అతిపిన్న వయసు ఎమ్మెల్యేగా రికార్డు



ఆమె ఆధ్యాత్మికజానపద గీతాలతో సోషల్ మీడియాలో సంచలనం. ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో కూడా రికార్డు సృష్టించింది. ఈ సారి అసెంబ్లీకి ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా నిలిచింది. ఆమెపేరు మైథిలీ ఠాకూర్. అలీనగర్ (అలీనగర్) నియోజకవర్గం నుంచి భాజపా (బీజేపీ) తరపున రంగంలోకి దిగిన ఆమె స్థానిక ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాను సుమారు 11 వేల ఓట్ల తేడాతో ఓడించారు. తొలి సారి అసెంబ్లీలో అడుగు పెట్టనుంది.

వాస్తవానికి 2008లో ఆలీనగర్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత తొలిసారి భాజపా ఇక్కడ విజయకేతనం ఎగురేసింది. ఇన్స్టాలో యూట్యూబ్లో కలిపి ఆమెకు 11 కోట్ల మంది ఫాలోయర్లు ఉన్నారు. ఇక ఫేస్బుక్లో అయితే 14 కోట్ల మంది ఆమెను అనుసరిస్తున్నారు. బీహార్, మధుబని జిల్లాలోని బెనిపట్టీ గ్రామానికి చెందిన మైథలీ ఠాకూర్ ప్రముఖ ఫోక్ సింగర్. మైథిలీ, భోజ్పూరీ, హిందీలో భక్తి మరియు ఫోక్ సాంగ్స్ పాడుతూ ప్రత్యేక గుర్తింపు పొందినది. ఇండియాలోనే కాదు, విదేశాల్లోనూ పాటలు పాడింది. ఓటర్ ఎడ్యుకేషన్ బీహార్ ఎలక్షన్ కమిషన్ ఆమెను స్టేట్ ఐకాన్గా కూడా ప్రకటించింది.


**మోడీ ఎందుకు ప్రశంసించారు?**

2024 జనవరిలో అయోధ్యలో జరిగిన రామాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ప్రధాని మోడీ మైథిలీ ఠాకూర్ పాడిన 'మా శబరి' పాటను ప్రశంసించారు. రామాయ ణంలో శబరి శ్రీరాముడికి పండ్లు సమర్పించిన ఘట్టాన్ని మైథిలీ తన స్వరంలో అద్భుతంగా పాడిందని మోడీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తొలిసారి జాతీయ స్థాయి క్రియేటర్లకు అవార్డులు ఇచ్చినప్పుడు తొలి 24లో ఆమె కూడా ఉంది. నాడు 'కల్చరల్ అంబాసిడర్ ఆఫ్ ఇయర్'గా ఎంపికైంది.

**సంగీత సాధన కోసం 17 సార్లు ఇల్లు మారాల్సి వచ్చింది...**

మైథిలీ 2000 జులై 25న మధుబనిలోని బేనిపట్టిలో జన్మించింది. ఆమె తండ్రి రమేశ్ ఠాకూర్ శాస్త్రీయ సంగీతకారుడు, గాయకుడు, టీచర్. తల్లి భారతీ గృహిణి. రమేశ్ చిన్నప్పటి నుంచే కుమార్తెకు శాస్త్రీయ సంగీతం నేర్పించారు. ఆమె సోదరులు అయాచీ, రిషబ్ కూడా సంగీతం నేర్చుకొన్నారు. ఆమె తన జానపద పాటలతో సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ను సంపాదించు కుంది. 'ఇండియన్ ఐడియల్'లో పాల్గొంది. ఆ తర్వాత ఐ జీనియస్ యంగ్ సింగింగ్ స్టార్లో విజేతగా నిలిచారు. రైజింగ్ సింగర్ పోటీల్లో రన్నరప్ వచ్చింది. తమ సంగీత సాధన ఇతరులకు ఇబ్బందిగా ఉంది అని 17 సార్లు ఇళ్లు మారినట్లు మైథిలీ తల్లి భారతీ ఓ సందర్భంలో మీడియాకు వచ్చింది. తాము కేవలం ఒక చిన్న గదులను అద్దెకు తీసుకుని జీవనం సాగిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. 2017లో ఎట్టకేలకు ఆ కుటుంబం సొంత ఇల్లు కొనుగోలు చేసింది. ఆ తర్వాత 2020లో అందులోకి మారారు. 2023లో ఎన్నికల కమిషన్ ఆమెను మధుబనికి బ్రాండ్ అంబాసిడర్గా ఎంపిక చేసింది. ఆ తర్వాత సంవత్సరమే ప్రధాని మోదీ నుంచి అవార్డు అందుకొంది. ✶

## న్యాయం తీర్చే దేవుడికే భయపడాలి..



మనం ఏదైనా తప్పు చేస్తే, అనుమానం లేదు... ఆయన క్షమిస్తాడు. కానీ చేసిన తప్పుకు ప్రతిఫలాన్ని మాత్రం అనుభవించాలి. ఎందుకంటే ఆయన న్యాయం తప్పని దేవుడు. ప్రతిదినం కోపపడు దేవుడు. దేవుడు కోపపడుతూనే దయ చూపించేవాడు. 'ఆయన కోపము నిమిషమాత్ర ముండును..ఆయన దయ ఆయుష్కాలమంతయు నిలుచును' (కీర్తన 30:5). కాబట్టి దేవుడు కరుణించేవాడని జీవితంలో పాపాన్ని తేలిగ్గా తీసుకోకుండా దేవుడియందు భయభక్తులతో మన విశ్వాసయాత్ర ను సాగిద్దాం. న్యాయమైన దేవుడు మనపట్ల తన కఠినమైన న్యాయాన్ని చూపిస్తే మనం ఏఒక్కరం జీవించలేం. అలాగని విశ్వాసయాత్రను తేలిగ్గా తీసుకోవద్దు..

'న్యాయమునుబట్టి ఆయన తీర్పు తీర్చును. ఆయన ప్రతిదినము కోపపడు దేవుడు' (కీర్తన 7:11). అవును మన ప్రభువు న్యాయం తీర్చేదేవుడు. ఆయన న్యాయం తప్పేదేవుడు కాదు. ఎవరు తప్పు చేసినా, ప్రభువు తీర్పు ఒకేలా ఉంటుంది. మనం దేవుడిని విశ్వసిస్తున్నాం. అలాగని

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## ఎక్కువ సమయం కూర్చోవద్దు..

**ఈ రోజుల్లో ఉద్యోగం చేసే మహిళల సంఖ్య ఎక్కువగానే ఉంది. వాళ్లలో చాలామంది క్షణం తీరికలేని పనిలో**



**నిమగ్నమవుతున్నారు. అలా ఆఫీసులో గంటల తరబడి కూర్చోవడం వల్ల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చేపుతుంది అంటున్నారు నిపుణులు.**

◷ ఆఫీసుకి వెళ్లిన వెంటనే కూర్చుంటారు. ఆపై పని కారణంగా లేవలేని పరిస్థితి అలా గంటల కొద్దీ కూర్చోవడం వల్ల శరీరంలో కణాలు బలహీనపడతాయి.

దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతుంది. మెడ, వెన్నునొప్పి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి, ఎంత బిజీగా ఉన్నా, పని మద్యలో కొంత విరామం తీసుకోవడానికి ప్రయత్నించాలి. పని ముగిసిన తర్వాత కొదిపాటి వ్యాయామం చేస్తూ ఉంటే కండరాలు చురుకుగా పనిచేస్తాయి.

◷. నిరంతరం ఒకే చోట కూర్చొని పనిచేయడం వల్ల కెలోరీలు ఖర్చుకావు. దాంతో ఊబకాయం, బరువు పెరగడం జరుగుతుంది. పని మధ్యలో నీళ్లు తాగుతూ, విరామం సమయంలో నడవడం చేస్తుండాలి. ◷. ఇల్లు లేదా ఆఫీసులో ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మోకాళ్లు, పడుము నొప్పి వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. ▫

## పెదవులు గులాబీ రేకుల్లా ..



ముఖం అందంగా ఉండాలంటే పార్లర్ల వద్దకే వెళ్లాల్సి న పనిలేదు. మన ఇంట్లో దొరికే వాటితోనే చక్కటి నిగారింపును సొంతం చేసుకోవచ్చు. పైగా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అందుకోసం ముఖంపై కాస్త శ్రద్ధ పెట్టి ఇంట్లో ఉంటే సహజసిద్ధమైన వాటిని అప్లై చేసి మచ్చలేని చందమామలా ఉండే ముఖాన్ని సొంతం చేసుకుండి. అందకు ఈ సింపుల్ రెమిడీస్ని ఫాలోకండి. ◷ రోజూ పెదవులకు కాస్తంత మీగడ రాసిన సున్నితంగా మర్దన చేస్తే పదవులు పగడలకుండా గులాబీ రేకుల్లా మెరుస్తాయి. ముఖాన్ని రోజుకు రెండు మూడుసార్లు గోరువెచ్చటి నీటితో కడుకుని పొడి టబల్తో చక్కగా తుడిచేస్తే మొటిమల వంటివిరావు. ◷ లేత కొబ్బరిని మెత్తగా మెదిపి ముఖానికి ప్యాక్లా వేసుకుని, ఆరిన తర్వాత కడిగేసు కుంటూ ఉండాలి. ఇలా చేస్తుంటే ముఖం చక్కగా అందంగా కనబడు తుంది. . రకరకాల షాంపూల బదులు కుంకుడుకాయ రసం లేదా సీకాయ పొడితో తల స్నానం చేయడం వల్ల చుండ్రు, కేశ సంబంధమైన సమస్యలు రాకుండా జుట్టు ఆరోగ్యంగా నిగనిలాడు తుంది. ▫

## చేతులు మండుతున్నాయా!

వంటన్నాక ప్రతి దానిలో పచ్చి మిర్చిని తప్పక వడుతుంటాం. కొంతమందికి వీటిని కోస్తే చేతులు మండుతాయి. దీనికి కారణం మిర్చిలో ఉండే క్యాప్సైసిన్ అనే రసాయం. ఈ చిట్కాలు పాటించడంతో ఉపశమన పొందవచ్చు.



◷ పచ్చిమిరపకాయలు కోసిన వెంటనే టొమాటోలను కోయడమో లేదా ఆ గుజ్జుతో చేతులను శుభ్రం చేసుకుంటేనో మంట తగ్గుతుంది. మరీ ఎక్కువ మంట అనిపిస్తే చపాతీపిండి లేదా పూరీపిండిని కలపడంతో ఉపశమనం కలుగుతుంది. ◷ నిమ్మరసంలో విటమిన్-సి, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉండి మంటను తగ్గిస్తాయి. పచ్చిమిర్చి కోస్తే సమస్య ఉన్నవారు నిమ్మచెక్క లేదా రసంతో చేతులను రుద్ది కడిగితే యాంటీసెప్టిక్ పనిచేసి మంటను తగ్గిస్తాయి. చేతులూ ఎర్రబడవు. ◷ పచ్చిమిర్చిని కోసిన తరవాత ఐస్క్యూబ్స్తో కాసేపు చేతులను రుద్దాలి. లేదా కలబంద గుజ్జు రాసినా, చక్కెరతో చేతులను కడిగినా ఉపశమనం లభిస్తుంది. ▫

# తెర

## 'సంతాన ప్రాప్తిరస్తు'కు ప్రేక్షకుల ప్రశంసలు




విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ రోజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని సెంటర్స్ నుంచి ఈ సినిమాకు సూపర్ హిట్ టాక్ వస్తోంది. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అంటూ ప్రేక్షకుల ఆదరణ లభిస్తోంది. ఒక ఎంటర్ టైనింగ్ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతగా ఎదురుచూస్తున్నారో మా సినిమా సక్సెస్ తో అర్థమైంది. ఆయ్, లిటిల్ హార్ట్స్ తర్వాత అలాంటి హోల్ సమ్ ఎంటర్ టైనర్ మా మూవీ అని అంటున్నారు. హీరో విక్రాంత్ మాట్లాడుతూ సినిమా రిలీజ్ కు ముందు రోజు రాత్రి టెన్షన్ తో నిద్రపట్టలేదు. మార్నింగ్ బుక్ మై షో చూస్తే మేజర్ థియేటర్స్ లో బుకింగ్స్ బాగా జరగడం చూసి సర్ ప్రైజ్ అయ్యాను. హీరోయిన్ చాందినీ చౌదరి మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని మేము ప్రమోషన్ లో చెబుతూ వచ్చాం. ఈ రోజు థియేటర్స్ లో సినిమా చూస్తున్న ఆడియెన్స్ కూడా అదే ఫీడ్ బ్యాక్ ఇస్తున్నారు. థియేటర్స్ కు వెళ్లి చూశాను. ఆడియెన్స్ ఎలా రెస్పాండ్ అవుతున్నారో చూశాక హ్యాపీగా అనిపించిందిడైరెక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ ఒక సోషల్ ఇష్యూ చుట్టూ ఎంటర్ టైన్ మెంట్ ఫిల్ చేసి ఎంగేజ్ చేసేలా సినిమా చేశారంటూ ప్రశంసలు వస్తున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ మాట్లాడుతూ థియేటర్ లో మా ఫ్యామిలీ మెంబర్స్తో సినిమా చూశాను. హీరో విక్రాంత్ క్యారెక్టర్ కొన్ని స్ట్రగుల్స్ లో ఉన్నప్పుడు మా అమ్మ బాధపడుతూ చెబుతోంది. పెద్దవాళ్లు మా మూవీలోని ఎమోషన్కు కనెక్ట్ అయితే యూత్ కామెడీని ఎంజాయ్ చేస్తున్నారు.

## 'అఖండ 2' సాంగ్ లాంచ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఎస్ థమన్ తీతీ4 అఖండ 2: తాండవం నుంచి ది తాండవం సాంగ్ గ్రాండ్ గా లాంచ్ గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్ట్రావగాంజా ఖిఅఖండ 2: తాండవంఖి. ముంబైలోని జుహూలోని 'పివిఆర్' మాల్లో జరిగిన ఈవెంట్ లో పూర్తి పాటను లాంచ్ చేశారు. శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ పవర్ ఫుల్ వోకల్స్ పాటకు డివైన్ వైబ్ ని యాడ్ చేశాయి. లిరిసిస్ట్ కళ్యాణ్ చక్రవర్తి శివుని మహోన్నత శక్తిని పదాల్లో అద్భుతంగా మలిచారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. మీడియా మిత్రులకు, నా అభిమానులకు ఈ ఈవెంట్ కి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. నాకు ధన్యమైన జన్మనిచ్చినటువంటి నా తల్లిదండ్రులకు ముందుగా ప్రణామాలు. వారి ఆశీర్వాదంతోనే నేను ఈరోజు మీ ముందు నిల బడి ఉన్నాను. మా నాన్నగారి అడుగు జాడల్లో ముందుకు వెళుతున్నాను.




ప్రొడ్యూసర్స్. జార్జియా, మధ్యప్రదేశ్ ఇలా చాలా అద్భుతమైన లొకేషన్స్ లో షూట్ చేసిన సినిమా ఇది. సినిమాని ప్రజెంట్ చేస్తున్న నందమూరి తేజస్విని మా అమ్మాయి. నేను హోస్టుగా చేసిన అన్ స్టాపబుల్ ఇండియాలో నెంబర్ వన్ షో. ఆ షోకి మా అమ్మాయి క్రియేటివ్ కన్సల్టెంట్గా వర్క్ చేశారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం, ఇది ఒక సినిమా కాదు భారతదేశ ఆత్మ. భారతదేశం యొక్క ధర్మం. ఈ సినిమా చూసిన తర్వాత మీరు అదే ఫీల్ అవుతారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ.. బాలయ్య గారు లాయల్ .. రాయల్. ఆయన అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. ప్రజలు అంటే ఆయనకి చాలా ప్రేమ. ఆది పినిశెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. బాలయ్య బాబు గారితో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. బంగారం లాంటి మనసు ఉన్న మనిషి. బోయపాటి గారు బాలయ్య గారు తమన్ ఈ కాంబినేషన్లో సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. ఈ సినిమా సునామీ సృష్టించబోతోంది.

## ఈ రోజు నీ గురించి ఆలోచిస్తున్నా: మహేశ్‌బాబు



ఇండస్ట్రీలో పండగ వాతావరణ నెలకొంది. ఎన్నో ఏళ్ల ఎదురుచూపులకు ఫుల్స్టాప్ పెడుతూ.. రాజమౌళి-మహేశ్బాబు సినిమా ఈవెంట్ జరిగింది. శనివారం సూపర్స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా తండ్రిని గుర్తు చేసుకుంటూ మహేశ్బాబు పోస్ట్ పెట్టారు. 'నాన్న.. ఈ రోజు నీ గురించి కొంచెం ఎక్కువగా ఆలోచిస్తున్నాను. మీరుంటే చాలా గర్వపడేవారు' అంటు చిన్ననాటి ఫొటోను పంచుకున్నా. ఈ ఈవెంట్ కోసం ఒక అభిమాని సింగపూర్ నుంచి హైదరాబాద్ వచ్చారు. దీనిపై రాజమౌళి తనయుడు కార్తికేయ స్పందిస్తూ.. ఒక తెలుగోడు మాత్రమే గర్వంగా భావించే భావోద్వేగం ఇది. అభిమానానికి ఆకాశం కూడా హద్దుకాదు. అని పోస్ట్ పెట్టారు.

## 'రాజు వెడ్స్ రాంబాయి' ఆదరిస్తారనే నమ్మకం - సాయిలు కంపాట

అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాము సుబల్టర్న్ ఫిలిమ్స్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ సాయిలు కంపాటి.మాది వరంగల్ జిల్లా. చిన్నప్పటి నుంచే సినిమాల మీద ఆసక్తి ఉండేది. అప్పుడు 16 టీన్స్, సంపంగి ఇలాంటి మూవీస్ చూసి సినిమాల పట్ల ఆకర్షితుడిని అయ్యాను. బీటెక్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాల ప్రయత్నాలు చేసినా, నా మనసంతా సినిమాల వైపే ఉండేది. కొన్ని స్క్రిప్ట్ రెడీ చేసుకోవడం మొదలుపెట్టా. మొదట్లో కమర్షియల్ స్క్రిప్ట్స్ గురించి ఆలోచించినా, ఆ తర్వాత మనదైన నేటివిటీ, మన ఆత్మ ఆ మూవీలో కనిపించాలి అనిపించింది. ఆ తరహా స్క్రిప్ట్స్ రాయడం ప్రారంభించా. డైరెక్టర్స్ వేణు ఊడుగుల, శ్రీకాంత్ అడ్డాల గారి దగ్గర డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో వర్క్ చేశా. ఒకరోజు వేణు ఊడుగుల అన్నకు "రాజు వెడ్స్ రాంబాయి" కథ చెప్పాను. ఆయనకు బాగా నచ్చింది. ఆ తర్వాత అది చేశాక. సినిమా అవకాశం ఇచ్చారు.ఇది పరువు హత్యకు సంబంధించిన కథ కాదు. కానీ అలాంటిదే. రాజు తన ప్రేయసి రాంబాయిని పెళ్లి చేసుకున్నట్లే ఊహించుకుని రాజు వెడ్స్ రాంబాయి అని రాస్తుంటాడు. ఈ కథలో ప్రేమికులకు ఏం జరిగింది అనేది మాత్రం తెరపైనే చూడాలి. నేను చిన్నప్పుడు ఈ ఘటన గురించి విన్నాను. అప్పట్లో మా దగ్గర సొసైటీలో ఎవరికైనా ఏదైనా గొడవ జరిగితే అన్నలు వచ్చి కొట్టి, బెదిరించి ఆ ఇష్యూను సెటిల్ చేసేవాళ్లు. ఈ కథలో బాధిత కుటుంబం వాళ్లను కలిసి ఇలా సినిమా చేస్తున్నానని అడిగితే, సినిమా చేయి గానీ మా పేర్లు, ఫొటోస్ బయటకు రాకుండా చూడమని కోరారు. 2004లో ఈ ఘటన జరిగింది.



## 'జెట్లీ' టైటిల్ పోస్టర్ రిలీజ్

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. ఈరోజు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఇప్పటికే ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది.సత్య ఒక విమానం పైన కూర్చుని వుండగా "I am done with comedy" అనే లైన్ అభిమాను లకు నవ్విస్తుంది. ఇది రితేష్ రానా మార్క్



ఇంటర్టైన్మెంట్ ని సూచిస్తోంది.క్లాప్ ఎంటర్టైన్మెంట్ చిరంజీవి (చెర్రీ) , హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్న జెట్లీని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. భారీ బ్యానర్లు చేతులు కలపడంతో ఇది స్కై లెవెల్ ఎంటర్టైనర్ రాబోతుందనే విషయం స్పష్టమవుతోంది.మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా ఈ చిత్రంతో తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సత్యతో ఆమె జంటగా కనిపించనుంది. వెన్నెల కిషోర్, అజయ్ ఈ ప్రాజెక్ట్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. డైరెక్టర్ రితేష్ రాణా మత్తు వదలరా యూనివర్స్ అభిమానులకు సిగ్నేచర్ ఎక్స్పీరియన్స్ - క్లెవర్ రైటింగ్, యూనిక్ క్యారెక్టర్స్, అద్భుతమైన ఎంటర్టైన్మెంట్ తో రాబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్లో ప్రారంభం కానుంది

## 'ఇట్లు మీ ఎదవ' 21న రిలీజ్



త్రినాథ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్ఫుల్ ఎంటర్టైనర్ ఇట్లు మీ ఎదవ. సాహితీ అవాంచ హీరోయిన్ గా నటిస్తున్నారు. వెయ్యేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా ట్రైలర్ మంచి రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచాయి.నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. నైజాంలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుండగా, ఆంధ్ర, సీడెడ్ లో ప్రైమ్ షో ఎంటర్టైన్ మెంట్ రిలీజ్ చేయనుంది. ఈ రెండు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో సినిమా గ్రాండ్గా విడుదల కానుంది. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్ కీలక పాత్రలు పోషించారు. పట్నాయక్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రానికి జగదీష్ చీకటి డీవోపీ, ఎడిటర్ ఉద్ధవ్ .తారాగణం: త్రినాథ్ కఠారి, సాహితీ అవాంచ, తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, నవీన్ నేని, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్, చలాకీ చంటి, జబర్దస్త్ నూకరాజు, జెమినీ సురేష్, డీడీ శ్రీనివాస్, రామజగన్

16-11pg10exKM.qxd:16-11pg10exKM.qxd 1/1/02 8:15 AM Page 1



# కుమామోటో మాస్టర్స్: సెమీస్‌లో లక్ష్య ఓటమి

**న్యూఢిల్లీ:** కుమామోటో మాస్టర్స్ 2025, సెమీస్‌లో కెంటా నిషిమోటో చేతిలో భారత్ షట్లర్ లక్ష్య సేన్ ఓటమిపాలయ్యాడు. జపాన్‌లోని కుమామోటో నగరంలో శనివారం జరిగిన మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్య సేన్ సెమీఫైనల్స్ నుంచి నిష్క్రమించాడు. 77 నిమిషాల పాటు జరిగిన మూడు గేమ్‌ల మ్యాచ్‌లో అతను హోమ్ ఫేవరెట్ కెంటా నిషిమోటో చేతిలో 19-21, 21-14, 12-21 తేడాతో పరాజయం చెందాడు.



దీంతో ఈ సంవత్సరంలో తన రెండవ ఫైనల్‌కు చేరుకోలేకపోయాడు. ఇండోనేషియా ఓపెన్ ప్రిక్వార్టర్ ఫైనల్ తర్వాత నిషిమోటోపై సేన్ వరుసగా ఇది రెండో ఓటమి. ఇప్పుడు వారి హెడ్‌టుహెడ్ రికార్డును 3-3తో సమం చేసింది. ఈరోజు జరిగిన సెమీస్‌లో లక్ష్య తొలి గేమ్‌లో మంచి ఆరంభాన్ని పొందినా, నిషిమోటో అతనిపై కొంత ఒత్తిడి తెచ్చాడు. గట్టి పోటి ఉన్న మొదటి గేమ్‌లో 19-21తో ఓడిపోయాడు. అదేవిధంగా, నిషిమోటో రెండవ గేమ్‌లో మంచి ఆరంభాన్ని పొందాడు, కానీ ఈసారి దాన్ని గోల్‌గా మార్చలేక పోవడంతో 14 -21 తేడాతో ఓడిపోయాడు. ఇక చివరి గేమ్‌లో అనుభవజ్ఞుడైన జపనీస్ షట్లర్ ఆట అంతటా తన ఆధిక్యాన్ని కొనసాగించాడు. దీంతో టోర్నీని సులభంగా 21-12తో స్కోరు చేశాడు. ఫలితంగా మిగిలిన ఏకైక పోటీదారు లక్ష్య ఈ ఓటమితో కుమామోటో మాస్టర్స్‌లో సెమీఫైనల్ దశలో భారత్ ప్రచారం ముగిసినట్లయింది. ఈ ఫలితం ఈ సంవత్సరం వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో స్థానం కోసం లక్ష్య ప్రయత్నం కూడా దాదాపు ముగిసింది. అతను ప్రస్తుతం టూర్ ర్యాంకింగ్స్‌లో 13వ స్థానంలో ఉన్నాడు. ఈ సంవత్సరం వరల్డ్ టూర్ ఫైనల్స్, ఆస్ట్రేలియన్ ఓపెన్ వరకు అతనికి పోటీ మాత్రమే మిగిలి ఉంది, కానీ అందుబాటులో ఉన్న టాప్8 స్థానాల కోసం లక్ష్య ఇంకా చాలా తేడాతో వెనుకబడి ఉన్నాడు.

# తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 189 రన్స్‌కు ఆలౌట్

## 63 పరుగుల ఆధిక్యంలో దక్షిణాఫ్రికా

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో తొలి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 189 పరుగులకు టీమిండియా ఆలౌట్ అయింది. 30 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన దక్షిణాఫ్రికా రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి 35 ఓవర్లలో 7 వికెట్లకు 93 పరుగులు చేసింది. మొత్తంగా దక్షిణాఫ్రికా 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. క్రీజులో కెప్టెన్ టెంబా బవుమా(29 బ్యాటింగ్) ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. బవుమాతో పాటు టెయిలెండర్ కోర్బిన్ బోష్(1 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(4/29) నాలుగు వికెట్లు, కుల్దీప్ యాదవ్(2/12) రెండు వికెట్లు, అక్షర్ పటేల్‌కు ఓ వికెట్ దక్కింది. అంతకుముందు 37/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ 189 పరుగులకు ఆలౌటైంది. కేఎల్ రాహుల్(39), వాషింగ్టన్ సుందర్(29) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రిషభ్ పంత్(27), రవీంద్ర జడేజా(27) పర్వలేదనిపించారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్(3/35), సిమన్ హార్మర్(4/30) భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్, కోర్బిన్ బోష్ చెరో వికెట్ పడగొట్టారు. పిచ్ పూర్తిగా బౌలర్లకు సహకరించడంతో శనివారం ఒక్క రోజే 17 వికెట్లు నేలకూలాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకు ఆలౌటైంది. ఎయిడెన్ మార్క్‌రమ్(48 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 31), వియాన్ మల్డర్(51 బంతుల్లో 3 ఫోర్లతో 24), ర్యాన్ రికెల్టన్(22 బంతుల్లో 4 ఫోర్లతో 23), టోనీ డీ జోర్జి(55 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(5/27) ఐదు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించగా, మహమ్మద్ సిరాజ్(2/47), కుల్దీప్ యాదవ్(2/36) రెండేసి వికెట్లు పడగొట్టారు. అక్షర్ పటేల్‌కు ఒక వికెట్ దక్కింది.





ఆట

బిల్లీ జీన్ కింగ్ కప్ ప్లేఆఫ్స్‌లో

# స్లోవేనియా విక్టరీ

**న్యూఢిల్లీ:** బిల్లీ జీన్‌కింగ్‌కప్ 2025లో భారత్‌తో తలపడే ముందు ప్లేఆఫ్స్‌లో స్లోవేనియా 2-1 తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది. దీంతో స్లోవేనియాకు చెందిన తమరా జిడాన్సెక్ (ప్రపంచ నంబరు 162), కాజా జువాన్ (98) వరుసగా అరాంట్సారస్(139),సుజాన్ లామెన్స్ (87) లలో ఉన్నతర్యాంక్ పొందిన ప్రత్యర్థులను ఓడించడం ద్వారాస్థాయిని పెంచుకుంది. శనివారం జరిగిన డబుల్స్ లో,డచ్ ద్వయం లామెన్స్-డెమి షుర్స్ డాలియా జాకుపోవిక్-నికా రాడిసిక్‌పై జోడీపై విజయం సాధించింది. 2021 ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనలిస్ట్ తమరా, సౌత్ పా అరాంటెక్సాపై షార్ట్‌వర్క్ చేసి, ప్రతిభను ప్రదర్శించింది. మొదటి సెట్‌లో షార్ట్ బాల్స్‌పై విజృంభించింది. 34 ఏళ్ల అరాంటెక్సా రెండవ సెట్‌లో ఫ్లాట్ గ్రౌండ్ స్ట్రోక్‌లను కొట్టి టైబ్రేక్ వచ్చింది. ఓవర్‌హెడ్ ఫోర్‌హ్యాండ్‌ను కొట్టడంలో నిష్ణాతురాలు తమరా అప్రోచ్ షాట్ కార్నర్‌ల నేపథ్యంలో నెట్‌లోకి దూసుకెళ్లి పాయింట్లను అధికమించేందుకు వీలు కల్పించింది. ఇక గ్రూప్‌లోని ఇద్దరు ఆటగాళ్లలో సుజాన్ శక్తివంతమైన ఫోర్‌హ్యాండ్‌లను కొట్టగా, కాజా 2-5 తేడాతో ఉన్న ప్రతికూలతను అధిగమించి మొదటి సెట్‌ను 76(7)తో గెలుచుకున్నాడు. ఆతర్వాత సుజాన్ ప్రత్యర్థిని ఓడించి, కీలకమైన సమయాల్లో సర్వీస్‌ను నిలబెట్టుకుని రెండవ సెట్‌ను ముగించాడు. ఇక ఆతిథ్య భారత్ ఫేవరెట్ స్లోవేనియాతో తలపడుతుంది. స్లోవేనియా భారత్‌ను ఓడిస్తే, మాజీ జట్టు ఈ మూడు జట్ల గ్రూప్‌లో తొలి విజేతగా నిలుస్తుంది.

# ఐపిఎల్ ట్రేడ్ విండో: 8 మంది ప్లేయర్లు ఫిక్స్

## సంజూ నుంచి అర్జున్ వరకు డీల్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026కు సంబంధించి వచ్చే నెలలో జరగనున్న మినీ వేలానికి ముందు ప్లేయర్ల ట్రేడింగ్ విండో ముగిసింది. ఈ పద్ధతి ద్వారా మొత్తం 8 మంది ఆటగాళ్లను వివిధ ఫ్రాంఛైజీలు పరస్పరం మార్పిడి చేసుకున్నారు. సీనియర్ ఆల్ రౌండర్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ రవీంద్ర జడేజా రాబోయే ఐపీఎల్ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడు. చెన్నై తరపున 12 సీజన్లు ఆడిన జడేజా 250 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. ఐపీఎల్ సీనియర్ ఆటగాళ్లలో ఒకడుగా ఉన్న జడేజా వాణిజ్య ఒప్పందంలో భాగంగా అతని లీగ్ ఫీజును రూ.18 కోట్ల నుండి రూ.14 కోట్లకు సవరించారు. రాజస్థాన్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ సామ్సన్ ప్రస్తుత లీగ్ ఫీజు రూ.18 కోట్లతో చెన్నై తరపున ప్రాతినిధ్యం వహిస్తాడు.

లీగ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లలో ఒకరైన సామ్సన్ 177 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. సంజూ ఐపీఎల్ కెరీర్‌లో ఇప్పటి వరకు ఢిల్లీ, రాజస్థాన్ తరుపున ఆడాడు. సీఎస్‌కే అతడికి మూడో ఫ్రాంఛైజీ అవుతుంది. ఇక ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ సామ్ కర్రాన్ చెన్నై నుండి రాజస్థాన్‌కు మారాడు. అతని ప్రస్తుత లీగ్ ఫీజు రూ.2.4 కోట్ల మొత్తాన్నే అందుకోనున్నాడు. 27 ఏళ్ల ఈ ఆటగాడు ఇప్పటి వరకు 64 ఐపీఎల్ మ్యాచ్‌లు పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరుపున ఆడాడు. రాజస్థాన్ అతడికి మూడో ఫ్రాంఛైజీ కానుంది. కాగా భారత్ వెటరన్ పేసర్ మహ్మద్ షమీ సన్‌రైజర్స్ హైదరాబాద్ నుంచి లక్నో కు మారాడు. ప్రస్తుత ఫీజు రూ.10 కోట్ల మొత్తాన్నే అతడు ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ జీతంగా అందుకోనున్నాడు.

2013లో ఐపీఎల్ లో అరంగ్రేటం చేసిన షమీ ఇప్పటి వరకు 119 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. లెగ్ స్పిన్నర్ అయిన మయాంక్ మార్కండే కోల్‌కతా నుంచి తన పాత ఫ్రాంఛైజీ అయిన ముంబైకు తిరిగి వచ్చాడు. తన ప్రస్తుత ఫీజు రూ.30లక్షలతోనే అతడు ముంబైలో చేరాడు. మార్కండే తన ఐపీఎల్ కెరీర్‌ను ముంబైతోనే ప్రారంభించాడు. ఆ తరువాత అతడు రాజస్థాన్, సన్‌రైజర్స్ హైదరాబాద్, కేకేఆర్ తరుపున తరుపున ఆడాడు. అలాగే గత కొన్నాళ్లుగా ముంబైలో భాగమైన అర్జున్ టెండూల్కర్ లక్నోకు మారాడు. అతడి ప్రస్తుత ఫీజు రూ.30లక్షలతోనే అతడు లక్నోలో చేరాడు. రాజస్థాన్ ట్రేడ్ ద్వారా నితీష్ రాణా ఢిల్లీ క్యాపిటల్స్‌కు మారాడు. అతడు ప్రస్తుత ఫీజు రూ.4.2 కోట్లతోనే ఢిల్లీకి వెళ్లాడు. ఐపీఎల్‌లో అతడు 100కు పైగా మ్యాచ్‌లు ఆడాడు.

ఢిల్లీ నుండి విజయవంతమైన ట్రేడ్ తర్వాత ఆల్ రౌండర్ డోనోవన్ ఫెరీరా తన మొదటి ఫ్రాంఛైజీ రాజస్థాన్‌కి తిరిగి వచ్చాడు. బదిలీ ఒప్పందం ప్రకారం అతని ఫీజును రూ.75 లక్షల నుండి రూ.1 కోటికి పెంచారు.

# శ్రీలంకపై పాకిస్థాన్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** వైట్‌బాల్ క్రికెట్‌లో పాకిస్తాన్ తమ జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో 8 వికెట్లు తేడాతో పాకిస్తాన్ ఘన విజయం సాధించింది. తీంతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలిఉండగానే 2-0 తేడాతో పాక్ సేన సొంతం చేసుకుంది.

ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 288 పరుగులు చేసింది. లంక ఇన్నింగ్స్‌లో జనిత్ లియానగే (54) టాప్ స్కోరర్‌గా నిలవగా, కమిందు మెండిస్ (44), హసరంగా (37 నాటౌట్), సమరవిక్రమ (42) రాణించారు. పాకిస్తాన్ బౌలర్లలో అబ్రార్ అహ్మద్, హారిస్ రవూఫ్ తలా మూడేసి వికెట్లు పడకొట్టారు. అనంతరం 289 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 48.2 ఓవర్లలో ఛేదించింది. పాక్ స్టార్ ప్లేయర్ ఆజం అజేయ సెంచరీతో చెలరేగాడు. సుమారు రెండున్నరేళ్ల తర్వాత బాబర్ అంతర్జాతీయ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఈ మాజీ కెప్టెన్ 119 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో 102 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

పాక్ బ్యాటర్లలో ఓపెనర్ ఫఖర్ జమాన్ (78), మహ్మద్ రిజ్వాన్ (51 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. బాబర్ అజం, మహ్మద్ రిజ్వాన్‌లు మూడో వికెట్‌కు 103 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. లంక బౌలర్లలో చమీరా ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు.

# వాణిజ్యం

## టిమ్‌కూక్ వారసుడిపై అంచనాల జోరు!


**కాలిఫోర్నియా, నవంబరు 15:** ప్రపంచంలోనే అత్యంత పెద్దదయిన మొబైల్ తయారీ సంస్థ యాపిల్ సిఇఒ టిమ్‌కూక్ 65 ఏళ్లు పూర్తిచేసుకోవడంతో ఆయన సిఇఒ బాధ్యతలనుంచి వైదొలుగుతారన్న ప్రచారం జోరందుకుంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా సీఈవో రేసులో సంస్థలో



పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జాన్ ప్రస్తుతం యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టిమ్ కుక్ తర్వాత ఆ అత్యున్నత పదవిని చేపట్టబోయే వ్యక్తి జాన్ టర్నస్‌గా ప్రచారం జరుగుతోంది. జాన్ దాదాపు 24 సంవత్సరాలుగా యాపిల్‌లో ఉంటూ కీలక పదవులను చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. యాపిల్ సీఈవోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిక్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే. 2011లో టిమ్ కుక్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేశారు. ఆయన నాయకత్వంలో కంపెనీ తన ఉత్పత్తి శ్రేణిని భారీగా విస్తరించింది. టిమ్ కుక్ యాపిల్ ఆపరేషనల్ మాస్టర్ మైండ్ అయితే జాన్ టర్నస్ హార్డ్‌వేర్ ఆర్కిటెక్ట్. టర్నస్ 2001 లో యాపిల్‌లో చేరారు. ఆయనకు టిమ్ కుక్ దగ్గర మంచి పేరు ఉంది. అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశం గురించి టిమ్ కుక్ ఇప్పటివరకు ఎలాంటి బహిరంగప్రకటన చేయలేదు.

## 2043నాటికి 20వేల కొత్త విమానాలు

### భారత్, చైనాల్లోనే పెరుగుతున్న విమానయాన రంగం!



**న్యూఢిల్లీ, నవంబరు 15:** విమానయాన రంగంలో ఆసియాపసిఫిక్‌ప్రాంతం ప్రపంచంలోనే అతిపెద్ద ఏవియేషన్‌మార్కెట్‌గా నిలుస్తుందని, రానున్న రెండు దశాబ్దాల్లో ఇదే నమోదవుతుందని ప్రముఖ విమాన తయారీ సంస్థ ఎయిర్‌బస్ అంచనావేసింది. 2043 నాటికి 19,560 కొత్త విమానాలు అవసరం అవుతాయని అంచనావేసింది. ఆర్థిక వృద్ధి, పట్టణీకరణ పెరగడం, ఎయిర్‌ట్రావెల్‌పట్ల ఆసక్తిపెరగడంతో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో విమానయాన రంగానికిమంచి భవిష్యత్తు ఉంటుందని అంచనావేసింది. అత్యధికంగా భారత్,చైనాలనుంచే ఈ వృద్ధినమోదుకాగలదని కూడా స్పష్టంచేసింది. భారత్‌లో దేశీయ ఎయిర్‌ట్రాఫిక్ శరవేగంగాపెరుగుతోంది. ప్రాంతీయ కనెక్టివిటీ పెరగడం కూడా ఇందుకు కారణం. వచ్చే 20 ఏళ్లకు భారత్‌కు 2200 కొత్త విమానాలు అవసరం అవుతాయని స్వల్పదూరం రూట్లలో సింగిల్ ఐసిల్ జెట్‌లు కూడా ఉంటాయని వెల్లడించింది. చైనా ఇప్పటికే ప్రపంచ వైమానికరంగ మార్కెట్‌లో అతిపెద్ద మార్కెట్ అన్నది తేలింది. నేషనల్ ఏవియేషన్‌నెట్‌వర్క్‌లో ద్వితీయ శ్రేణి నగరాలకు చైనా విస్తరిస్తోంది. సింగిల్ ఐసిల్, వైడ్‌బాడీ విమానాలు కూడా ఎక్కువ అవసరం అవుతాయి. పాతవాటిస్థానంలో కొత్తవాటిని చేర్చుకుంటుందని ఎయిర్‌బస్ అంచనావేసింది. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో నిర్వహణ,శిక్షణ, డిజిటల్ ఆపరేషన్లపరంగా శరవేగంగా పెరుగుతుందని వెల్లడించింది. ఈ మార్కెట్ 2043 నాటికి రెట్టింపుస్థాయిలో వృదిధచెందుతుందని తెలిపింది. అయితే మౌలికవనరుల కల్పనపరంగా ఈ రెండుదేశాలకు కొన్ని కొత్తసవాళ్లు ఎదురుకావచ్చని కూడా వెల్లడించింది.

## ఉద్యోగులకు ఇన్ఫోసిస్ బోనస్!





**బెంగళూరు, నవంబరు 15:** ఐటి దిగ్గజకంపెనీ ఇన్ఫోసిస్ ఉద్యోగులకు పనితీరు ఆధారిత బోనస్‌ను ప్రకటించింది. వివిధ కేటగిరీల్లో ఉన్న ఉద్యోగులకు వారి జీతాలు ఆధారంగా పనితీరును బట్టి బోనస్‌ను ప్రకటించింది. 75 శాతంమంది ఉద్యోగులు బోనస్‌కు అర్హత సాధించినట్లు కంపెనీ ప్రకటించింది. కీలక పోస్టుల్లో ఉన్నవారు, మధ్యస్థాయి ఉద్యోగులు చెల్లింపుల్లో కొంత తగ్గినట్లుగుర్తించారు. ఏప్రిల్ జూన్ సైకిల్‌తోపోలిస్తే సెప్టెంబరులో తగ్గిందన్న ఆందోలన ఉంది. మొత్తంగా కంపెనీ బోనస్ సగటున 80శాతంవరకూ ఉంది. ఔట్‌స్టాండింగ్ కేటగిరీవారికి 83శాతం లభించింది. 78.5శాతం కమెండబుల్ పనితీరుచూపినవారికి, 75శాతం అంచనాలు చేరుకున్నవారికి బోనస్ లభించింది. బోనస్ శాతం దిగువస్థాయి ఉద్యోగులవరకూ క్రమేపీ తగ్గుతూ వచ్చింది. మొత్తంగా అర్హత పొందిన ఉద్యోగులకు 70.5శాతంనుంచి 83శాతం వరకూ బోనస్ లభించింది. తమకు లభించిన బోనస్ గత త్రైమాసికం కంటే 5నుంచి 7శాతం తక్కువ ఉందని వెల్లడించారు. 4,5,6 లెవల్ ఉదోనయగులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, టెక్నికల్ లీడ్స్, సీనియర్‌మేనేజర్లు వంటి వాఉన్నారు.

## కొత్తసంస్థల్లో బెర్క్‌షైర్ హాత్‌వే పెట్టుబడులు!




**న్యూయార్కు, నవంబరు 15:** స్టాక్ గురు 95ఏళ్ల బెర్క్‌షైర్ హాత్‌వే సిఇఒ వారెన్ బఫెట్ సిఇఒ పదవినుంచి ఈ ఏడాది చివరిలో వైదొలగాలని నిర్ణయించుకన్నారు. ఈ లోపు ఆయన తన సంపదలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 382 బిలియన్ డాలర్లవరకూ ఉన్న నగదు నిల్వలను కొత్త విభాగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఒక్సిడెంటల్‌పెట్రోలియమ్ పెట్రోకెమికల్ యూనిట్‌లో 9.7 బిలియన్ డాలర్లు, యునైటెడ్ హెల్త్‌గ్రూప్‌లో 1.6 బిలియన్ డాలర్ల వాటాను కొనుగోలుకు నిర్ణయించారు. అలాగే తమ పెట్టుబడులను క్రమబద్ధీకరించేక్రమంలో కొన్ని సంస్థల్లో పెట్టుబడులు కుదించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికాలో 37.2 మిలియన్ షేర్లను విక్రయిస్తున్నారు. బ్యాంకులో 7.7శాతం వాటా ఉంది. అలాగే యుఎస్ హోం బిల్డర్ డి.ఆర్ హోర్టన్‌నుంచి పూర్తిగా వైదొలిగింది. యాపిల్‌లో కూడా తన వాటా పరిస్థితిని సమీక్షిస్తోంది. కంపెనీ 280 మిలియన్ వాటాలను 238.2 మిలియన్ వాటాలకు కుదించింది. ఒకప్పుడు అత్యధికంగా ఉనన యాపిల్‌లోని వాటాలను 90 కోట్లవరకూ విక్రయించింది. ఇప్పటికీ బెర్క్‌షైర్ కంపెనీకి యాపిల్‌లో అతిపెద్ద వాటాగా ఉంది. 60.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అలాగే కంపెనీ గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్‌లో కూడా పెట్టుబడులు పెట్టింది. యాపిల్, బ్యాంక్ ఆఫ్ అమెరికాల్లో కుదించిన తర్వాత ఇపుడు ఆల్ఫాబెట్‌వైపు బెర్క్‌షైర్ దృష్టిపెట్టింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.





# భారత్ టెక్ రాజధానిగా ఏపీ

**ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయడమే మా లక్ష్యం -ఆర్‌టిఐహెచ్‌పై సమ్మిట్‌లో మంత్రి నారా లోకేష్ -నారా లోకేష్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూ**







(ప్రభాతవార్త -విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉంది. అభివృద్ధి, పరిపాలన, భాగస్వామ్యాన్ని నేడు ఇన్నోవేషన్ నిర్ణయిస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 'ఆర్ టిఐహెచ్ - వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్- ఇన్నోవేషన్, ఇంక్లూజన్ అండ్ ఇంపాక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లోకేష్ మాట్లాడుతూ కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలన్నది మా విజన్. దీనిని కొంతమందికి మాత్రమే దక్కే హక్కుగా కాకుండా ఆచరణీయ మార్గంగా చూడాల్సి ఉంది. 2029నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నొవేషన్ ఆధారిత రాష్ట్రంగా మార్చాలని మేము కోరుకుంటున్నాం. ఈ రంగంలో 20వేలకు పైగా స్టార్టప్ లు, లక్ష ఉద్యోగాలు, 10 ప్రధాన రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయడం మా లక్ష్యం. ఇది కేవలం స్టార్టప్ ల సంఖ్య గురించి మాత్రమే కాదు. విద్యార్థులు, ఎంఎస్ఎంఇలు, భారీ పరిశ్రమలు, ప్రభుత్వంతో సహా అందరిలోనూ ఇన్నోవేషన్ మైండ్ సెట్ కల్పించే మా ప్రధాన ధ్యేయం.

### మీ కలలు నిజం కావాలంటే ముందు కలలు కనాలి

మీ కలలు నిజం కావాలంటే ముందు కలలు కనాలని ఏపీజే అబ్దుల్ కలాం గారు చెప్పారు. 90వ దశకంలో చంద్రబాబునాయుడు గారు కూడా ఇంటికో ప్రొఫెషనల్ గురించి మాట్లాడారు. ఈ రోజు కుటుంబానికో పారిశ్రామికవేత్త గురించి మాట్లాడుతున్నారు. ప్రతిభను గ్రామస్థాయిలోనే గుర్తించి వారి ఆలోచనను పెంచడంతో పాటు వాటిని అమలుపరిచే విధంగా కృషిచేయడం 10వ పేజీలో

# విశాఖ సాగర తీరాన
# పెట్టుబడుల సునామీ



**సమ్మిట్‌ను సూపర్ హిట్ చేసిన పారిశ్రామిక వేత్తలు -ఫలించిన చంద్రబాబు, లోకేష్ కృషి -3 రోజుల్లో రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు.. 16,13,188 ఉద్యోగాలు... 613 ఎంఓయూలు**






విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త:

విశాఖ సాగర తీరానికి పెట్టుబడుల సునామీ వచ్చింది. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల సంఖ్యలో ఎంఓయూలు కుదిరాయి... లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... అదే స్థాయిలో ఉద్యోగాల కల్పనపై కంపెనీల నుంచి హామీలు వచ్చాయి. రెండు రోజుల పాటు జరిగే 30వ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకోవాలని భావిస్తే... పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో మూజు రోజుల పాటు ఎంఓయూలు కుదుర్చుకోక తప్పని సరైంది ప్రభుత్వానికి. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు కాగా వీటి ద్వారా 16,31,188 ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. వాస్తవానికి భాగస్వామ్య సదస్సులో భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. రెండు రోజుల్లో సుమారుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తే... పారిశ్రామిక తగ్గేదెలే అన్నట్టుగా విశాఖ నగరానికి పోటెత్తారు. ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరింది. దీంతో ప్రభుత్వ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

### అంచనాలకు మించి 30 శాతానికి మించి అదనంగా పెట్టుబడులు

కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే చంద్రబాబు నేతృత్వంలోని సర్కార్... పారిశ్రామికాభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ప్రతి 15 రోజుల కోసారి కెబినెట్ సమావేశాలు పెట్టుకున్న 10వ పేజీలో

## కృత్రిమమేథను అనుసరించడం కాదు..
# మనమే ముందుండి నడిపిద్దాం!




(ప్రభాతవార్త -విశాఖపట్నం)

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇకపై భవిష్యత్ సాంకేతికత కాదు... అది ఇప్పుడు ఇక్కడే ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ -ఉద్యోగాల భవిష్యత్తు-సవాలును అవకాశంగా మార్చుకోవడం (ఎఐ అండ్ ది ఫ్యూచర్ అఫ్ జాబ్స్ టర్నింగ్ డిసరప్షన్ ఇంటో అపోర్ట్యూనిటీ) అనే అంశంపై సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ప్రాంగణంలో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పారిశ్రామిక విప్లవం వచ్చిన ప్రతిసారి ఉద్యోగాలు పెరుగుతాయి. ఏఐ ఇప్పుడు పరిశ్రమల పనితీరును సమూలంగా మార్చేస్తోంది, 10వ పేజీలో

**రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్‌తో భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకుందాం.. మార్పును అడ్డుకోవడం కాదు... దాని రూపకల్పనలో భాగస్వాములం అవుదాం..ఏఐ అవకాశాలపై సదస్సులో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్**

# సిలికాన్ జెన్ చైర్మన్ చిదంబరంతో మంత్రి నారా లోకేష్ భేటీ

**ఎపిలో సెమి కండక్టర్స్, చిప్ డిజైనింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి**

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ అండ్ తయారీ (ఈఎస్‌డిఎం)- సెమీ కండక్టర్స్‌లో పేరెన్నిగన్న సిలికాన్ జెన్ సంస్థ చైర్మన్ చీదా చిదంబరంతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎపిలో కో-లొకేటెడ్ ఓశాట్‌తో సెమీ కండక్టర్స్ ఫ్యాబ్రికేషన్ (ఫ్యాబ్), చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎపి ఐటి, సెమీ కండక్టర్స్ పాలసీ 2.0లో దేశంలోనే అత్యుత్తమ ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. సంస్థ చైర్మన్ చీదా చిదంబరం మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్-ఇన్-ప్యాకేజ్ (సిప్) సొల్యూషన్స్ కోసం అధునాతన 10వ పేజీలో




## విశాఖలో అక్రమంగా గోమాంసం నిల్వ

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ -విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చిని ఆరా తీసిన వైనం -గోమాంసం అక్రమ రవాణా ముఠాల మూలాలు గుర్తించంచాలని ఆదేశాలు -గోమాంసం అక్రమ నిల్వల వెనుక ఎవరున్నా వదలకూడదని దిశానిర్దేశం**




## ఇంధన రంగంలో సైబర్ రక్షణ అత్యవసరం

**ఏఐ ద్వారా విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలు తగ్గించే చర్యలు -ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ వ్యవస్థలను తీర్చిదిద్దుతాం -సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటుపై ఎంఓయూ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు -ఇంధన భద్రత, టెక్నాలజీ వినియోగం కోసం సీఈ సీ ఆర్ సీ ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం -తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తే లక్ష్యంగా పని చేస్తున్నాం: మంత్రి నారా లోకేష్**

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

ఇంధన భద్రత కోసం మెరుగైన రక్షణ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదే సమయంలో టెక్నాలజీని వినియోగించి... ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ 10వ పేజీలో

## నర్సీపట్నంలో 'సే నో టు డ్రగ్స్'




### ఉపమాక వెంకటేశ్వర స్వామి సన్నిధిలో
## హెటిరో చైర్మన్ 'బండి పార్థసారధి రెడ్డి'




### గాజువాకలో పద్మం సిల్వర్ జ్యూయలరీ
## ప్రముఖ సినీ తార నిధి అగర్వాల్‌చే ఘనంగా ప్రారంభం



## భారత్ టెక్ రాజధానిగా ఏపీ

7వ పేజీ తరువాయి ..

జరుగుతుంది. పెద్ద కంపెనీలు ఎప్పుడూ పెద్ద పెద్ద కార్యాలయాల్లో ఉద్భవించలేదు. సమాజంలోని సమస్యల నుంచి ఉద్భవించాయి. ఇక్కడ కూడా అలాంటి ఎంతోమంది ఉన్నారు. మాకు కావాల్సింది కూడా అదే. ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాడం, యువ వ్యాపారవేత్తలను నడిపించడం, వారికి శిక్షణ ఇవ్వడం, తగిన వేదిక కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. మా దార్శనికతకు కార్యరూపం ఇచ్చే సం స్థగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తుంది. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, పెట్టుబడి దారులు ఆవిష్కర్తలను కలిపే ఒక వేదిక ఇది. వీటిద్వారా డీసెంట్రలైజ్డ్ ఇన్నోవేషన్ ను ప్రోత్సహిస్తాం. ప్రతి హబ్ అండ్ స్పోక్ కేంద్రాలు కార్పోరేట్, అకడమిక్ పార్టనర్ల ఆధ్వర్యంలో ఉంటాయి. దీనివల్ల ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యంతో బలమైన ఇన్నోవేషన్ నెట్వర్క్ రూపుదిద్దుకుంటుంది. ఆర్ టిజిహెచ్ ద్వారా మన దగ్గర ప్రస్తుతం పూర్తిస్థాయిలో స్టార్టప్ లైఫ్‌సైకిల్ ఉంది. ఐడియా డిస్కవరీ, ఫ్యూచర్ ఫౌండర్స్, కేటలిస్టు, వెలాసిటీ ల్యాబ్స్ ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడమే మా లక్ష్యం. ఏపిఐసి, ఎంఐఎస్ఈ ద్వారా ప్రోటోటైపింగ్, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ యూనిట్ల ద్వారా ఇంక్యూబేషన్ చేపడతాం.

### ఆంధ్రప్రదేశ్‌ను భారత్ కు టెక్ రాజధానిగా మారుస్తాం

మేం పరిపాలనలో కొత్తదనాన్ని నేరుగా ప్రవేశపెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను భారత్‌కు టెక్ రాజధానిగా మారుస్తాం. కోఇన్నోవేటర్స్, స్టార్టప్‌లకు ప్రభుత్వం తొలి కస్టమర్‌గా ఉంటుంది. ఆర్ టిజిహెచ్ గవర్నమెంట్ టెక్ ద్వారా వాస్తవిక సమస్యలను గుర్తించి వెనువెంటనే పరిష్కరిస్తాం. హ్యాకథాన్‌లు నిర్వహించి స్టార్టప్‌లు అమలు, స్కేల్ చేయగలిగే సొల్యూషన్‌లు అందిస్తాం. ఇది కొత్త మోడల్ ప్రజా సమస్యల ఆధారంగా పరిష్కారాలకు ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహిస్తాం. ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలో గుర్తింపు పొందాలన్నదే మా లక్ష్యం. ముఖ్యంగా ఇక్కడ ప్రారంభించి ప్రపంచాన్ని గెలవా లనుకునే మహోన్నత లక్ష్యం కలిగిన కొత్తతరం ఎంటర్ ప్రెన్యూర్స్ కోసమే ఈ ప్రయత్నం. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్ అన్నది కేవలం నినాదం కాదు... ఇది కొత్త అభివృద్ధి నమూనా. దీన్ని సాధించేందుకు, ఏపిఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ 2024ను ప్రవేశపెట్టాం. విద్యార్థి దశ నుంచి వ్యాపారవేత్తగా ఎదిగేందుకు ఇందులో స్పష్టమైన మార్గాలు ఉన్నాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### నారా లోకేష్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూ

మంత్రి నారా లోకేష్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకోవడం జరిగింది. ఏపీ వాగ, స్టార్టప్ యూఏఈ, క్వాంటమ్ ఏఐ, ఏఐఎం/ఏఐజి, స్టార్టప్ రన్ వే, ఆర్ఆర్ పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. ఆర్ఆర్ పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.10వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ కార్యక్రమంలో ఆర్ టిఐహెచ్ సిఇఓ పి.ధాత్రి రెడ్డి, టాటా ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి అరోరా, బ్లాక్ బక్ కో ఫౌండర్ రాజేష్ యాబాజీ, ఎండియా పార్టనర్స్ ఎండి సతీష్ ఆంధ్ర, ప్రొఫెసర్ రమేష్ లోకనాథన్, గ్లోబల్ అలయెన్స్ ఫర్ మాస్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్, కో ఫౌండర్ మదన్ పాడకి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సాగర తీరాన..

7వ పేజీ తరువాయి ..

తరహాలో ఎస్ఐపీబీ సమావేశాలు పెట్టుకుంది. వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సు నాటికే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏపీపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని ప్రభుత్వం వివిధ సందర్భాల్లో చెబుతూనే ఉంది. దీన్ని మరింతగా కొనసాగించాలని... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశాఖ తీరాన భాగస్వామ్య సదస్సును చేపట్టాలని ప్లాన్ చేసింది. దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించారు. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. దీంతో భాగస్వామ్య సదస్సు నిర్వహించిన రెండు రోజుల్లో భారీగా పెట్టుబడులు వచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం కూడా అంచనాతో ఉంది. అయితే మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలను 100 శాతం చేరుకోవడంతోపాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయింది.

### ముఖ్యమంత్రి సమక్షంలోనే సగానికి పైగా పెట్టుబడులకు ఒప్పందాలు

మూడు రోజుల పాటు జరిగిన ఒప్పందాల్లో మొత్తంగా రూ. 13,25,716 కోట్ల ఒప్పందాలు జరిగితే... అందులో సగానికి పైగా ఒప్పందాలను ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగాయి. మూడు రోజుల పాటు చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ.7,63,210 పెట్టుబడులు. 123 ఎంఓయూల ద్వారా ఈ పెట్టుబడులు వచ్చాయి. మూడు రోజుల పాటు జరిగిన ఎంఓయూల మేళాలో తొలి రోజున రూ. 3,65,304 కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. రెండో రోజున రూ. 3,49,476 కోట్లు... ఇక చివరి రోజున రూ.48,430 కోట్ల మేర ఎంఓయూలు కుదిరాయి. ఇక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖలకు చెందిన మంత్రులు భారీ ఎత్తునే పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మొత్తంగా మంత్రులందరూ కలిసి 490 ఎంఓయూల ద్వారా రూ.5,62,506 కోట్లమేర పెట్టుబడులు కుదుర్చుకున్నారు.

### 12 రంగాలు... రూ. 13 లక్షల కోట్లు

మూడు రోజుల పెట్టుబడులపై జరిగిన వరుస సమావేశాలు.. భేటీల్లో అటు ముఖ్యమంత్రి.. ఇటు మంత్రులంతా కలిసి చేసుకున్న ఒప్పందాల ద్వారా 12 రంగాలకు పెట్టుబడులు వచ్చాయి. పెట్టుబడుల్లో టాప్-3లో ఇంధన రంగం, పరిశ్రమలు, మౌళిక వసతుల రంగాలు నిలిచాయి. మొత్తంగా రూ. 13.25 లక్షల కోట్ల మేర పెట్టుబడుల్లో అధిక భాగం ఇంధన రంగానికి వచ్చాయి. ఈ రంగంలో రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ తర్వాత పరిశ్రమల రంగానికి రూ. 2,80,384 కోట్లు, మౌళిక వసతుల రంగానికి రూ. 2,01,758 కోట్లు వచ్చాయి. ఇక ఉద్యోగాల కల్పనకు సంబంధించి టాప్-3లో పరిశ్రమలు, మౌళిక వసతులు. ఐటీఈ అండ్ సీ రంగాలున్నాయి.

### రంగాల వారీగా మూడు రోజుల పెట్టుబడులు వివరాలిలా ఉన్నాయి

విద్యుత్ రంగం-రూ.5,33,351 కోట్ల పెట్టుబడులు - 2,66,722 మందికి ఉద్యోగాలు -పరిశ్రమలు - రూ.2,80,384 కోట్ల పెట్టుబడులు -5,19,083 మందికి ఉద్యోగాలు-మౌళిక వసతులు-రూ. 2,01,758 కోట్ల పెట్టుబడులు -3,06,649 మందికి ఉద్యోగాలు -ఐటీఈ అండ్ సీ-రూ.1,59,467 కోట్ల పెట్టుబడులు -2,96,315 మందికి ఉద్యోగాలు -ఏపీ సీఆర్డీఏ -రూ.48,711 కోట్ల పెట్టుబడులు- 41,625 మందికి ఉద్యోగాలు-టూరిజం-రూ.21,036 కోట్ల పెట్టుబడులు -1,05,804 మందికి ఉద్యోగాలు -ఫుడ్ ప్రాసెసింగ్-రూ.13,008 కోట్ల పెట్టుబడులు -47,390 మందికి ఉద్యోగాలు -పట్టణాభివృద్ధి- రూ.4,944 కోట్ల పెట్టు బడులు-12,150 మందికి ఉద్యోగాలు -టెక్స్ టైల్స్-రూ.4,490 కోట్ల పెట్టుబడులు-8,450 మందికి ఉద్యోగాలు-వైద్యారోగం-4,208 కోట్ల పెట్టుబడులు-24000 మందికి ఉద్యోగాలు-విద్యారంగం-రూ. 4,359 కోట్ల పెట్టుబడులు-3,000 మందికి ఉద్యోగాలు-ఇతర శాఖలు-రూ.50,000 కోట్ల పెట్టుబడులు

## గాజువాకలో పద్మం సిల్వర్ జ్యూయలరీ

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, ఒడిశాలలో పలు ప్రదేశాలలో తమ శాఖలు నిర్వహిస్తున్న పద్మం సిల్వర్ జ్యూవలరీ తమ మరో శాఖను గాజువాకలోని సీఎమ్మార్ సెంట్రల్ మాల్‌లో శనివారం ప్రముఖ సినీ తార నిధి అగర్వాల్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధి అగర్వాల్ మాట్లాడుతూ పద్మం సిల్వర్ జ్యువలరీ మరో శాఖను, గాజువాకలో తాను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్టోర్ లో ఉన్న అన్ని రకాల ఆభరణాలను పరిశీలించి.. తమకు చాలా నచ్చాయన్నారు. ప్రారంభోత్సవ సందర్భంగా స్టోర్ వారు అద్భుతమైన ఆఫర్లుగా ఒక లక్ష రూపాయల కొనుగోలు పై యాభై వేల రూపాయల సిల్వర్ నగలు ఉచితంగాను, యాభై వేల రూపాయల కొనుగోలు పై ఇరవై ఐదు వేల రూపాయల సిల్వర్ నగలు ఉచితంగా, ఇరవై ఐదు వేల రూపాయల కొనుగోలుపై పన్నెండు వేల ఐదు వందల సిల్వర్ నగలు ఉచితంగా అందించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇప్పుడు సిల్వర్ జ్యూవలరీ చాలా మంది కొనుగోలు చేస్తున్నారని. తనకు కూడా సిల్వర్ జ్యూవలరీలో టెంపుల్ జ్యూవలరీ అంటే ఎంతో ఇష్టమని, కొనుగోలు చేసానని తెలియచేసారు. సీఎమ్మార్ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకట రమణ మాట్లాడుతూ, సిల్వర్ జ్యువలరీకి కూడా చాలా డిమాండ్ పెరిగిందని, పద్మం సిల్వర్ జ్యువలరీలో సీజెడ్ జ్యువలరీ, టెంపుల్ జ్యువలరీ, యాంటిక్ జ్యువలరీ, విక్టోరియా కలెక్షన్, కుందన్ కలెక్షన్, మోజో నైట్ కలెక్షన్ వంటి విభిన్న ఆభరణాలతో పాటు, అద్భుతమైన ఆఫర్లు ఉన్నాయని తెలియచేసారు.

## సిలికాన్ జెన్ చైర్మన్ చిదంబరంతో..

7వ పేజీ తరువాయి ..

3డి వేఫర్ స్టాకింగ్ (వేఫర్-ఆన్-వేఫర్, డై-ఆన్-వేఫర్)పై తాము దృష్టి సారించినట్లు చెప్పారు. ఎఐ జిపియూలు, సీపియూలు, హై-బ్యాండ్‌విడ్త్ మెమరీ, పవర్ మేనేజ్‌మెంట్ ఐసిలు తయారీపై తమకు ఆసక్తి ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై తమ సంస్థలో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఏపీలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత

### అమరావతిలో ఎఐఎఫ్ఎఫ్ ఫుట్‌బాల్ స్టేడియం :మంత్రి లోకేష్‌తో ఎఐఎఫ్ఎఫ్ చైర్మన్ కళ్యాణ్ చౌబే భేటీ

(ప్రభాతవార్త -విశాఖపట్నం)




రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో ఆలిండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ (ఎ ఐ ఎఫ్ ఎఫ్) చైర్మన్ కళ్యాణ్ చౌబే భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటీవల డిఎస్సీ రిక్రూట్ మెంట్ లో 3శాతం రిజర్వేషన్ అమలుచేశామని తెలిపారు. ఈ సందర్భంగా చౌబే మాట్లాడుతూ... అమరావతిలో 12 ఎకరాల్లో ఎ ఐ ఎఫ్ ఎఫ్ ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించనున్నట్లు చెప్పారు. ?గ్రాస్ రూట్స్ ఫుట్‌బాల్ సాధికారత కోసం పిఇటిలకు ఫుట్‌బాల్ శిక్షణ ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖతో ఎ ఐ ఎఫ్ ఎఫ్ భాగస్వామ్యం వహించనున్నట్లు తెలిపారు. ఎపిలో ఫుట్‌బాల్ శిక్షకులను గ్రేడ్ చేయడం, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఎఐఎఫ్ ఎఫ్ క్రియాశీలకం వ్యవహరిస్తున్నట్లు చౌబే చెప్పారు.

## నర్సీపట్నంలో 'సే నో టు డ్రగ్స్'

### రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నా ఉపేక్షించొద్దు -డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపాలి :టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

నర్సీపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త:



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'అభ్యుదయం సైకిల్ యాత్ర'లో భాగంగా నర్సీపట్నంలో శనివారం నిర్వహించిన 'సే నో టు డ్రగ్స్' (మత్తు పదార్థాలకు నో చెప్పండి) అవగాహన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో డ్రగ్స్ వాడకంపై అవగాహన కల్పించేందుకు సుమారు 25 సైకిళ్లతో పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న ఈ 'అభ్యుదయం సైకిల్ యాత్ర' పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రారంభమై నర్సీపట్నం చేరుకుంది. యాత్ర బృందానికి చింతకాయల విజయ్ సాదరంగా స్వాగతం పలికి, అభినందించారు. అనంతరం వారికి అల్పాహారం అందించిన విజయ్, అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, సమాజానికి అత్యంత హానికరంగా మారిన డ్రగ్స్‌ను, ముఖ్యంగా గంజాయిని పూర్తిగా రూపుమాపాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. యువత గంజాయికి బానిసై, మత్తులో కుటుంబ సభ్యులను కూడా గుర్తించలేనంతగా ప్రవర్తించడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే ప్రచారాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో యువత తప్పుడు మార్గాన్ని ఎంచుకొని, క్రిమినల్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసే నేరస్థులకు కొంతమంది రాజకీయ నాయకులు ఆశ్రయం ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పోలీసులను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "ఎవరు మా పేరు చెప్పి వచ్చినా క్షమించొద్దు, నేరుగా జైల్లో పెట్టండి" అని పోలీసులకు స్పష్టం చేశారు. ఈ విషయంలో పోలీసులకు తమ పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మత్తు పదార్థాల నుంచి యువతను మళ్లించడానికి ఒక ప్రణాళిక అవసరమని సూచించిన విజయ్, నిరుద్యోగ యువతను పోలీస్ ఉద్యోగాల వైపు ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. యువతకు ఉచితంగా ఎస్సై/కానిస్టేబుల్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని విజయ్ ప్రకటించారు. ఫిజికల్ టెస్ట్‌లకు గ్రౌండ్, బుక్స్, మాక్ ఎగ్జామ్స్‌తో సహా అన్ని ఏర్పాట్లు చేస్తానని, దీనికి పోలీస్ డిపార్ట్‌మెంట్ తరపున శిక్షణ ఇచ్చేందుకు నిబద్ధత కలిగిన సిబ్బందిని కేటాయించాలని కోరారు. చివరగా, విద్యార్థులు పోలీసులకు భయపడకుండా, 'పోలీస్ ఫ్రెండ్లీ' వాతావరణాన్ని ఉపయోగించుకొని డ్రగ్స్ గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. 100కు కాల్ చేసి లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్, ఎమ్మార్వో రామారావు, మున్సిపల్ కమిషనర్ జై సురేంద్ర, సీఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర, టిడిపి పట్టణ జనరల్ సెక్రెటరీ లాలం మురళీకృష్ణ, కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, టిడిపి పార్టీ నాయకులు, ప్రజలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ఐక్యత, హక్కుల పరిరక్షణ, గిరిజన గౌరవం ప్రతిఫలించేలా బిర్సా ముండా 150వ ఉత్సవాలు

### విశిష్ట అతిథులుగా కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు, మంత్రి సంధ్యారాణి, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త



విశాఖ గ్రాండ్ కన్వెన్షన్‌లో ఆదివాసీ ఐక్యత, హక్కుల పరిరక్షణ, గిరిజన గౌరవం ప్రతిఫలించేలా బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు శోభాయమానంగా నిర్వహించబడ్డాయి. గిరిజన ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయమైన బిర్సా ముండా సేవలకు దేశవ్యాప్తంగా ఘన నివాళులు అర్పిస్తున్న సందర్భంలో విశాఖలో జరిగిన ఈ వేడుకలకు విపరీతమైన ప్రజాశ్రద్ధ లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హాజరై జయంతి ఉత్సవాలకు మరింత గౌరవం తీసుకువచ్చారు. వేదికపై నేతలు బిర్సా ముండా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన త్యాగం, సేవ, పరాక్రమాన్ని స్మరించారు. బిర్సా ముండా స్వాతంత్ర్య పోరాటాన్ని మాత్రమే కాదు, గిరిజనుల ఆత్మగౌరవాన్ని రక్షించడానికి నడిచిన మహోన్నత దారిని దేశం ఎప్పటికీ మరిచిపోదని వారు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ "గిరిజన సమాజ అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యం. బిర్సా ముండా చూపిన ధైర్యం, నాయకత్వం నేటి తరానికి మార్గదర్శకం. గిరిజన ప్రాంతాల మౌలిక సదుపాయాల విస్తరణ, విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో కేంద్రం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది," అని తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ "గిరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రత్యేక కార్యాచరణ పథకాలు అన్ని జిల్లాల్లో ప్రభావవంతంగా అమలు అవుతున్నాయి. బిర్సా ముండా జయంతిని 'గిరిజన జాతీయ గౌరవ దివస్'గా అలంకరించడం గిరిజన సమాజ పట్ల ప్రభుత్వం చూపుతున్న గౌరవానికి నిదర్శనం," అన్నారు. గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ "గిరిజనుల ఆర్థిక శక్తివంతీకరణ మా ప్రధాన లక్ష్యం. అడవి వనరుల ప్రాసెసింగ్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్ వ్యవస్థ బలోపేతం, గిరిజన యువత నైపుణ్యాభివృద్ధి వంటి పథకాలను వేగంగా అమలు చేస్తున్నాం," అని వివరించారు. కార్యక్రమంలో గిరిజన కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, యువత ప్రతిభ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, అధికారులు గిరిజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## విశాఖలో అక్రమంగా గోమాంసం నిల్వ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో అక్రమంగా గో మాంసం నిల్వ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు..గో మాంసం నిల్వ చేసిన ముఠాల అసలు మూలాలు వెంటనే బయటపడాలంటూ.. విశాఖ పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈఘటన వెనుక ఎవరి ప్రమేయం ఉన్నా.. ఎలాంటి ఉపేక్ష ఉండదని ఆయన తేల్చి చెప్పారు. విశాఖలో భారీ స్థాయిలో గోమాంసం నిల్వలు వెలుగులోకి రాగానే.. పవన్ కల్యాణ్ స్వయంగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కు కాల్ చేసి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అంత పెద్ద ఎత్తున గో మాంసాన్ని ఒకే చోట ఎలా నిల్వ చేశారో? ఎక్కడి నుంచి తెచ్చారో? ఎక్కడికి తరలించడానికి సిద్ధమయ్యారో? వీటి అన్నిటి పై ఆయన వివరంగా ఆరా తీశారు. డిఆర్ఐ అధికారులు మిత్ర కోల్డ్ స్టోరేజీలో.. 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు.. ఆ తర్వాత కేసును పోలీసులకు అప్పగించినట్లు పోలీస్ కమిషనర్ బాగ్చి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు వివరించారు. దాడుల సమయంలో కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగుతోందని కూడా తెలిపారు. ఈ గోమాంసం ఎక్కడి నుంచి తెచ్చారు? అక్రమ రవాణా నెట్వర్క్ ఎంత పెద్దది? అవసరమైన అనుమతుల విషయంలో ఏయే ఉల్లంఘనలు జరిగాయి? ఇవన్నీ ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న అంశాలనిల్ల కమిషనర్ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కూడా హామీ ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వ గోమాంసం నిషేధంపై ఎంత దృఢంగా పనిచేస్తుందో.. ఈ కేసు మరోసారి నిరూపించిందని అన్నారు పవన్ కల్యాణ్. అక్రమ గోవధ, గోమాంస విక్రయం, లేదా ఎగుమతి.. ఏ రూపంలో జరిగినా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. గతంలో పిఠాపురం జంతు వధశాల ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే.. దానిపై చర్యలు తీసుకొని వధశాలను మూసివేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు

## కృత్రిమమేధను అనుసరించడం కాదు..

7వ పేజీ తరువాయి ..

ఉత్పాదకతకు పునర్నిర్వచిస్తోంది, పని నియమాలను రాస్తోంది. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఎఐని మనమే ముందుండి నడిపించడం, లేదా అది చూపిన మార్గంలో నడవడం. అడ్డంకులు, అసమానతలు లేకుండా ఎఐ ద్వారా మరింత డైనమిక్ గా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం మన చేతిలో ఉంది. ఇందుకోసం మూడు విభాగాలుగా ఫ్రేమ్ వర్క్ ను రూపొందించుకోవాల్సి ఉంది. 1.పునఃనైపుణ్యం 2).పునఃనిర్వచించడం 3).పునరాలోచించడం (రెస్కిల్, రెడిఫినే, రేమాజిన్). ఒకసారి నేర్చుకొని జీవితాంతం పనిచేసే కాలం పోయింది. చిరకాల అభ్యాసం ఇక విలాసం కాదు... అవసరం. రీస్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ ద్వారా రేపటి ఉద్యోగాలకు అనువైన ఎకోసిస్టమ్ ను మనం నిర్మించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యూచర్ స్కిల్స్ ప్రాజెక్ట్ ఇప్పటికే ప్రారంభమైంది. ఏఐ ఎథిక్స్, డేటా స్టోరీటెల్లింగ్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, సస్టంజబుల్ టెక్నాలజీ మీద మా ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఎఐ శిక్షణ, నైతిక పర్యవేక్షణ, మానవ యంత్రాల సహకారంతో 2025నాటికి ప్రపంచవ్యాప్తంగా 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఒక అంచనా. భవిష్యత్ సాంకేతికలతో ఉద్యోగాలు పొందటమే కాకుండా, వాటిలో అసాధారణ, చురుకైన పాత్ర పోషించేలా మన యువతను తయారు చేయాలి. ఎఐ సాంకేతికత భవిష్యత్తుకు ఒక బ్రిడ్జిగా ఉండాలి తప్ప అడ్డంకి కాకూడదు.

ఎఐ విప్లవం పట్టణ, గ్రామాల మధ్య, పురుషులు, మహిళలు మధ్య, నైపుణ్యం కలిగిన వారు, వెనుకబడిన వారి మధ్య అంతరాలను పెంచకూడదు. భారతదేశ జనాభాలో 65శాతం మంది 35ఏళ్లలోపు వయస్కులు ఉన్నారు. ఈ డెమొగ్రఫిక్ డివిడెండ్ ను డిజిటల్ లిటరసీ, వొకేషనల్ ట్రైనింగ్, ఎంటర్ ప్రెన్యూరల్ మద్దతుతో భవిష్యత్ వ్యవస్థకు పెట్టుబడిగా మలచుకోవచ్చు. ఈ సమయంలో మనం పెద్దగా ఆలోచించాలి, తెలివిగా పని చేయాలి, తగిన శ్రద్ధ చూపాలి. భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందినేతలు, పాలసీ మేకర్లు, ఉపాధ్యాయులు, పౌరులు దీనిని కొత్తమార్గంవైపు నడిపించాలి. మార్పును అడ్డుకోవడం కాదు... దాని రూపకల్పనలో మనమంతా భాగస్వాములు కావాలి. కొత్త టెక్నాలజీకి భయపడుకుండా దానిని మరింత సౌలభ్యంగా మార్చుకుందామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా 'ఈజ్ ఇండియా రెడీ ఫర్ అథెంటిక్ ఏఐ' నివేదికను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అనంతరం నారా లోకేష్ సమక్షంలో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎండీ, సీఐఐ వైస్ ప్రెసిడెంట్ సుచిత్ర కె.ఎల్లాతో సీఐఐ ఒప్పందం కుదుర్చుకుంది. వచ్చే ఐదేళ్లలో విజయవాడలో 30వేల మంది యువతకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ, కెరియర్ కౌన్సిలింగ్, ఉద్యోగాల కల్పన కోసం ఈ ఎంవోయూ చేసుకోవడం జరిగింది. సిఐఐ ప్రెసిడెంట్ రాజీవ్ మెమాని, నీతి ఫ్రంటైర్ టెక్ హబ్ చీఫ్ ఆర్కిటెక్ట్ దేబ్ జానీ ఘోష్, పోర్టులాన్స్ ఇనిస్టిట్యూట్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సౌమిత్ర దత్తా, వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరెమి జుర్గెన్స్, ఎర్నెస్ట్ అండ్ యంగ్ గ్లోబల్ చీఫ్ ఇన్నొవేషన్ ఆఫీసర్ జోయ్ దేపా, కొరియా యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షారోన్ బూటీ పాల్గొన్నారు.

## చంద్రబాబుకు సత్కారం

విశాఖపట్నం.. నవంబర్ 15, ప్రభాతవార్త



విశాఖ వేదికగా జరిగిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు ముగింపు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు.. జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి డాక్యార్డ్ కెటిబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించారు.. పెట్టుబడుల సదస్సు పూర్తిస్థాయిలో విజయవంతమైందనీ చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

### ఉపమాక వెంకటేశ్వర స్వామి సన్నిధిలో

## హెటిరో చైర్మన్ "బండి పార్థసారథి రెడ్డి"

(నక్కపల్లి ,ప్రభాతవార్త)

మండలంలోని ఎన్.నరసాపురం గ్రామంలో ఉన్నటువంటి హెటిరో పరిశ్రమ అధినేత, రాజ్యసభ సభ్యులు, టీటీడీ దేవస్థానం మాజీ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి శనివారం తెల్లవారుజామున మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులతోపాటు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రాంత మంతా సుభిక్షంగా ఉండాలని చైర్మన్ పార్థసారథి రెడ్డి స్వామివారికి మొక్కుకున్నారు. ఆయనతోపాటు డైరెక్టర్లు సాంబిరెడ్డి, మోహన్ రెడ్డిలు స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. వీరికి దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద వీరికి వేద ఆశీర్వచనము, స్వామివారి శేష వస్త్రము ప్రసాదములు అందచేశారు. కార్తీక మాసం సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి అన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ స్వీకరించిన తేజ్ భరత్

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



ఇటీవల వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తేజ్ భరత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. సీఐఐ పెట్టుబడుల సదస్సు జరుగుతున్న ఆంధ్రా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానం ప్రాంగణంలో సీఎంకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
అక్కయ్యపాలెం బ్రాంచ్
డి నెం.49-34-19, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016.
ఫోన్ : 0891-2530200, ఇ-మెయిల్ : akkayy@bankofbaroda.com

**(Appendix-IV) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : శ్రీమతి దోడ సంధ్యా రాణి, భర్త: దోడ రమేష్ కుమార్ & శ్రీ దోడ రమేష్ కుమార్, తండ్రి : డి. సత్తి బాబు,** డి నెం.13-757, BTR నగర్, ఆరిలోవ, సెక్టార్-2, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530040 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 35,55,495.83/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల తొంభై ఐదు రూపాయలు మరియు ఎనభై మూడు పైసలు మాత్రమే) + తేది 15.06.2025 నుండి వర్తించని వడ్డీ, చట్టపరమైన, ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమును** సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.19.06.2025న డిమాండ్ నోటీసును జారీచేసినారు.**

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు చట్టం నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని **తేది.14.11.2025న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు & యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **బ్యాంక్ ఆఫ్ బరోడా, అక్కయ్యపాలెం బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 35,55,495.83/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల తొంభై ఐదు రూపాయలు మరియు ఎనభై మూడు పైసలు మాత్రమే)** + తేది 15.06.2025 నుండి వర్తించని వడ్డీ, చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు'లు తమ సెక్యూర్డ్ ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

**స్థిరాస్తి వివరములు:**
విశాఖపట్నం జిల్లా, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, మధురవాడ గ్రామం యొక్క సర్వే నెం.131/2 ప్రకారం రెవెన్యూ వార్డు నెం.5, మిధిలాపురి ఉడా కాలనీ, ప్లాట్ నెం.12 నందు మొత్తం విస్తీర్ణం 4250 చ॥గ॥లు లేదా 3553.50 చ॥మీ॥లలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 34 చ॥గ॥లు లేదా 28.428 చ॥మీ॥లు విస్తీర్ణంతో "ఆల్బియన్" అను పేరు మరియు స్టైల్‌తో అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లింత్ ఏరియా 1645 చ॥అ॥లతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు కార్ పార్కింగ్ స్పేస్ ప్లింత్ ఏరియా 100 చ॥అ॥లతో డి నెం.2-141/73, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 1086511861 తో గల ఫ్లాట్ నెం.103. **మొత్తం ఆస్తికి హద్దులు : తూర్పు** : 100 అ॥ల రోడ్డు, **దక్షిణం** : రోడ్డు అంచు, **పడమర** : సర్వే నెం.146 లోని భూమి, **ఉత్తరం** : విల్లాల కొరకు కేటాయించిన అమ్మకందారుల యొక్క మిగిలిన ఆస్తి. **గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.103 హద్దులు : తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : మెట్లు మరియు ఓపెన్ స్పేస్, **పడమర** : కారిడార్, **ఉత్తరం** : కారిడార్ మరియు ఓపెన్ స్పేస్.

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.462/2020, తేది.28.01.2020 ప్రకారం ఆస్తి శ్రీమతి దోడ సంధ్యా రాణి మరియు శ్రీ దోడ రమేష్ కుమార్ గార్ల పేరున కలదు.

తేది : 14.11.2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



**SBI భారతీయ స్టేట్ బ్యాంక్**
హోమ్ లోన్ సెంటర్-2, ఆర్ఏసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమస్ ట్విన్‌బ్లిస్, #39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి.శ్రీనివాసరావు (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80966 61316, ల్యాండ్ లైన్ నెం.0891-2561535, ఇ-మెయిల్ ఐడి: sbi.18241@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 93941 23457

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): **శ్రీ రమేష్ కోమటి,** తండ్రి: ఈశ్వరరావు, డి.నెం.24-78-2, MIG-38, ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, హితేష్ ఎన్‌క్లేవ్, ఉడా లే-అవుట్, ఫేజ్-3, సమతానగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. **2) శ్రీమతి కోమటి దేవి,** భర్త: రమేష్ కోమటి, డి.నెం.24-78-2, MIG-38, ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, హితేష్ ఎన్‌క్లేవ్, ఉడా లే-అవుట్, ఫేజ్-3, సమతానగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. **మరొక చిరునామా: శ్రీ రమేష్ కోమటి,** తండ్రి: ఈశ్వరరావు, డి.నెం.1-116, నరవ గ్రామం, నరవ పిఓ, పెందుర్తి మండలం, విశాఖపట్నం, **3) శ్రీమతి కోమటి దేవి,** C/o గొన్నా మహేశ్, డోర్ నెం.7-11, సచివాలయం ప్రక్కన, నరవ గ్రామం, పెందుర్తి, వైజాగ్-530027.
**డిమాండ్ నోటీసు తేది: 21-03-2025.** బకాయి మొత్తం : **తేది.21-03-2025** నాటికి **రూ.18,22,029/-** + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును)

**షెడ్యూల్ ఆస్తి వివరములు:**
**(సేల్ డీడ్ నెం.859/19 ప్రకారం):** విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ యస్.ఆర్.ఓ, పెదగంట్యాడ మండలం, జివియంసి పరిధి, పెదగంట్యాడ గ్రామం, సమతానగర్, ఫేజ్-III, ఉడా లే-అవుట్‌లో ప్లాట్ నెం.MIG-38, అసెస్‌మెంట్ నెం.1086301791, ఎలక్ట్రికల్ మీటర్ నెం.111231252004266, డోర్ నెం.24-78-2, సర్వే నెం.11 నందు మొత్తం 267 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 44.5 చ॥గ॥ లేదా 37.20 చ॥మీ॥ వాటాతో "హితేష్ ఎన్‌క్లేవ్" స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల కార్‌పార్కింగ్ మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 860 చ॥అ॥ల నిర్మాణపు ఏరియా (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) కలిగిన **ఫ్లాట్ నెం.102** యావత్తు,**హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.HIG-15 & 16 ఫేజ్-III, **దక్షిణం:** ఫ్లాట్ నెం.MIG-37లో ఫేజ్-III, **పడమర** : 33 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.MIG-39లో ఫేజ్-III. **కొలతలు: తూర్పు వైపు:** 40'-0" అ॥లు లేదా 12.2 మీ॥, **దక్షిణం వైపు:** 60'-0" అ॥లు లేదా 18.28 మీ॥, **పడమర వైపు** : 40'-0" అ॥లు లేదా 12.2 మీ॥, **ఉత్తరం వైపు** : 60'-0" అ॥లు లేదా 18.28 మీ॥, **గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.102 యొక్క హద్దులు: తూర్పు:** బహిరంగ ప్రదేశం, **దక్షిణం:** బహిరంగ ప్రదేశం, **పడమర** : మెట్లు మరియు ఫ్లాట్ నెం.101, **ఉత్తరం** : బహిరంగ ప్రదేశం.

రిజర్వు ధర : రూ.25,00,000/- ధరావత్తు : రూ.2,50,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 25-11-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:17-11-2025 నుండి 24-11-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో పేర్కొనుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు M/s.PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం M/s.PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డీను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:15-11-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# గ్రీన్ ఎనర్జీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సహకారం అందించండి

## స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను మేమే తయారు చేస్తాం -వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరెమి జుర్గెన్స్‌తో మంత్రి లోకేష్ భేటీ

(ప్రభాతవార్త -విశాఖపట్నం)



వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరక్టర్ జెరెమి జుర్గెన్స్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ 2070 నాటికి భారత్ నెట్-జీరో ఉద్గారాలు సాధించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరం రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో బలమైన గ్రీన్ ఎనర్జీ వ్యవస్థను నిర్మించడం అత్యవసరం. ఆంధ్రప్రదేశ్‌లో మేము మార్పుకోసం ఎదురుచూడటం లేదు. మార్పును తెచ్చే క్రమంలో మేం ముందు వరుసలో ఉన్నాం. మా రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ల పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. భారతదేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30% ఆంధ్రప్రదేశ్ లోనే సాధించాలన్నది మా ధ్యేయం. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు. విద్యుత్ భద్రత, ఆర్థిక పోటీ, పర్యావరణ సంరక్షణ మేం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాం. మా వంతు సహకారం అందించండి. ఈరోజు ప్రపంచం పరస్పరం అనుసంధానమైన నేపథ్యంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలకం. అక్టోబర్ 2023 నుండి సెప్టెంబర్ 2024 వరకు, భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్‌సెక్యూరిటీ ఘటనలు నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా 2033 నాటికి సైబర్‌దాడుల నష్టం సుమారు దా.1 ట్రిలియన్ నష్టాలను కలిగించనుందని అంచనా. ఇవి చాలా ఆందోళనకరమైన అంశం. ఇవి కీలకమైన మౌలిక సదుపాయాలకు అడ్డంకులు సృష్టించి, ఆర్థిక అభివృద్ధి ప్రతిబంధకంగా మారతాయి. ఆంధ్రప్రదేశ్ ఐటి హబ్‌గా అభివృద్ధి చెందుతోంది. మా రాష్ట్రంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ రంగాలు వేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయి. ఈ ప్రయాణం సజావుగా సాగాలంటే బలమైన సైబర్ సెక్యూరిటీ అవసరం. ఇదే సమయంలో, మాకు ఒక అనుకూల అంశం కూడా ఉంది. మా విద్యార్థుల్లో 70% స్టెం కార్యక్రమాల్లో చేరారు. ఇది స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారు చేసుకునేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల ప్రొఫెషనల్ సైబర్ నిపుణుల లోటును తీర్చే అవకాశం మాకు ఉంది. చమురు- సహజ వాయువు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్ సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకారాన్ని అందించండి. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వేదిక అభివృద్ధి చేసిన "స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్" ను ప్రయోగాత్మకంగా అమలు చేసి సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ పూల్ ను ప్రోత్సహించండి. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్‌లో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. సి4ఐఆర్ ఆంధ్రప్రదేశ్ విజయానికి సహకారమే ప్రాణం. ఆర్థికంగా మాత్రమే కాక మేథోపరంగా, కార్యపరంగా కూడా ఈ ప్రయాణంలో సంస్థాపక భాగస్వాములుగా మాతో చేరండి. హరిత, సురక్షిత, సుసంపన్నమైన భవిష్యత్తు రూపకల్పనలో భాగస్వాములు కండి. ఆంధ్రప్రదేశ్ ధైర్యంగా, దృఢంగా ముందుకు సాగుతోంది. మేము ఒక బలమైన ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తున్నాం. ప్రభుత్వం పరిశ్రమ, విద్యాసంస్థలు, ప్రపంచ నిపుణులతో అనుసంధానించి సరికొత్త ఆవిష్కరణలకు ఇది దోహదం చేస్తుందని లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా జెరెమి జుర్గెన్స్ మాట్లాడుతూ... అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో క్లీన్ ఎనర్జీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు "మొబిలైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ క్లీన్ ఎనర్జీ ఇన్ ఇమర్జింగ్ ఎకానమీస్" కార్యక్రమం పెట్టుబడులను ఆవిష్కరించి, ఆర్థిక నమూనాలను అభివృద్ధి చేయడంలో మా సెంటర్ తోడ్పాటు నందిస్తుంది. అలాగే "ఎనర్జీ రెట్రొఫిట్టింగ్ (ప్రోగ్రాం)", సి4ఐఆర్ మలేషియా వంటి విజయవంతమైన నమూనాల స్ఫూర్తితో, ప్రజల్లో అవగాహన పెంపొందించడాన్ని, యువతలో ఇంధన సాంకేతికతలపై నైపుణ్యాన్ని పెంపొందించడంపై లక్ష్యంగా ఉంచుతుంది. సైబర్ సెక్యూరిటీపై మా సెంటర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని జెరెమి జుర్గెన్స్ చెప్పారు.


# గ్రామీణ మహిళా సాధికారతకు ఒక 'ఆదర్శం'. బ్రాండిక్స్

## కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ -ఉద్యోగినుల చిరునవ్వులే యాజమాన్యం శ్రద్ధకు నిదర్శనం: మంత్రి కొల్లు

## ప్రపంచస్థాయి సాంకేతికత, ఆదర్శనీయ నిర్వహణపై కేంద్ర మంత్రి ప్రశంసలు

## -టారిఫ్‌ల సమస్యలపై వివరించిన దొరస్వామి .. పరిష్కారానికి కేంద్ర మంత్రి హామీ

అనకాపల్లి , నవంబర్ 15, ప్రభాతవార్త



బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి ముఖంపై కనిపించిన చిరునవ్వులో ..వారి కుటుంబాలు, పిల్లల సంక్షేమం పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ ప్రశంసించారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల పురోగతికి బ్రాండిక్స్ వంటి పరిశ్రమలు అధిక సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ శనివారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర గనుల అండ్ భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీని సందర్శించారు. ఇక్కడ వివిధ వస్త్ర పరిశ్రమలలో దుస్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. తయారైన దుస్తులు ఏఏ దేశాలకు ఎగుమతి అవుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్మాగారంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. బ్రాండిక్స్ సంస్థ కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, అలాగే చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

### తక్కువ విద్యార్హతతో 20 వేల మందికి పైగా ఉపాధి

ఈ సందర్భంగా, బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి సంస్థ కార్యకలాపాలను మంత్రికి వివరించారు. గ్రామీణ మహిళలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, వస్త్రాల తయారీ మరియు ఎగుమతి విధానాలు, ఉద్యోగులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. కేవలం ఏదో తరగతి వరకు చదువుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన సుమారు 20,000 మందికి పైగా మహిళలకు శిక్షణ ఇచ్చి, ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వాతావరణంలో ఉపాధి కల్పించినట్లు తెలిపారు.

### బ్రాండిక్స్ పనితీరును ప్రసంశలతో ముంచెత్తిన కేంద్ర మంత్రి

బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి మోముఖంలో కనిపించిన చిరునవ్వులో ..వారి కుటుంబాలు, పిల్లల పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ ప్రశంసించారు. బ్రాండిక్స్ ఉత్పత్తులు ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో ఉన్నాయని అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో ఒకే చోట 20 వేల మంది పైగా గ్రామీణ మహిళా ఉద్యోగులు ఉపాధి పొందుతూ, తమ కుటుంబాల అభివృద్ధిలో, సమాజ ప్రగతిలో భాగస్వాములు కావడం అభినందనీయమని కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ ప్రశంసించారు. తక్కువ విద్యార్హత కలిగిన నిరుపేద మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వారిని ప్రపంచ స్థాయి బ్రాండ్లకు వస్త్రాలను ఎగుమతి చేయడంలో భాగస్వాములను చేయడం ఆదర్శనీయం అని ఆయన పేర్కొన్నారు. వేలాది మంది ఉద్యోగులకు భోజన వసతి, వందలాది కెమెరాలు, సెక్యూరిటీతో కూడిన అత్యున్నత భద్రతా వ్యవస్థను పర్యవేక్షించడం కూడా ఆదర్శనీయమని ఆయన అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో నిరంతర పర్యవేక్షణ, పరిరక్షణతో పచ్చదనాన్ని కాపాడటం, పర్యావరణ హితమైన సాంకేతికతతో వ్యర్థాలను నిర్వహించడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సంస్థలో సాంకేతికత వినియోగం, సమర్థవంతమైన నిర్వహణ వల్ల ఎటువంటి వివాదాలు లేకుండా, సంస్థ మరియు ఉద్యోగులు సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు, మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం కూడా ప్రశంసనీయం అని అన్నారు. గ్రామీణ మహిళలకు ఆసరాగా, అండగా నిలిచి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బ్రాండిక్స్ యాజమాన్యం పనితీరు, దూరదృష్టి, సేవలు స్ఫూర్తిదాయకం అని ఆయన అభిప్రాయపడ్డారు.

### బ్రాండిక్స్ సంస్థకు ఆదుకునేందుకు కేంద్ర మంత్రి హామీ

ట్రంప్ అదనపు టారిఫ్‌ల కారణంగా బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి తమ సంస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌కు విన్నవించారు. రాష్ట్రంలోనే అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ అయిన బ్రాండిక్స్ ఇండియా, తమ ఎగుమతుల్లో 80 శాతం అమెరికాపైనే ఆధారపడివుండటంతో, ఈ టారిఫ్‌ల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు దొరస్వామి తెలిపారు. వర్క్ ఆర్డర్లు లేకపోవడం వల్ల నష్టాలు తలెత్తుతున్నప్పటికీ, ఉద్యోగులను తొలగించకూడదనే సంస్థను నిర్వహిస్తున్నామని, అయితే కొన్ని సందర్భాలలో ఉద్యోగులకు సెలవులు ఇవ్వాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తరఫున వివిధ అంశాల్లో బ్రాండిక్స్ ఇండియా సంస్థకు సహకారం కావాలని దొరస్వామి కేంద్ర మంత్రిని కోరారు. సంస్థ దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలపై మాత్రమే సుంకం విధిస్తూ, ఎస్ఈజెడ్‌ నుండి దేశీయ విక్రయాలను గరిష్ఠంగా 49% వరకు అనుమతించాలని ఆయన కోరారు. అలాగే, ఎస్ఈజెడ్ యూనిట్లకు వర్తించే ప్రయోజనాలను తిరిగి 5% రేటుతో అమలు చేయాలని సూచించారు. ఇంకా, ఎస్ఈజెడ్ యూనిట్లు దేశీయ మార్కెట్ తయారీదారులకు సబ్‌కాంట్రాక్టింగ్ (ఉప-ఒప్పంద పనులు) చేయడానికి అనుమతించాలని, తద్వారా భారత మార్కెట్‌లో ఎస్ఈజెడ్ సమగ్ర అనుసంధానం సులభతరం అవుతుందని దొరస్వామి వివరించారు. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వాణిజ్య, పరిశ్రమల శాఖ ఉన్నతాధికార్లు , బ్రాండిక్స్ ఇండియా జనరల్ మేనేజర్లు, అన్ని యూనిట్ల హెచ్.ఆర్ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేసిన ప్రభుత్వ యంత్రాంగాన్ని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. (ప్రభాతవార్త -విశాఖపట్నం)

# ఇంధన రంగంలో సైబర్ రక్షణ అత్యవసరం

7వ పేజీ తరువాయి ..

ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు ఉండాలని అభిప్రాయపడ్డారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఇంధన భద్రత, విద్యుత్ రంగంలో అధునాతన టెక్నాలజీ వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకుంది. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటుపై డబ్ల్యు ఈ ఎఫ్ తో ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...'ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు డబ్ల్యు ఈ ఎఫ్ ముందుకు రావడం సంతోషం. ప్రపంచం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగం గురించే ఆలోచన చేస్తోంది. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఏపీలో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగాం. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలి. అప్పుడే ఇంధన రంగంలో సుస్థిరత సాధ్యం అవుతుంది. వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలు, గృహాలు ఇలా అన్నిటికీ ఇలా ప్రతి రంగానికీ విద్యుత్ అవసరమే. ఈ మేరకు విద్యుత్ డిమాండ్ ను తట్టుకునేందుకు... మరింత విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ప్రజలకు లాభాలు కల్గించేలా...మరింత మేలు జరిగేలా...ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా విధానాలను కూడా తయారు చేసుకుంటున్నాం. ట్రాన్స్ మిషన్ నష్టాలను కూడా గణనీయంగా తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టాం. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రజలకు ప్రయోజనాలు కలిగేలా వ్యవస్థలు ఉండాలి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ఏపీలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా చేపట్టాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

### డేటా సెంటర్లకు విద్యుత్ తక్కువ ఖర్చులో ఇవ్వగలగాలి: నారా లోకేష్

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..."ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకువెళ్తోంది. 6 గిగావాట్ల సామర్ధ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశాం. ఇప్పుడది సాకారం అయ్యింది. ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్ తయారు చేయటం ఓ సవాలు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశం. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే ఖర్చులు పెరిగిపోతాయి. అందుకే ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు వాటిని నిజం చేస్తున్నారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుంది. సీఎం ఆలోచన చేస్తే దానిని తక్షణం అమలు చేయాలని ఆదేశిస్తారు. అందుకే మంత్రులుగా మేమూ... అధికారులు అంతా వాటిని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను." అని లోకేష్ చెప్పారు.


### గ్రీన్ ఎనర్జీలో ఏపీకి భారీగా పెట్టుబడులు : మంత్రి గొట్టిపాటి

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... టెక్నాలజీ కోసం మాత్రమే కాకుండా... ఇంధన వ్యవస్థల రక్షణ కోసం %జజుజ=జ% ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ 160 గిగావాట్ల గ్రీన్ విద్యుత్ ఉత్పత్తి దిశగా భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ఈ సమయంలో విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని మంత్రి గొట్టిపాటి అభిప్రాయపడ్డారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జేరేమీ జర్గన్స్ మాట్లాడుతూ... ఏఐ ట్రాన్సిషన్ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన భద్రత విషయంలో భారత్‌లో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయని... ఇలాంటి సమయంలో వ్యవస్థల రక్షణ అత్యంత కీలకమైన అంశమని వివరించారు. సామాజికంగా, ఆర్ధికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరమవుతాయని జేరేమీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

# న్యాచురల్ ఫార్మింగ్‌లో ఏపీకి ప్రపంచ గుర్తింపు

## పరిశ్రమల అభివృద్ధికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం -పెట్టుబడిదారుల విశ్వాసానికి కొత్త ఊపిరి : వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త





విశాఖపట్నంలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సీఐఐ) భాగస్వామ్య సదస్సులో మాట్లాడిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ బలోపేతం ద్వారానే పారిశ్రామిక రంగం అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర జి ఎస్ డి పి లో 35 శాతం ప్రాథమిక రంగం నుంచే వస్తుందనడం ద్వారా వ్యవసాయ ప్రాధాన్యతకు మరోసారి నిదర్శనం లభించిందని చెప్పారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న విప్లవాత్మక మార్పులతో ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఫామ్ మెకనైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ల వినియోగం రైతుల ఖర్చులను భారీగా తగ్గించి, లాభదాయకతను పెంచుతోందని వివరించారు. రసాయనాలు లేని సహజ వ్యవసాయ ఉత్పత్తులకు గల డిమాండ్ పెరుగుతుండటంతో, సహజ వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం ముందుచూపుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన న్యాచురల్ ఫార్మింగ్, నేడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిందని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించే ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

### సీఐఐ సదస్సు పెట్టుబడుల ప్రవాహానికి శ్రీకారం

సీఐఐ సదస్సు విజయవంతం కావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖా మాత్యులు నారా లోకేశ్ కీలక పాత్ర పోషించారని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు యూఏఈలో, మంత్రి లోకేశ్ లండన్‌లో పెట్టుబడిదారులతో చేసిన చర్చలు రాష్ట్ర నమ్మకాన్ని పెంపొందించాయని తెలిపారు. రాష్ట్రం మరియు కేంద్రం మధ్య నెలకొన్న సత్సంబంధాల వల్ల పెట్టుబడులకి మరింత అనుకూల వాతావరణం ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం కూడా పలు నిబంధనలను సడలిస్తూ సహకరిస్తోందని చెప్పారు. 'వన్ కాల్ – వన్ డీల్ ' భావనతో ప్రభుత్వం పనిచేస్తుండటం వలన పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 'స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ ' విధానాన్ని అమలు చేస్తూ కేవలం 45 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే వ్యవస్థ అమల్లోకి వచ్చిందని తెలిపారు.

### రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు.. పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు

రెండు రోజుల సీఐఐ సదస్సు ఫలితంగా రాష్ట్రంలో రూ.13 లక్షల కోట్లు పైబడిన పెట్టుబడులు సమకూరగా, 112 ప్రాజెక్టులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగడం రాష్ట్ర పురోగతికి శుభ సంకేతమని మంత్రి చెప్పారు. ఈ పెట్టుబడులు ఏపీ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు సృష్టిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం వంటి రంగాల్లో భారీ పెట్టుబడులు రావడం అభివృద్ధికి నాంది పలుకుతుందని వివరించారు. సదస్సుకు రెండు నెలల ముందుగానే సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేసిన ప్రభుత్వ యంత్రాంగాన్ని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రూ.95 కోట్ల పైబడి రుణాల రికవరీ

( విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



డిఆర్టి కోర్టులో జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రూ. 95 కోట్ల పైబడి రుణాల రికవరీ జరిగినట్టు ప్రిసైడింగ్ ఆఫీసర్ కృష్ణ గోపాల్ ద్వివేది వెల్లడించారు. ఈ మేరకు ఆయన వీటికి సంబంధించిన వివరాలను విడుదల చేశారు. ఈ మేరకు డెట్ రికవరీ ట్రిబ్యునల్ ప్రాంగణంలో ప్రత్యేక లోక్ అదాలత్ జరిగినట్టు శనివారం పేర్కొన్నారు. ప్రత్యేక లోకదాలతో 95 కోట్ల 28 లక్షల రూపాయల విలువైన 118 కేసులు పరిష్కారం అయినట్టు తెలిపారు. ఇవన్నీ ఎంతో కాలంగా పరిష్కారం కాకుండా ఉన్నాయని, ఎట్టకేలకు ప్రత్యేక లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రత్యేక అదాలత్ లో సీనియర్ న్యాయవాదులు కె.ఎస్. శంకర్, జి. లక్ష్మీ రాంబాబు, ఎమ్. కె . వెంకటేష్ లు, ఇతర న్యాయవాదులు, కక్షిదారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



భాగస్వామ్య సదస్సు నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సమాచార శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జీసీసీ ఎండీ కల్పనా కుమారి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్‌లు అభినందిస్తు జ్ఞాపికలను అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (విశాఖపట్నం-ప్రభాతవార్త)

# సీఎం చంద్రబాబుకి ఆత్మీయ వీడ్కోలు



విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శనివారం తిరుగు పయనంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రికి విశాఖ ఎయిర్ పోర్టులో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్, ప్రభుత్వ విప్ గణబాబు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, సుందరపు విజయకుమార్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలిక్షారు.

### లోకేష్‌కి కూడా..

సీఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ -2025 కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం శనివారం రాత్రి 10-10 గంటలకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉండవల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లాకు తిరుగు పయనమయ్యారు.

# ఏపీ గ్రోత్ స్టోరీకి హబ్‌గా విమాన రంగం

## ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మార్కెట్‌గా ఏవియేషన్ -కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త





ఆంధ్రప్రదేశ్ గ్రోత్ స్టోరీకి హబ్‌గా ఏవియేషన్ రంగం త్వరలో మారబోతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మో హన్ నాయుడు తెలిపారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మార్కెట్‌గా విమానరంగం ఉందని, ఇకపై విమాన ప్రయాణం విలాసవం తులకే కాకుండా సామాన్యులకు కూడా అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. శనివారం ఏయూ గౌండ్స్‌లో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్లీనరీ సెషన్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అపారమైన సంతోషాన్ని, ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడుల విలువలోనే కాకుండా, పాల్గొన్న ప్రతి ఒక్కరూ చూపిన నిబద్ధత, కృషి వల్లే ఈ సదస్సు నిజమైన విజయాన్ని సాధించిందని ఆయన తెలిపారు. ఈ విజయం వెనుక చంద్రబాబు నాయుడు స్ఫూర్తి ఉందని అన్నారు. 75 ఏళ్ల వయసులో కూడా ఆయన అదే ఉత్సాహం, నిబద్ధతతో పనిచేయడం తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. భారత ప్రధాని దార్శనిక నాయకత్వంలో గత 11 ఏళ్లలో భారతీయ ఏవియేషన్ రంగం ప్రపంచంలో మరే దేశం చూడనంతటి విజయాన్ని సాధించిందని అన్నారు.భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఏవియేషన్ మార్కెట్‌గా ఎదిగిందని, 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉండగా, నేడు ఆ సంఖ్య 164కు పెరిగిందని, ఈ అపారమైన వృద్ధి ప్రధాని దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. 2014లో రోజుకు సుమారు 1.8 లక్షల మంది దేశీయ ప్రయాణీకులు ఉండేవారని, నేడు, సగటున రోజుకు 4.6 లక్షల మంది దేశీయ ప్రయాణీకులు ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. ఇది దాదాపు మూడు రెట్లు అధికమని, నవంబర్ 10న ఏకంగా 5.3 లక్షల మంది ప్రయాణీకులు ఒక్క రోజులోనే ప్రయాణించారని, ఇది ఒక రికార్డు ఘనత అని మంత్రి ప్రకటించారు. ఈ వృద్ధిని ఇలాగే కొనసాగిస్తూ, 10% నుండి 12% వృద్ధి రేటును సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వృద్ధిని కొనసాగించడంతో పాటు ప్రయాణీకులకు మెరుగైన సేవలు, తయారీ వ్యవస్థ భవిష్యత్తు సాంకేతికతలతో ఈ రంగాన్ని సంస్కరించడానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వివరించారు. గత 10 ఏళ్లలో విమాన ప్రయాణాలు, ప్రయాణీకుల సంఖ్య, అంతర్జాతీయ విమానాల సంఖ్య, దేశీయ విమానాల సంఖ్య దాదాపు రెట్టింపు అయ్యాయన్నారు. 2014లో 6.7 కోట్ల నుండి 2024లో 7.2 కోట్లకు పెరిగారని చెప్పారు. అంతర్జాతీయ ప్రయాణికులు 2.5 కోట్ల నుండి 7.2 కోట్లకు పెరిగారని గుర్తుచేశారు. దేశీయ విమానాలు: 2014లో 6 లక్షల నుండి 2024లో 11 లక్షలకు పెరిగాయని, ప్రస్తుతం ఉన్న 164 ఎయిర్ పోర్ట్‌ల సంఖ్యను మరింత పెంచడానికి, సామర్థ్యాన్ని విస్తరించడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఎయిర్ పోర్ట్‌లను నిర్మించే విధానాన్ని మార్చి హబ్-అండ్-స్పోక్ మోడల్ వైపు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలిపారు.

ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా వంటి మెట్రోపాలిటన్ ఎయిర్‌పోర్ట్‌లు ప్రధాన హబ్‌లుగా ఉంటాయని అన్నారు. ఇతర ఎయిర్‌పోర్ట్‌లు ఈ ప్రధాన హబ్‌లకు అనుసంధానంగా పనిచేస్తాయని చెప్పారు. భవిష్యత్తులో ఎయిర్‌పోర్ట్‌లను వాటి పరిమాణం మరియు అవసరాల ఆధారంగా మెగా,మీడియం, స్మాల్ స్కేల్ ఎయిర్‌పోర్ట్‌లుగా ఉండబోతున్నట్లు వివరించారు. ఎక్స్‌ప్రెస్ డెలివరీ ద్వారా 24 గంటల్లో వస్తువులు డెలివరీ అయ్యే విధానాన్ని తీసుకురావాలంటే, ఎయిర్ కార్గో మోడల్‌ను మెరుగుపరచాలని, భవిష్యత్తులో కార్గో ఎయిర్‌పోర్ట్‌లను ప్రత్యేకంగా ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు చెప్పారు. కార్గో రవాణాను ఆర్థికంగా లాభసాటిగా మార్చడానికి, యు.ఎస్. లోని ఫెడెక్స్ లాగా, కార్గో కోసం ప్రత్యేక విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. పౌర మరియు రక్షణ కార్యకలాపాలలో డ్రోన్ పర్యావరణ వ్యవస్థ ఎంతో ముఖ్యమైందని, వ్యవసాయం, పారిశుధ్యం, శాంతిభద్రతలు, నిర్మాణం, భూ నిర్వహణ వంటి అనేక రంగాలలో డ్రోన్‌ల ఉపయోగాలు ఉన్నట్లు చెప్పారు. డ్రోన్ మౌలిక సదుపాయాలలో చురుకుగా పెట్టుబడులు పెట్టాలని పెట్టుబడిదారులు చూస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్నూలులో 300 ఎకరాలలో రూ. 2,000 కోట్లకు పైగా పెట్టుబడిని ఆకర్షించే డ్రోన్ సిటీని ఏర్పాటు చేస్తోందని గుర్తు చేశారు. రాబోయే కాలంలో దేశీయ మరియు అంతర్జాతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి కృషి చేస్తున్నామని, భోగాపురం ఎయిర్‌పోర్ట్ మరియు కొత్త ఎయిర్‌లైన్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అంతర్జాతీయ, దేశీయ కనెక్టివిటీని మరింత పెంచడానికి ఎయిర్‌లైన్స్‌తో చర్చిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఎయిర్‌లైన్ వచ్చే ఫిబ్రవరి నుండి మూడు ఎయిర్‌బస్‌లతో తమ కార్యకలాపాలను ప్రారంభిస్తుందన్నారు. చిన్న ఎయిర్‌లైన్స్ కూడా ప్రస్తుతం టైర్-2 మరియు టైర్-3 నగరాల మధ్య అద్భుతంగా వ్యాపారం చేస్తున్నాయని, కొత్తగా ఎయిర్‌లైన్ ప్రారంభించాలనుకునే వారికి మంత్రిత్వ శాఖ తరఫున అన్ని విధాలా మద్దతు ఇస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అంతకుముందు సిఐఐ ఏపీ అండ్ ఫౌండర్ ఫ్లూయింట్ గ్రిడ్ లిమిటెడ్ సిఈఓ మురళీకృష్ణ గన్నమణి, ఎయిర్ పోర్ట్స్ జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ జి.బి.ఎస్.రాజు పాల్గొని మాట్లాడారు.

## నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పర్యవేక్షణలో

# పటిష్ట బందోబస్తు మధ్య భాగస్వామ్య సదస్సు విజయవంతం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకముగా జరిగిన సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సును అన్ని శాఖల సమన్వయంతో, నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పర్యవేక్షణలో పటిష్ట బందొబస్తూ మధ్య ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతముగా భద్రత కల్పించారు. నగరానికి విచ్చేసిన పలు దేశాల ప్రతినిధులు, ప్రముఖుల కోసం పోలీసు సిబ్బందితో నిరంతర నిఘాతో, అన్ని భద్రతా చర్యలు చేపట్టారు సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సు జరిగిన వేదిక పరిసర ప్రాంతాలు, సదస్సుకు విచ్చేసిన దేశ,విధేశీ ప్రతినిధులు బస చేసిన ప్రముఖ హోటళ్ళను, నగరంలో పలు సంస్థల ప్రతినిధులు సందర్శించిన ప్రాంతాల వద్దా పూర్తి బందో బస్తు ఏర్పాట్లు చేసి ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణం వద్దా, ఎయిర్పోర్ట్ వద్దా, సదస్సుకు హాజరగు ప్రతినిధులకు వసతి కల్పించే హోటళ్ల వద్దా స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.దేశ,విధేశీ ప్రతినిధులు ప్రయాణించు మార్గాలలో రూట్ బందో బస్తులతో పాటూ వి.ఐ.పిలు ప్రయాణించు రహదారులూ, సదస్సు వద్దా పూర్తి నిఘాతో ఏ.ఎస్.సి, ఆర్.ఓ.పి లను నిర్వహించారు. నగరంలో ముఖ్య ప్రాంతాలలో పికెట్స్,గార్డులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను తనిఖీ చేశారు.నగర పోలీస్ కమిషనర్ పలు శాఖల నగర అధికారులతో పాటూ, రాష్ట్రఅధికారులతో సమావేశాలలో పాల్గొంటూ, సదస్సు జరిగిన సమయంలోనూ, ప్రతినిధులు పాల్గొన్న అన్ని కార్యక్రమాలను, వారి భద్రతా మరియు ఇతర ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఈ సదస్సు విజయవంతం కావడానికి కృషి చేశారు.నగరంలో పరిస్థితులకు అనుగుణంగా , ఎంతో పగడ్బంధీగా భద్రతా ఏర్పాట్లు చేసి, అనునిత్యం డ్రోన్లతో, సీసీటీవీ కెమెరాలతో, బాడీ వార్న్ కెమెరాలతో కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ యెటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతముగా భద్రత కల్పించారు.ముఖ్యముగా సీపీ చొరవతో ఫీల్డ్ డెస్క్, ట్రాఫిక్ డెస్క్, సర్వయిలెన్స్ డెస్క్, కాన్వోయ్ డెస్క్, డ్రోన్ డెస్క్, సెక్యూరిటీ డెస్క్, సోషల్ మీడియా డెస్క్, డాకుమెంటేషన్ డెస్క్, కమ్యూనికేషన్ డెస్క్, కమాండ్ డెస్క్ లను ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సజావుగా సాగేందుకు అస్త్రం యాప్ ను వినియోగించడం వంటి పలు చర్యలు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ఎటువంటి అవరోధాలు లేకుండా సజావు గా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతము చేస్తూ బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి సీపీ బాగ్చి ప్రత్యేక అభినందనలు తెలియపరిచారు. పోలీసులకు పూర్తిగా సహకరించి సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయడంలో భాగమైన నగర ప్రజలకు నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి కృతజ్ఞతలు తెలియజేసారు. సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సు భద్రత నిమిత్తం నగరానికి విధులు నిర్వహించడానికి వచ్చిన పలు జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది తమకు సీపీ బాగ్చి ప్రత్యేక చొరవ తీసుకొని అందించిన బస వసతుల ఏర్పాట్ల పట్ల, సమయానికి సరిపడా భోజన ఏర్పాట్ల పట్ల తమ హర్షం తెలియజేస్తూ సీపీ బాగ్చికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/15/2025 10:38 PM Page 1






## ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు వస్తువులు బహుకరణ

**రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త**

జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1987..88 సం. లో పదో తరగతి చదివిన 34 మంది పూర్వ విద్యార్థులు పాఠశాలకు అవసరమయ్యే రూ. 40 వేలు విలువైన 10 ఫ్యానులు, 10 కుర్చీలను హెచ్. యం. ఐ. డి. కె. వి. ప్రసన్న కుమారి, ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు అందరి



తరుపున సింగిరెడ్డి బుజ్జి, పెద్దాడ సత్యనారాయణ, అడపా వెంకటరమణ, దుర్గాప్రసాద్ అందజేశారు. అంటెండర్ వెంకట్రావుకు రూ. 10 వేలు సహాయాన్ని ఇప్పటికే ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి వారికొక లక్ష్యం నిర్ణయించుకొని ఆదిశగా వెళితే ఉన్నత స్థాయికి చేరుతారని అన్నారు. చదువు కోసం కేటాయించే సమయాన్ని వృధా చేయవద్దని అన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల సహకారాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో హెచ్. యం ప్రసన్న కుమారి, పూర్వ విద్యార్థులు ఎస్. బుజ్జి, పి. సత్యనారాయణ, ఏ. వెంకటరమణ, టి. దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పి. దేవుడు, జి. సూర్యనారాయణ, ఎస్. చినవెంకన్న దొర, సి. హెచ్. శ్రీనివాస్, ఎల్. సింహాద్రి, సి. హెచ్. దేవుడమ్మ, యం. చిన్నబ్బాయి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్డంగి శివాలయ జలపాతాలు వద్ద పర్యాటకుల సందడి

**రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త**



జడ్డంగి శివాలయ జలపాతాలు వద్ద కాకినాడ సమీప గొల్లపాలెం కాకతీయ కళాశాల విద్యార్థులు శనివారం సందడి చేశారు. జలపాతాలు వద్ద స్నానాలను చేసారు. 120 కి. మీ ప్రయాణం చేసి వచ్చామనే అలసట కూడా ఆనందంగా కొద్దిసేపు అప్రాంత మంతా తిరగడం జరిగింది. తదుపరి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామిని దర్శనం చేసుకొని పూజలను చేశారు. భోజనాలు చేసి తిరిగి ప్రయాణ మయ్యారు. ప్రిన్సిపాల్ పి. బాలకృష్ణరావు, లెక్చలర్లు కె. నాగబాబు, కె. నాగేశ్వరరావు, ఎస్. జోజిబాబు, పట్టాభి, 80 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు ప్రారంభం

**రంపచోడవరం నవంబర్ 15 ప్రభాతవార్త**



రంపచోడవరం మండలంలోని పెద్దగద్దాడ గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రం నుండి విర్చువల్ ఇనాగరేషన్ చేయడం జరిగింది. భగవాన్ శ్రీ బిర్సా ముండా జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 40 ఏకలవ్య పాఠశాలల్లో ఈరోజు



ప్రారంభోత్సవం చేయడం జరిగిందని రంపచోడ వరం ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డివిన్వి రమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంపచోడవరం జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, ఎంపీపీ బంధం శ్రీదేవి, సర్పంచ్ వడగల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల ఉద్యమ నేత బిర్షముండా

**- ఘన నివాళులు అర్పించిన టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్, పాండురంగస్వామి**

**పాడేరు,నవంబర్ 15, ప్రభాతవార్త**



బిర్సా ముండా జయంతి పురస్కరించుకొని అల్లూరి జిల్లా ముంచంగి మండలం దారెల పంచాయితీ హెడ్ క్వార్టర్స్ లో బిరసముండా చిత్రపటానికి స్థానిక సర్పంచ్ టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి పూలమాలలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి హక్కుల ఉద్యమ నేత బిరసముండా అని ఆదివాసి హక్కుల కోసమే కాకుండా స్వాతంత్ర ఉద్యమంలో భారతదేశ స్వాతంత్రం కోసం ఆదివాసుల పక్షం నిలబడిన నాయకుల్లో బిర్సముండా ఒకరని వారి త్యాగాలు మరువలేమని బిస్సా ముండా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి త్యాగం వృధా కానివ్వకుండా ఉద్యమకారులకు ఆయన ఎంతో స్ఫూర్తిదాయకమని కూటమి ప్రభుత్వంలో అధికారికంగా బిర్సా ముండా జయంతి వేడుకలు జరపడం ఎంతో సంతోషకరమని ఆయన త్యాగం ఆదివాసులకే కాకుండా బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన వ్యక్తి బిరసముండా అని ఈ సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ టిడిపి గ్రామపంచాయతీ అధ్యక్షులు శెట్టి గోపాలం సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు వైస్ సర్పంచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులు పరిజ్ఞానం పెంచుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

**హుకుంపేట, నవంబర్ 15,ప్రభాతవార్త**



గిరిజన రైతులు పరిజ్ఞానం పెంచుకొని కలిసికట్టుగా పనిచేస్తే అద్భుతాలు సాధించవచ్చునని కలెక్టర్ దినేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం మారుమూల ప్రాంతమైన గన్నేరు పుట్టు పంచాయతీలో ఏకలవ్య సంస్థ ఆధ్వర్యంలో పవర్ టిల్లర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులు కలిసికట్టుగా పనిచేసి స్వయం సమృద్ధి తో ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఏకలవ్య సంస్థ వారు చీకుమద్దిల, గన్నేరు పుట్టు రెండు పంచాయితీ గ్రామాల రైతులకు రెండు కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా పవర్ టిల్లర్లు 16 పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే కాకుండా ఏకలవ్య సంస్థ వారు గిరిజనులు ఆర్థికంగా ఎదుగుదల కోసం ప్రోత్సాహాలు అందిస్తుందని వాటిలో చెరువులు వాటర్ పైప్ లైన్లు, కిరాణా షాపులు టెంట్ హౌస్ లు నిర్వహించి వాటి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. అంతకుముందు మండల కేంద్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర ,స్వర్ణాంధ్ర భారీ ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు సికుమదుల సర్పంచ్ సూపూరు బొంజన్న ఎంపీడీవో మరియు ఏవో పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర..స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

**రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండల పరిషత్ కా ర్యాలయం, వెలుగు కార్యాలయాలు వద్ద శనివారం స్వచ్ఛఆంధ్ర..స్వర్ణ ఆంధ్రకార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగిందని ఎంపిడిఓ లోకుల యాద గిరేశ్వరరావు తెలిపారు. మండల పరిషత్ కార్యా లయ సిబ్బంది, వి.ఓఏలు, వెలుగు సిబ్బంది పాల్గొని కార్యాలయాలు ప్రక్కనే ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి సుదూరంగా పడవేశారు.



# ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంజి పర్యటన ఏర్పాట్లు..

**- భద్రతా ఏర్పాట్లు ప్రత్యేక దృష్టి సాధించాలి**

**- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త**

ఈ నెల 16వ తేదీ(ఆదివారం) ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంజి జిల్లాలో పర్యటించనున్నారని, ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బిర్సా ముండా విగ్రహావిష్కరణ మరియు బహిరంగ సభ ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతా తదితర ఏర్పాట్లపై శనివారం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంజి ఒడిషా నుంచి హెలిపాడ్‌లో ఉదయం12 గంటల ప్రాంతంలో లెగిసి పెల్లిలో దిగనున్నారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భోజన సత్కారాల స్వీకరించి మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో చింతలవీధిలో స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా విగ్రహ ప్రారంభోత్సవానికి హాజరుకానున్నారని, విగ్రహావిష్కరణ అనంతరం, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకి లెగిసిపల్లి వద్ద తిరిగి హెలిపాడ్ లో ఒడిస్సా కు బయల్దేరనున్నారు. ఈ కార్యక్రమం ఎన్జీవో ఆదివాసి కళ్యాణ్ ఆశ్రమం వాళ్ళ ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ పర్యటన నేపథ్యంలో పాడేరులోని కొన్ని విద్యా సంస్థలకు శనివారం సెలవు ప్రకటించారు. అధికారులు, సిబ్బంది ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, సభా ప్రాంగణం, వీవీఐపీలు ప్రయాణించే మార్గంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.

**సీఎం పర్యటన నేపథ్యంలో స్పెషల్ పోలీసు బలగాలను మోహరింపు, పర్యటించే ప్రదేశాలలో డ్రోన్స్‌తో నిఘా ఏర్పాట్లు,**

పాడేరు పట్టణంలోకి వచ్చే అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చెప్పాట్టాలన్నారు. విద్యుత్తు, త్రాగునీరు, పారిశుద్ధం నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, వైద్య ఆరోగ్యశాఖ అంబులెన్స్ సిద్ధం చేయాలని, అలాగే అగ్నిమాపక వాహనాన్ని సిద్ధం చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధం చేయాలన్నారు. శనివారం సాయంత్రం పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న సిఎం బహిరంగ సభావేదిక కలెక్టర్ దినేష్ కుమార్ ఎస్పీ అమిత్ బర్దర్,డిఎస్పీ సాహబాజ్ అహ్మద్,ఆర్డీఓ,లోకేశ్వరరావు ఇతర జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.





## జడ్డంగి శివాలయంలో రుద్రాభిషేకం.. భారీ అన్నదానకార్యక్రమం

**రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త**



జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామి ఆలయం శనివారం కార్తీక మాస ఉత్పన్న ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుండే రుద్రాభిషేకం పూజలను ప్రారంభించారు. మధ్యాహ్నం వరకూ పురోహితులు ఆంజనేయ శర్మ, సాంబశివరావులు శివస్వాములు, భక్తులతో వినాయకుని పూజ, మహాన్యాసం, నవరస ఫలాలతో అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమపూజ, సహస్రబిల్వార్చన పూజలను చేయించారు. గ్రామస్తులు, భక్తులు సహాకారంతో భారీ అన్న





ప్రసాద వితరణ కార్యక్రమం ఆలయకమిటీ, శివస్వాములు పర్యవేక్షణలో జరిగింది. సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. సుమారు 2 వేల మంది భక్తులు రుద్రాభిషేక పూజలను చూసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంతమంతా భక్తులతో నిండిపోయి, మహాశివరాత్రి పండుగలా ఉంది. చెరుకుంపాలెం కోదండ రామాలయ భజనమండలి సభ్యులు శివాలయ ప్రాంగణంలో భజనలను చేశారు.

## జిల్లాలో షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థసేవలు

**పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పరిధి షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మొస్య ప్రసన్న కుమారి తన సహా సిబ్బందితో తన కార్యాలయంలో మార్యాద పూర్వకంగా కలిసి తమ సంస్థ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాక్రమాలపై నిర్వహిస్తున్న ఉచిత అవగాహన కార్యాక్రమాలను వివరించారని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు. షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మొస్య ప్రసన్న కుమారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ఉన్న మండలాల పరిధి గ్రామాలలో సందర్శించి గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలు కాలానుగునంగా ఎదుర్కుంటున్న వ్యాధుల గూర్చి, ఆరోగ్య చికిత్సలపై సరైన అవగాహన లేక నిర్లక్ష్యం చేయుట గూర్చి, గర్భిణీలు తీసుకొనే పౌష్టికాహారం గూర్చి రక్తహీనత నివారణకు తీసుకొను జాగ్రత్తల గూర్చి, డోలి మోతల నివారణ గూర్చి మరియు ఇతర వైద్య సేవలపై తమ సంస్థ తరుపున గిరిజ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సేవలపై అవగాహన కార్యాక్రమాలపై వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మండలాల పరిధి గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు నిరక్షరాస్యులు అధికంగా ఉండటం వలన ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి సుదూర ప్రాంతం ఉండుట, అధిక గ్రామాలకు రోడ్డు వసతి లేక పోవుట మున్నగు సమస్యలు ఉన్నందున స్వచంద సేవా సంస్థల యాజమాన్యం స్పందించి గ్రామాలలో విరివిగా సందర్శించి ప్రభుత్వ శాఖ చేపట్టు వైద్య ఆరోగ్య కార్యాక్రమాలపైన, మాతా శిశు సేవల పైన, గిరిజన ప్రాంతంలో ప్రభాలే వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలపైన, విద్యార్థిని విద్యార్థులకు, గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యాక్రమాలు, సదస్సులు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యాక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్, షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మొస్య ప్రసన్న కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మా మండలాన్ని తిరిగి తెలంగాణలో కలపండి...

**- మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారామ్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించిన ఎటపాక అఖిలపక్ష నాయకులు**

**ఎటపాక, నవంబర్ 15, ప్రభాతవార్త**



రాష్ట్ర విభజన లోభాగంగా భద్రాచల రూరల్ ప్రాంతాన్ని ఆంధ్రా ప్రాంతంలో విలీనం అయిన ప్రాంతాన్ని తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కలపాలి అని ఎటపాక మండల అ ఖిలపక్ష నాయకులు శనివారం మాజీ పార్లమెంట్ సభ్యులు, బి.జె.పి మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి అజ్మీర సీతారామ్ నాయక్ ను హన్మకొండలో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు మండలంలో ప్రజలు పరిపాలన పరమైన సౌలభ్యం లేక జిల్లా కేంద్రం కు,డివిజన్ కేంద్రం కు వెళ్లాలంటే వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా విద్య,వైద్యం కోసం తెలంగాణ ప్రాంతాల మీద ఆధార పడాల్సి వస్తుందని అన్నారు. అసలు పోలవరం ముంపులో ఎటపాక మండలం 41.15 కాంటూరు లెవెల్ లో లేనందున్న తిరిగి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి యధావిదిగా భద్రాచలం రూరల్ మండలాన్ని తెలంగాణలో కలపాడానికి కృషి చేయాలని మాజీ ఎంపి, సీతారామ్ నాయక్ కు విన్నవించారు. స్పందించిన ఆయన రాష్ట్ర పునర్విభజన అనంతరం ఏడు వీలిన మండలాలను ఆంధ్రలో కలపడం అన్యాయమని అన్నారు. అనాడు ఎంపీగా ఉన్నప్పుడు నేను కూడా పార్లమెంట్లో ఈ విషయం పై చర్చించడం జరిగింది అని అన్నారు.అలాగే తప్పకుండా ఈ విషయం పై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాస్తానని కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు అని అన్నారు. ఎంపి ని కలిసిన వారిలో మూడే సతీష్ కుమార్ నాయక్,పూసం రాఘవయ్య, తానికొండ శ్రీనివాస్, గొల్లపల్లి శివబాబు,అపకా రాంబాబు ఉన్నారు.

## పాడేరు ఘాట్ రోడ్లో భారీ వాహనాల రాకపోకలు నిషేధం

**- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్**

**పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు పోలీసు స్టేషన్ పరిదిలోని చింతలవీధి నందు ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మ్మాజీ చేతులు మీదుగా స్వాతంత్ర సమరయోదుడు బిర్సా ముండ విగ్రహ ప్రారంబొత్సవ జరగనుందని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో జూనియర్ కాలేజీ ప్రాంగణంలో బహిరంగ సభ జరగనుందన్నారు.ఈ సందర్భంగా పాడేరు ఘాట్ రోడ్ నందు భారీ వాహనాల రాకపోకలు ను పూర్తిగా శనివారం సాయంత్రం 6 గంఖిల నుండి ఆదివారం సాయంత్రం 6 గంఖిల వరకు వరకు నిషేదించామని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు.అదేవిధంగాచింతలవీధి విగ్రహ పరిసర ప్రాంతాలలో మరియు సభా ప్రాంగణంలో, వి.వి.ఐ.పి. ప్రయాణించు మార్గాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించడం జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం కావునా ఈ నేపథ్యంలో క్రింది భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని దీనికి అన్నివర్గాల ప్రజలు సహకరించాలని ఎస్పీ అమిత్ బర్దర్ కోరారు.

## పెద్దగరువు గెడ్డలో మృతదేహం లభ్యం

**హుకుంపేట, నవంబరు 15, ప్రభాతవార్త**



హుకుంపేట మండలం కోట్నపల్లి పంచాయతీ లోగల,కొట్న పల్లి గ్రామానికి పెద్దగరువు గ్రామానికి మధ్య గుండా ప్రవహిస్తున్న గెడ్డలో శనివారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకు వచ్చిన మృతదేహమా లేక ఇంకేమైనా కారణాలతో కొట్టుకు వచ్చిన మృతదేహమో గాని పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. మృతదేహం గెడ్డలో ఉన్నటువంటి కొమ్మలకు చిక్కుకొని , పూర్తిగా ఉబ్బిపోయి గుర్తుపట్టలేనంత విధంగా ఉండటంతో పురుషుడా లేక మహిళ ఎవరనేది గుర్తుపట్ట లేనంత విధంగా మృతదేహం ఉంది. గెడ్డలో మృతదేహం ఉన్న ఆ చుట్టుపక్కల గ్రామస్తులు ఎవరు ఇంతవరకు గెడ్డ ప్రాంతమునకు వెళ్లి సమాచారం ఇస్తే ఎక్కడి తమ మెడకు చుట్టుకుంటుందోనని భయాందోళనకు గురైఉంటు నట్టు తెలిసింది.ఈ విషయమై స్థానిక పోలీసు సిబ్బందికి సమాచారం అందించడానికి ఫోన్ ద్వారా ప్రయత్నించగా అందుబాటులో లేదు. అయితే గెడ్డలో లభ్యమైన మృతదేహం ఎవరనేది వివరాలు తెలియాలి.

## కొత్త సచివాలయానికి పాత పాలన చిహ్నం! అధికారులు గాడ నిద్రలో ఉన్నారా?

**హుకుంపేట, నవంబర్ 15ప్రభాతవార్త**




మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సచివాలయంలో గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో కూడిన నవరత్నాల చిహ్నం ఉండటం అధికారులు తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ప్రభుత్వం మారి రెండేళ్లు దాటినా, కళ్లు తెరుచుకుని అధి కారులు గాడ నిద్రలో ఉన్నారా అంటూ పలువురా ఆరోపిస్తున్నారు. భవనాన్ని ప్రారంభించిన అధికారులు, గోడపై ఉన్న పాత నవరత్నాల బోర్డును, దానిపై ఉన్న పూర్వ ముఖ్యమంత్రి ఫోటోను తొలగించడం పూర్తిగా మర్చిపోయారు. ఈ సచివాలయ అధికారులకు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అన్నట్టుగా ఉంది ఇది అధికారుల పనితీరులో ఉన్న, జాప్యానికి ,నియమ నిబంధనల పట్ల వారికున్న నిర్లక్ష్యాన్ని కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. కొత్తగా నిర్మించిన ప్రభుత్వ భవనంపై, పాత పాలక వర్గం చిహ్నం ఉండటం ఏ మాత్రం సరికాదని, ఇది ప్రొటోకాల్ ఉల్లంఘన కిందకు వస్తుందని అధికార పార్టీ రాజకీయ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయం భవనం అంటే, ప్రస్తుత పాలన యొక్క ఆశయాలను, విధానాలను ప్రతిబింబించాలికానీ, ఇక్కడ హుకుంపేట అధికారులు మాత్రం తాము ఇంకా పాత పాలనలోనే పనిచేస్తున్నామనే సందేశాన్ని స్పష్టంగా ఇచ్చారు. అధికారులకు కనీస స్పృహ లేదా భవనం ప్రారంభోత్సవానికి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరైనప్పటికీ, వారిలో ఒక్కరు కూడా ఈ పాత బోర్డును, ఫోటోను గమనించకపోవడం శోచనీయం మరియు అధికార అంధత్వానికి నిదర్శనం. నూతన సచివాలయం ప్రారంభించే ముందు దాని చుట్టుపక్కల వాతావరణాన్ని, రాజకీయ చిహ్నాలను పరిశీలించి, ప్రస్తుత ప్రభుత్వానికి అనుగుణంగా మార్పులు చేర్పులు చేయాలన్న కనీస జ్ఞానం కూడా ఈ అధికారులకు లేకపోవడంపై అధికార ప్రజాప్రతినిధుల సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరుపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేస్తామని పలువురు ప్రజా ప్రతినిధులు తెలిపారు.

## పాడేరులో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త**







జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సంద ర్భంగా పాడేరు గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ నాయకులైన ఎస్సార్ రంగనాథన్ మరియు పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి స్మరించుకోవడం జరిగిందని పాడేరు గ్రంథా లయ అధికారి వి.మానస పేర్కొన్నారు.శనివారం గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తక ప్రదర్శన,, పుస్తక ప్రదర్శన యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు గ్రంథాలయ అధికారి మానస వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థిని విద్యార్థులు గ్రంథాల అధికారి మానస,పాడేరు హై స్కూల్ హెచ్ఎం విశ్వ ప్రసాద్,టీచర్ సూర్య కుమారి,విద్యార్డులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

**రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త**



విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ శనివారం తెలిపారు. అయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోతరగతి చదువుతున్న కొక్కుల సందీప్ సరిగ్గా చదవలేదని, రాజవొమ్మంగి ఆశ్రమోన్నత పాఠశాలలో ఇటీవల నానమ్మ మరియ్యమ్మ చేర్చడం జరిగింది. ఈనెల 10 తేదీన ఎవ్వరికీ చెప్పకుండా వెళ్లిపోవడంతో ప్రధానోపాధ్యాయులు, కుటుంబీకులు వెతికినా ఆచూకీ లేక పోవడంతో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్. ఐ శివకుమార్ తెలిపారు. విద్యార్థి ఆచూకీ తెలిస్తే వెంటనే 9440 900765కు తెలియజేయాలని ఎస్. ఐ అన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/15/2025 10:37 PM Page 1






## ఉపమాక వెంకన్నకి కార్తీక శోభ.!

### - తరలి వచ్చిన భక్తులు,చిన్నారులు..







**నక్కపల్లి,ప్రభాతవార్త**

మండలం లోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసము బహుళ ఏకాదశి శనివారం పర్వదినం సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కార్తీక శోభను సంతరించుకుంది. గోవింద నామస్మ రణతో మారుమొగింది. కొండపైనున్న మూలవిరాట్ స్వామివారికి తెల్లవారుజామున 5 గంటలకు అర్చకులు విశేష అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు నారద మహాముని ప్రతిష్టితమైన వేణుగోపాలస్వామి వారి సన్నిధిలోను ఉపాలయములలోను నిత్య పూజా కార్యక్రమంలో నిర్వహించిన తర్వాత భక్తుల అందరికీ దర్శన సౌకర్యం కల్పించారు. శనివారము కార్తీక మాసముతో కూడిన ఏకాదశి పర్వదినం కూడా కలిసి రావడంతో సుదూరు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కిటకటలాడింది. కోటవురట్ల గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు విద్యాసంస్థకు చెందిన సుమారు 300 మంది విద్యార్థినీ, విద్యార్థులు చేసిన గోవింద నామస్మరణ పలువురిని ఆకర్షించింది. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులు స్వామివారి సన్నిధిలో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు స్వామివారి విశిష్టతను వారికి తెలియజేశారు.



## ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### - కమిషనర్ ప్రసాదరాజు..

**ఎలమంచిలి, నవంబర్ 15, ప్రభాతవార్త**



పట్టణంలోని సన్యాసమ్మ చెరువు వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే కార్యక్రమంలో వ్యక్తిగత పరిశుభ్రత కమ్యూనిటీ పరిశుభ్రత అంశంపై మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సన్యాసమ్మ చెరువు వద్ద మెగా క్లీనింగ్ డ్రైవ్ చేపట్టి జంగిల్ క్లియరెన్స్, ప్లాస్టిక్ చెత్తను శుభ్రం చేశారు. 13 సచివాలయాల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు కాలేజీల్లో వ్యక్తిగత కమ్యూనిటీ పరిశుభ్రత అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, శివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## మంత్రి నాదెండ్ల మనోహర్‌లను కలిసిన "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విశాఖలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సిఐఐ భాగస్వామ్యల సదస్సుకు వచ్చిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ ను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కి సంబంధించి పలు విషయాలు ఆయనతో మాట్లాడారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఒక రాజకీయ గ్రంథకర్తని, అటువంటి వ్యక్తి దగ్గర నేర్చుకోవలసినది.. తెలుసుకోవలసినది ఎంతైనా ఉందని ,ఆయనతో మాట్లాడిన సందర్భంలో పలు విషయాలు మాట్లాడుతున్నప్పుడు అర్థమవుతుందని శివ దత్ ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ అన్నారు.

## పలు గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**నక్కపల్లి, ప్రభాతవార్త**




ఎస్. రాయవరం మండలం లోని పలు గ్రామ పంచాయతీలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ పి.మీనాకుమారి సైతారు పేట గ్రామపంచాయతీల పరిధిలో జరిగిన స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు.డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ ఆధ్వర్యంలో చిన గుమ్ములూరు,రామయ్యపట్నం, పెట్టు గొల్లపల్లి గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛత కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులుఅల్లు ప్రశాంతి, నరసింహ మూర్తి,తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రతసామాజిక పరిశుభ్రత అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వారిచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.

## ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**



అనధికారిక పార్కింగ్ స్థలాలలో నిలిపిన వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అనకాపల్లి టౌన్ పరిధిలో గల ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ఆర్టీసీ కాంప్లెక్స్, ఎన్టీఆర్ ఏరియా హాస్పిటల్, రైల్వేస్టేషన్ మొదలగు పబ్లిక్ ప్లేస్ లలో అనధికారిక పార్కింగ్ పెడుతున్న వాహనాలకు ట్రాఫిక్ సీఐ ఎం. వెంకట నారాయణ, ఎస్ఐ డి. శేఖరం ప్రత్యేకమైన తనిఖీలు నిర్వహించి 31 వాహనాలకు 1535 రూపాయల చొప్పున 20,085 రూపాయలు జరిమానా విధించారు. ప్రజల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో గత కొంతకాలంగా ఫైన్స్ విధించడం జరుగుచున్నదని సీఐ తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని ఆయన కోరారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు

**చోడవరం, నవంబర్ 15, ప్రభాతవార్త**



స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా శనివారం చోడవరం ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వార్డులలోనూ ఆవరణలోనూ తిరిగి పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించారు. ఎమ్మెల్యే కూడా చీపురుపట్టి ఊడ్చారు. నిత్యం అనేకమంది రోగులు రాకపోకలు సాగించే ఈ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండాలన్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలోటౌన్ ప్రెసిడెంట్ యర్రం శెట్టి చిన్న, హాస్పిటల్ కమిటీ ఛైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు , హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ పప్పు శ్రీను, బొబ్బిలి ఈశ్వరరావు, బాలిపోయిన దేవుడు, డాక్టర్ దినేష్, టిడిపి యువసేన కోటేశ్వరరావు, వార్డ్ మెంబర్ హరి , ఎంపీటీసీ రూపా దేవి చిన్న, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాస్, పిఎసిఎస్ ఛైర్మన్ గూనూరు మూలి నాయుడు, పార్థు రాజు,గుమ్మలా సత్తిబాబు , గూనూరు పెద్దఅచ్చి బాబు , మాదిరెడ్డి జోగి నాయుడు, ఎరికిరెడ్డి కోటి ,గూనూరు కనకమహాలక్ష్మి , కాంట్రాక్టర్ సత్తిబాబు, కిలపర్తి శ్రీను, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అమర్నాథ్‌ను కలిసిన చోడవరం వైకాపా నాయకులు

**చోడవరం, నవంబర్ 15, ప్రభాతవార్త**



చోడవరం మండలంలో కొత్తగా నియామకమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అనుబంధ సంస్థల ప్రతినిధులు శనివారం జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథను మర్యాదపూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నే తవైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించిన ఈ కమిటీలో చోడవరం మండల అధ్యక్షుడు శరగడం సిమ్మి నాయుడు, చోడవరం పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ సత్య, పట్టణ యూత్ అధ్యక్షునిగా గునూరు రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాడి అప్పారావు, మండల యూత్ అధ్యక్షడు పల్లా ధనాజీ, రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శిగా గూనూరు రామచంద్ర నాయుడు తదితరులు అమర్నాథను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అమరనాథ్ సాలులతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ పార్టీ నాయకులు అంతా సమన్వయంతో చిత్తశుద్ధితో పనిచేయాలని తనతో నడిచిన నాయకులకు కార్యకర్తలకు నేనెప్పుడూ అండదండలుగా ఉంటానని అందుబాటులో ఉంటాను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఏడువాక సత్యారావు, జిల్లా యూత్ ప్రెసిడెంట్ వెంకటేష్, ఎంపీటీసీ అరుణ, ఎంపీపీ గాడి కాసులమ్మ, పల్లా నర్సింగ్ రావు, బొడ్డు శ్రీరామమూర్తి, వేచలపు ప్రకాష్, నారాయణమూర్తి, చోడవరం మండల పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్సనల్ కమ్యూనిటీ అండ్ హైజిన్‌పై అవగాహన


**చోడవరం, నవంబర్ 15, ప్రభాతవార్త**




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం పర్సనల్ కమ్యూనిటీ అండ్ హైజిన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి ప్రారంభించారు. ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" మూడవ శనివారం కార్యక్రమములో భాగంగా "పర్సనల్ కమ్యూనిటీ అండ్ హైజిన్ " గాంధీ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డాది పిహెచ్సి డాక్టర్ ఎన్ మాధవి ఇతర స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఈ హైజిన్ కార్యక్రమాలపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలకు ప్రత్యేకంగా వారి నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల క్యాంపస్ మొత్తము ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ అద్యాపకులు వి. అప్పలనాయుడు, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ మళ్ళీ బాబు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి. మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ కృష్ణారావు , డాక్టర్ రాధాకృష్ణ, వెంకటేష్, రామలక్ష్మి, కోమల, సరస్వతి, కామర్స్ శ్రీనివాసరావు, కెమిస్ట్రీ సంతోష్, ఇతర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా శత చండీయాగ రాట మహోత్సవం..

**అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**



శ్రీ శివ పంచాయతన సహిత శత చండీయాగ రాట మహోత్సవం రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రేజేటి శ్రీరామచార్యులు నేతృత్వంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు రేజేటి చక్రవర్తి ఆలోచనల రూపంగా విశ్వశాంతి ఆకాంక్షిస్తూ ఈ నెల 29 శనివారం నుండి డిసెంబర్ 8 సోమవారం వరకు జరిపే శత చండీ యాగ మహోత్సవం రాట ముహూర్తంతో నేటి నుండి యాగ పనులకు రేజేటి కన్నబాబు, చక్రవర్తి, మారుతి సోదరులు శ్రీకారం చుట్టారు. ముందుగా రామాచార్యులు సారధ్యంలో విక్వసేన పూజ తో మొదలైన, పూజా కార్యక్రమాలు అనంతరం యాగశాలకు కావలసిన 16 రాటలను మహిళలు సంయుక్త కాలేజీ ప్రాంగణానికి తీసుకువెళ్లి పసుపు కుంకుమలు దిద్ది అలంకరించగా రామాచార్యుల పూజా కార్యక్రమంతో రాట ముహూర్తం గావించారు. సంయుక్త విద్యా సంస్థల అధినేత దొడ్డి గోవిందరావు, దొడ్డి మహేష్, దొడ్డి రవి ఓబులరెడ్డి తిమ్మ పాత్రుని వాసు తదితరులు తొలిరాటను వేశారు. ఈ సందర్భంగా రామాచార్యులు మాట్లాడుతూ రానున్న కాలం ప్రకృతి వైపరీత్యాలు, ప్రస్తుత కాలమాన ప్రకారం పరిస్థితులు అసలు బాగోలేవన్నారు. ఇది కేవలం రాష్ట్రానికి దేశానికి సంబంధించింది కాదని ప్రపంచమే ఇబ్బంది పడే పరిస్థితులు గోచరిస్తున్నాయన్నారు. ఈ మాట తాను చెప్పటం లేదని జ్యోతిష్య గ్రంథాలు తెలుపుతున్నాయన్నారు. జరగబోయే మంచినైనా చెడునైన మనము ఏమీ చేయలేమని కానీ ఎండకు సేద తీరడానికి గొడుగు వేసుకున్నట్లే కొంత ప్రజా సంక్షేమానికి ఉపశాంతి కలగడానికి మన వంతు ప్రయత్నం గా చక్రవర్తి ఈ యాగాన్ని తలచడం దానికి మీరంతా కలిసి ముందుకు రావడం ఆనందించ వలసిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరాజు, మంగారపు సూరిబాబు, ఆకుల వెంకట అప్పారావు, చలమాజీ,ప్రసాద్, ఓబుల రెడ్డి సతీమణి లక్ష్మి, మంగారపు రమణాజీ,కళావతి,భవాని యల్లపు శ్రీవాణి,మాలతి,కోడూరు పాపాయి,జి. సత్య,రాజి కనకల గౌరీ,మణి,మంగావతి,గౌరీ భక్తబృందం పాల్గొన్నారు.

## కాల్వ పనులు ప్రారంభం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పట్టణంలోని చేనేత కాలనీలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా భవిష్యత్తులో ముంపు గురికాకుండా హెటిరో సి ఎస్ ఆర్ నిధుల నుంచి సుమారు 100 మీటర్ల కాలువ నిర్మాణ పనులుకు శనివారం ఉదయం మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెటిరో సంస్థ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి కాలనీవాసులు పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే కాల్వపనులకు ముందుకు రావడం సంతోషమని నానాజీ అన్నారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ వీసం రాజు ,మాజీ సర్పంచ్ మన బాల తాతారావు, వార్డు సభ్యులు మామిడి వరహాలు బాబు, గొడుగుల బంగార్రాజు ,మహేష్ ,చేనేత సొసైటీ నాయకులు ఉన్నారు.

## అభివృద్ధికి బాటలు వేస్తున్న "హెటిరో, డెక్కన్" పరిశ్రమలు..!

### - వారి సేవలు విలువైనవి "కొప్పిశెట్టి, వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గం సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులను స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకొని ఆ గ్రామ ప్రజలకు ఉపయోగపడేటట్లు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్నహెటిరో, డెక్కన్ పరిశ్రమల యాజమాన్యాలు అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు నడుస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోనే అతిపెద్ద వారపు సంతగా పేరు ఉన్న నక్కపల్లి వారపు సంత ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి పాకలు దగ్ధమైన విషయం పాఠకులకు తెలిసినదే.! ఆ సమయంలో స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తెలుసుకోవడం పక్కాగా షెడ్లు నిర్మించాలనే ఆలోచనకు రావడం అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలసి పరిశీలించి వ్యాపారుల పరిస్థితిని అడిగి తెలుసుకుని భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పక్క షెడ్ల నిర్మిస్తామని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర హోం మంత్రి అనిత కార్యరూపం దాల్చారు. ఈ మేరకు శనివారం ఉదయం రాష్ట్ర హోమ్ మంత్రి ఆదేశాల మేరకుహెటిరో, డక్కన్ పరిశ్రమలు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా 50 లక్షల రూపాయలు కేటాయించడంతో సంతోషం వ్యక్తం చేసిన స్థానిక ప్రజాప్రతినిధులు ,నాయకులు సంత నిర్వాహకులు, నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఉదయం పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి తదితరులు చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్, నానాజీ లు మాట్లాడుతూ హెటిరో, డెక్కన్ పరిశ్రమల యాజమాన్యాలు పాయకరావుపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన వేపట్టబోతున్న అభివృద్ధి కార్యక్రమాలకు వారిని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఒక్క నక్కపల్లి మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఛైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో విద్య, వైద్యం, త్రాగునీరు, రహదారులు విషయంలో ముందుకొస్తున్న తీరుకు వెలకట్టలేమని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, హెటిరో, డెక్కన్ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ వీసం రాజు ,పట్టణ దేశం అధ్యక్షులు అడ్డూరి లోవరాజు ,టిడిపి మండల నాయకులు అయినంపూడి అప్పలరాజు, టిడిపి సీనియర్ నాయకులు దేవరపు కొండలరావు, నానేపల్లి రాఘవులు, కొప్పిశెట్టి జగదీష్, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, గ్రామానికి చెందిన అడ్డూరి సోమేశ్, పచ్చిపులుసు నాగేశ్వరరావు, ముఠా కార్మికుల సంఘం నాయకులు అప్పారావు తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయంలో ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విజ్ఞాన సంపద నిలయాలు గ్రంథాలయాల యాలనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. బాలాజీ అన్నారు. నక్కపల్లి మండలం చిన దొడ్డి గల్లు శాఖా గ్రంథాలయంలో శనివారము 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటైన పుస్తక ప్రదర్శన లో జాతీయ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలు, పిల్లల కథలు, జనరల్ నాలెడ్జ్, తెలుగు ఇంగ్లీషు డిక్షనరీలు, స్పోకెన్ ఇంగ్లీష్, సులభంగా హిందీ నేర్చుకోవడం చందమామ వంటి నీతి కథల పుస్త కాల ను ప్రదర్శనలో ఉంచడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. పుస్తకము చదవడం వలన కలిగే ఉపయోగాలను, ప్రతి విద్యార్థి తెలుసుకొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గ్రంథాలయాధికారి జనార్దన్ మాట్లాడుతూ రీడర్స్ ఆన్ డిమాండ్ పేరుతో పాఠకులు కోరిన పుస్తకాలను అందుబాటులో ఉంచామని, వివిధ పోటీ పరీక్షలకు వెళ్లేవారు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వి. రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/15/2025 10:38 PM Page 1



## చోడవరంలో రెండవ రోజు గ్రంధాలయ వారోత్సవాలు



**చోడవరం, నవంబర్ 15, ప్రభాతవార్త**

చోడవరం శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలు సందర్భంగా రెండవ రోజు డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు క్విజ్ పోటీల్లో శ్రీవిజ్ఞాన్ స్కూల్ మొదటి బహుమతి, రెండవ బహుమతి ఎస్ఎస్పీ జూనియర్ కాలేజ్, మూడవ బహుమతి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు శాఖ గ్రంథాలయ ఇన్చార్జి అధికారిని జోగేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో లెక్చరర్ కే రాధాకృష్ణ పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వర్ణ ఆంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర

**గొలుగొండ నవంబర్ 15, ప్రభాతవార్త**




స్వచ్ఛమైన గ్రామాల తోటే పల్లె ప్రగతి సాధ్యమని మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణమూర్తి కలిసి అన్నారు. జోగుంపేట హైస్కూల్లో ఇంచార్జ్ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తో కలిసి నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని శుభ్రత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటించి చేతులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రపరుచుకోవాలని హ్యాండ్ వాష్ వద్ద విద్యార్థులంతా చేతులు శుభ్రపరచుకునే కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల్లో మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఏ ఎల్ పురంలో సర్పంచ్ లోచుల సుజాత స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని కార్యదర్శి శ్రీనివాస్ రావు తో కలిసి పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీధులను రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా పరిశుభ్రగా ఉంటాయి అన్నారు. చీడిగుమ్మల గ్రామపంచాయతీలో కార్యదర్శి గౌరీ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో స్థానిక పారిశుధ్య కార్మికులు సచివాలయం సిబ్బందితో కలిసి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో క్లాత్ మిత్రలు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు బొడ్డు జమీలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే

**గొలుగొండ నవంబర్ 15, ప్రభాతవార్త**



ఎన్ గడప పాలెం..సుద్దలపాలెం గ్రామాల్లో వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ ట్యూషన్ సెంటర్లో ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే నిర్వహించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్ల విభాగంలో విద్యార్థిని విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. టీచర్లు ధనలక్ష్మి ప్రసాదు ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు వారికి వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు ఈ కార్యక్రం లో ప్రజా సంఘాలు నాయకులు చిరంజీవి శివ మల్లేష్ రాంబాబు విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం మాట్లాడుతూ పిల్లలు ఎప్పటి నుండే మంచివైపు అడిగేయాలని మంచి విద్యను వైపు వెళ్లాలని ఉన్న స్థాయికి ఎదగాలని అన్నారు రాణించాలని అన్ని రంగాల్లో కూడా ముందుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**గొలుగొండ నవంబర్ 15, ప్రభాతవార్త**



గ్రంథాలయం వారోత్స వాల్లో భాగంగా రెండవ రోజు ప్రదర్శన సభ్యత్వ శాఖ కార్యక్రమం గ్రంథాలయ అధికారిణి వర లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా వారోత్సవాల్లో జరిగే ముఖ్యమైన అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ చిత్రలేఖన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలో పర్యవేక్షణగా ఎంపీ స్కూల్ ఉపాధ్యాయులు కె రామకృష్ణ, హైస్కూల్ ఉపాధ్యాయులు వి దేవి, జి రాజేశ్వరి, ఏపీ జి ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా చిత్రలేఖన నిర్వహించారు. వీరిలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన వారికి ముగింపు కార్యక్రమంలో ప్రశంస పత్రాలు బహుమతులు అందజేయడం జరుగుతుందని గ్రంథాలయ అధికారిని వరలక్ష్మి తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారు సప్లై చేసిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు మెంటల్ ఎబిలిటీ పరీక్షకు అవసరమైన మెటీరియల్ పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఆరుమిల్లి ఆదిలక్ష్మీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మరిచెర్ల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు టి. బొజ్జియ్య, మండల అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు మైలబోయిన రాంబాబు, గొలగాని శ్రీను,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జడ్డంగి జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల,లాగరాయి పాఠశాలల విద్యార్థులకు కూడా ఇవ్వడం జరిగిందని బొజ్జయ్య అన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణ 3వ వర్ధంతి

### - పాల్గొన్న కృష్ణ మహేష్ అభిమాన సంఘం అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు



**పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త**

సూపర్ స్టార్ కృష్ణ 3వ వర్ధంతి సందర్భంగా హీరో సుమన్ ముఖ్య అతిధిగా విచ్చేసి కృష్ణ సౌదర్యాని అభిమాను లందరితో పంచుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి కృష్ణ మహేష్ అభిమాన సంఘం అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు హాజరై సూపర్ స్టార్ కృష్ణకి నివాళ్లు హార్పించారు. కార్యక్రమంలో ప్రముఖ హీరో సుమన్ 700 ల చిత్రాలకు పైగా వివిధ పాత్రలలో నటించిన సుమన్ కీ అల్ ఇండియా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ అభిమానుల విశిష్ట వ్యక్తి పురస్కార ప్రదానం చేసారు.అలాగే స్థానిక నిర్మాత, మాజీ మ్మెల్యే అంబికా కృష్ణ, మరియు కృష్ణతో ఎక్కువ సినిమాలు చేసిన నిర్మాతలు నివాళ్లు అర్పించారు.

## బిర్సాముండాకు సిపిఐ ఘన నివాళులు

**పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న బిర్సా ముండా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జల్లి రాజుబాబు మాట్లాడుతూ బిర్సా ముండా 1875 నవంబర్ 15న జార్ఖండ్ లోని ఖుంతీ జిల్లా, ఉలిహతు గ్రామంలో జన్మించాడని, ఆయన చిన్నతనం లోనే అప్పటి ప్రజాఉద్యమాలకు ఆకర్షతులై బ్రిటీష్ నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటాలలో పాల్గొనేవాడని, ఆయన19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార్ఖండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 1897 నాటికీ అయనకు 22 ఏళ్ల వయసు. ఆ వయస్సులోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారని,1894 అక్టోబరు 1న బిర్సా ముండా అక్కడి ముండాలందరినీ సమీకరించి బ్రిటిష్ వారి నుండి పన్ను మాఫీ కోసం ఒక ఉద్యమాన్ని ప్రారంభించారని రాజబాబు గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అమర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్య క్షులు వంతల కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు సిదారి జగదీష్ వంతల సంతోష్ పాంగి ఏషాక్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఆశ్రమ పాఠశాల బాలిక ఎంపిక

**వి.ఆర్.పురం, నవంబర్ 15, ప్రభాతవార్త**



జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు మండలంలోని సోములగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల 9 వ తరగతి బాలిక మడకం. సురేఖ ఎంపికైంది. ఈ మేరకు శనివారం స్థానిక ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయినిలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సురేఖ ను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మడకం భద్రమ్మ, పూరి.శివకుమార్‌లు మాట్లాడారు. ఈ నెల 4,5,6 తేదీలు మూడు రోజులపాటు విజయవాడ లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 33 కేజీల విభాగంలో సురేఖ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, బంగారు పతకం కైవసం చేసుకోవటం జరిగిందన్నారు. జనవరి మొదటి వారంలో దేశ రాజధాని ఢీల్లీ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో సురేఖ పాల్గొనుందని చెప్పారు. రాష్ట్ర స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ మీట్ లోను ప్రతిభ చాటిన బాలికలు బిర్సా ముండా 150 వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 10,11,12 తేదీలలో విశాఖపట్నం రుషికొండ గీతం యూనివర్సిటీ లో రాష్ట్ర స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. రాష్ట్ర స్థాయిలో జరిగిన వ్యాస రచన పోటీల్లో ఇదే పాఠశాలకు చెందిన 6 వ తరగతి విద్యార్థిని ముచ్చిక.హరిణి ద్వితీయ స్థానం సాధించింది. అలాగే రాష్ట్ర స్థాయి డ్రాయింగ్ పోటీల్లో 7 వ తరగతి విద్యార్థిని వంజం.అమూల్య తృతీయ స్థానం సాధించారని, ప్రధానోపాధ్యాయురాలు సునీత అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాఠశాల పేరును నిలబెట్టిన విద్యార్థినిలను స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వెంకటరెడ్డి, లక్ష్మీ, రమాదేవి, వీర్రాజు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా గౌరీ పరమేశ్వరుని అనుపు ఉత్సవం

**పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త**



శ్రీ గౌరీ పరమేశ్వరుని అనుపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పాడేరు జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న గౌరీ పరమేశ్వరుని మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అణుపు ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో కొలువుదీరి ఉన్న శ్రీ గౌరీపర మేశ్వరుని విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించి అనుపు సందర్భంగా భారీ ఊరేగింపు పాడేరు పట్టణంలో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా నెలవేశాలు,థింసా నృత్యాలతో మందుగుండు సామాగ్రి కాల్చుతూ ఘనంగా అనుపు నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.ఈ ఆనుపు కార్యక్రమంలో పాడేరు గౌరీ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు కొణతాల సతీష్,ఎల్లపు మోహన్, కొణతాల ప్రశాంత్, సరిస మధు, సాయి, మధు సాయి, సూరిబాబు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## జన జాతీయ గౌరవ దివాస ఉత్సవాలు

*- మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ రాహుల్ కురాన*

*- గిరిజనులు తెలివి ధైర్యం, మంచి నడవడిక కలవారు*

*పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ*

**పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త**



జన జాతీయ గౌరవ దివాస్ మహోత్సవాలు గిరిజనుల స్వాతంత్ర సమరయోధుల జ్ఞాపకార్థం భారతదేశం యావత్తు జరుపుకుంటుందని మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ రాహుల్ పురానా పేర్కొన్నారు. శనివారం స్థానిక సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో 150 వ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ రాహుల్కురానా కు ఘన స్వాగతం పలికారు. ముందుగా సమీకృత గురుజనాభివృద్ధి సంస్థ ఆవరణలో బిర్సా ముండా విగ్రహానికి ముఖ్యఅతిథి, ఐటీడీఏ పీవో పూలమాలలు వేసి నివాళులు అర్పించి అక్కడ నుంచి గిరిజనుల నృత్యాలతో ఐటీడీఏ సమావేశం నందు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు ముందుకు తీసుకు వచ్చిందని తెలిపారు. గిరిజనులందరూ సంక్షేమ పథకాలు తెలుసుకొని అభివృద్ధి వైపు పయనించాలని ఆకాంక్షించారు. విల్నరబుల్ పివి టీజీ గ్రామాల ప్రత్యేక అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో ధర్తీ అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలియజేశారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ మాట్లాడుతూ గిరిజనులందరూ తెలివి ధైర్యం, మంచి నడిబడికి కలవాలని పేర్కొన్నారు. జన జాతీయ గౌరవ దివాస్ ఉత్సవాలు దేశాన్ని అన్ని విధాల ముందుకు తీసుకుని వెళ్లే గిరిజనుల ప్రజలకు ఇస్తున్న గౌరవం అని తెలిపారు. ఈ ఉత్సవాలు నవంబర్ 1 నుండి 15వ తారీకు వరకు వివిధ కార్యకలాపాలతో ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ ఉత్సవాలలో దాదాపు 3 వేల ఈవెంట్స్ నిర్వహించామని తెలిపారు. అందులో భాగంగా గిరిజనులలో స్వాతంత్ర సమరయోధుల గురించి తెలుసుకోవడం, గిరిజనుల ఆచారాలు సంస్కృతులు తెలుసుకోవడం వాటిపై చిత్రలేఖన పోటీలు నిర్వహించడం, గిరిజనుల తో మోక పార్లమెంటరీ నిర్వహించడం, గిరిజనులు వైద్య పద్ధతులు తో కలిసి ఆధునిక పద్ధతులు నేర్చుకునే విధంగా వర్క్ షాప్స్ కండక్ట్ చేశామని తెలియజేశారు. గిరిజనలందరూ ధైర్యంగా ముందుకు వచ్చి ఇక్కడ పండే ముడి సరుకులతో వ్యాపారాలు చేయవచ్చని దానికి కావలసిన సహకారం ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. గిరిజనులు చదువుకొని ఇక్కడే ఉద్యోగం చేయాలి అనే పట్టుదల వీడి దేశం నలమూలల మన ఉనికినీ తెలియజేస్తూ అభివృద్ధి చెందచ్చని సూచించారు. జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు తోడ్పడతాయని వాటితో పాటు ప్రజలు సహకరించి అభివృద్ధి పయనం వైపు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానమంత్రి కార్యక్రమాన్ని వీడియో లో వీక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర జానపద నృత్యం చైర్మన్ గంగులయ్య, గిరిజనుల మోర్చా భారతీయ రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, పాడేరు ఎంపీపీ రత్న కుమారి, ఐటీడీఏ పరిపాలన అధికారి హేమలత, జిల్లా అధికారులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం ఎంతో అవసరం

*- రాష్ట్రప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్*

*- చింతపల్లిలో అల్లూరి జిల్లా విలేకరులకు పునశ్చరణ తరగతులు*

**పాడేరు, నవంబర్ 15, ప్రభాతవార్త**






నేటి సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం ఎంతో అవసరమని ఏ.పీ.,ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. సి.ఆర్.మీడియా ( ప్రెస్ అకాడమీ) ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే చింతపల్లి ప్రెస్ క్లబ్ సారధ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామీణ ప్రాంత విలేకరుల పునశ్చరణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు.స్థానిక చింతపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రెండు రోజులు పాటు నిర్వహించనున్న పునశ్చరణ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించి నసి.ఆర్.మీడియా, అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎప్పుడు నిత్య అభ్యాసకులుగా విషయ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని సూచించారు. లీడర్ పత్రికా సంపాదకులు వి.వి.రమణమూర్తి పరిశోధనాత్మక జర్నలిజం విధి విధానాలను పరిశోధనాత్మక విశ్లేషణలు వార్తల సేకరణపై వివరించారు.ఆంధ్ర యూనివర్సిటీ హెడ్.ఆఫ్.ది డిపార్ట్మెంట్ రిటైర్డ్ జర్నలిజం అధ్యాపకులు బాబి వర్ధన్, క్రైమ్,వార్తల్లో పాటించాల్సిన మెళకువలు, ఏ.ఏ వార్తలు క్రైమ్ వార్తలు పరిధిలోకి వస్తాయనే విషయాలను విపులంగా వివరించారు.ఐజేయు సెక్రటరీ జనరల్,సీనియర్ పాత్రికేయులు నుండి సోమసుందర్ జర్నలిజం లో నైతిక విలువలు, జర్నలిస్టులు అవలంబించాల్సిన విధి విధానాలు కూలంకషంగా వివరించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.సతీష్,డి పద్మరాజు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షలు వనరాజు, ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి కే.ఏ.రాజు, ఏ.పీ.యూడబ్ల్యూ.జే రాష్ట్ర కార్యదర్శి సిహెచ్బిఎల్ స్వామి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు,ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్,విశాఖ జిల్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు,అనకాపల్లి జిల్లా ఏ.పీ. డబ్ల్యు.జే అధ్యక్షులు జోగినాయుడు,సీనియర్ పాత్రికేయులు నాగేశ్వరరావు స్థానిక ఎంపీ.డీ.వో తో పాటు చింతపల్లి ప్రెస్ క్లబ్ పరిధి ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తిశ్రద్ధలతో శివపార్వతుల వార్షిక కళ్యాణం

**అరకు రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త**



అరకులోయ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం (శివాలయం) లో శనివారం శివపార్వతుల వార్షిక కళ్యాణ వైభవంగా జరిగింది. కార్తీక మాస ఏకాదశి పర్వదినాన్ని పరిష్కరించుకుని శివాలయంలో ప్రధాన అర్చకులు వెంకన్న, మూర్తి ఆధ్వర్యంలో శివపార్వతు ల వార్షిక కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయం 5 గంటల నుండి భక్తులు శివాలయం కు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శివపార్వతుల వార్షిక కళ్యాణంలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో 2000 మంది కి అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. కాగా శివపార్వతుల బాధ్యత కల్యాణోత్సవం సందర్భంగా శివాలయం శివ నామస్మరణంతో మారు మ్రోగింది.

## దుర్గామల్లేశ్వరునికి నాగాభరణం సమర్పించిన భక్తులు

**మోతుగూడెం, ప్రభాతవార్త**



పోల్లూరు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాని కి మోతుగూడెం గ్రామ వాస్తవ్యులు పెరుమళ్ళ దేవుడు దారాలమ్మ దంపతుల కుమార్తె ఝాన్సి అల్లుడు బాలాజీ దంపతులు మరియు వెంకట సాయి హేమంత్ పరమేశ్వరుడికి సుమారు 50 వేల రూపాయల విలువగల వెండి నాగాభరణం స్వామివారికి సమర్పించారు. కార్తిక బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవస్థానం పూజారి కుమారస్వామి శర్మ బిల్వపత్రిపూజా కుంకుమార్చన కళ్యాణం జ్యోతి లింగార్చన మంత్రార్చనశక్తి నైవేద్య పూజాకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు దేవస్థాన కమిటీ సతీష్ రాఘవన్ మడ్డు.శివరామకృష్ణ కిల్లాడా.రామచంద్రమూర్తి యం.ఆర్.వి రమణ చవ్వాకుల రమేష్ పేపాకాయల.శ్రీను రెడ్డి.త్రిమూర్తులు తదితరుల ఆధ్వర్యంలో స్వామివారికి నాగభరణం ను అలంకరించడం జరిగింది.

## ఆదివాసీ మహిళను కించపరించిన ఒడిస్సా సిఎం మోహన్ చరణ్ మాఝికు బిర్సా ముండా విగ్రహన్ని ఆవిష్కరించే నైతిక హక్కు లేదు

### : సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం

**పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త**



ఆదివాసి పోరాట యోధుడు బిర్స ముండా 150వ జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన జయంతి కార్యక్రమం నిర్వహించారు. పాడేరు ఏపీఎన్జిఒ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిలో సురేంద్ర, జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభలో పాల్గొన్న ప్రజలు మోనం పాటించి నివాళులు అర్పించారు. పాడేరు మండల కార్యదర్శి సోమేలు చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో మాట్లాడుతూ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం మాట్లాడుతూ ఆదివాసి మహిళలను గతంలో కించపరిచిన ఒడిస్సా ముఖ్యమంత్రికి బిర్స ముండా విగ్రహాన్ని ఆవిష్కరించే నైతిక హక్కు లేదని విమర్శించారు. గతంలో ఒడిస్సా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదివాసి మహిళలు అందంగా, శుభ్రంగా ఉండరని, అందుకే నేను ఆదివాసీ మహిళను పెళ్లి చేసుకోలేదని వ్యాఖ్యానించిన వారికి ఆదివాసుల పట్ల సంకుచిత భావనలు, మనుధర్మ భావజాలం ఉందని, ఇది తన స్థాయికి తగదని అన్నారు. విశాఖపట్నం సరిహద్దు ప్రాంతాలలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆంధ్రఒడిస్సా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించాలని, ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన ఒడిస్సా ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గిరిజన మంత్రి సంధ్యారాణి నియోజకవర్గంలోని కొటియా గ్రామాల సమస్యలు తీవ్రమవుతున్నాయని, ఇది అంతర్రాష్ట్ర ఘర్షణకు దారితీస్తుందని ఆరోపించారు. రాష్ట్ర గిరిజన మంత్రి కూడా సరిహద్దు సమస్య పరిష్కారానికి ఒత్తిడి తెచ్చి చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిలో సురేంద్ర మాట్లాడుతూ, పోరాటంతోనే ఆదివాసి హక్కులు, చట్టాలు కాపాడుకోగలమని తెలిపారు. సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస మాట్లాడుతూ, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎన్నికల దృష్టితో బిర్స ముండా జయంతి జరుపుతుందని, బిజెపికి దానిని జరిపే నైతిక హక్కు లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు, అనంతగిరి జెడ్పిటిసి దిసరి గంగరాజు, ఎస్పి పోతురాజు, జిల్లా కమిటీ సభ్యులు వివి జయ, చిట్టిబాబు, రామారావు, సుందరరావు, జయ, కాంతమ్మ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొద్దు బాలదేవ్, ఎస్ ధర్మాన పడల్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞానవేదిక రాజవొమ్మంగి మండల కమిటీ ఎంపిక

**రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త**

శనివారం రాజవొమ్మంగి మండల కేంద్రంగా జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు తీగల బొజ్జియ్య జనవిజ్ఞాన వేదిక మండల కమిటీని ఎంపిక చేయడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా చప్పా వి. వి. సత్యనారాయణమూర్తి, మండల అధ్యక్షులుగా మైలబోయిన రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా గొలగాని శ్రీను, కోశాధికారిగా అడ్డాల సతీష్, ఉపాధ్యక్షులు కేదారి ఆషా, పి రవికుమార్, కార్యదర్శులు ఎన్ వి ఎల్ దేవి, సిహెచ్ నరేష్, వై రామకృష్ణ, డి స్రవంతి, వి రమేష్ జె. చిట్టిబాబు, సమత కార్యదర్శి పి మంగాదేవిలు ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంలో పంట కోత ప్రయోగం

**ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు (డి.పి.ఎం) ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు**



గరుగుబిల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

గరుగుబిల్లి మండలం ఖడ్గవలస గ్రామంలో బంకుర అప్పల నాయుడు వరి పొలంలో పంట కోత ప్రయోగంలో పాల్గొనడం జరిగినది. పంట కోత 5ఐ 5లో 11.25 కేజీలు దిగుబడి రావడం జరిగిందనీ అంటే 1ఎకరాకు 18.22 క్వింటాలు దిగుబడి రావడం జరిగిందన్నారు. అనంతరం రైతు తన అనుభవాలను చేసే పద్ధతులను వివరిస్తూ తొలకరి వర్షాలు కురిసే ముందు జూన్‌లో నవధాన్యాలు 1 ఎకరాలు 25 కేజీలు, 30 రకాలు వేయటం జరిగిందనీ 40 రోజుల లోపు భూమిలో కలియ దున్ని వేయడం జరిగిందనీ, వరుస క్రమంలో (లైన్) పద్ధతిలో నాట్లు వేసి 2 సార్లు వీడర్‌తో వీడింగ్ చేయటం జరిగిందనీ తరువాత జీవామృతం రెండు సార్లు వేయడం పంచ గవ్య ఒక సారి పిచికారి చేయటం జరిగిందని చెప్పటం జరిగింది. అలాగే దేశీ వరికి ఎటువంటి రసాయన ఎరువులు గానీ పురుగు మందులు గానీ వాడ నవసరం ఉండదు అని వచ్చే ఖరీఫ్‌కి దేశీ వరి సాగు విస్తీర్ణం పెంచుతామని రైతు వివరించారు. ఎన్ఎఫ్ఎ తిరుపతిరావు, మాస్టర్ ట్రైనర్ బంకుర శ్రీరామ్ రైతులు, ట్రైయినీ ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత సమాజక పరిశుభ్రత ప్రధాన లక్ష్యం: డిఎల్‌డిఓ హేమ సుందర్

చీపురుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త



సచివాలయన పరిధిలో వ్యక్తిగత పాటు సామాజిక పారిశుభ్రత ముఖ్యమని చీపురుపల్లి డిఎల్‌డిఓ హేమ సుందర్ అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి మండలంలోని మెట్టపల్లి పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, వంటసాలల పరిసరాలను ఆయన పరిశీలించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిపి పారిశుద్ధ్య కార్య నిర్వహణ పైన ప్రతిజ్ఞ ర్యాలీ చేశారు. మెట్టపల్లి స్కూలు ఆవరణలో ఉపాధ్యాయులు సిబ్బందితో కలిపి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రామలింగాపురంలో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర



చీపురుపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం రామలింగాపురం పాఠశాలలో శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి చీపురుపల్లి తాసిల్దార్ డి ధర్మరాజు మాట్లాడుతూ ప్రతీ 3 వ శనివారం రాష్ట్రప్రభుత్వ ఆదేశారం ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది అన్నారు. ప్రత్యేకించి వ్యక్తిగత పారిశుభ్రత మీదన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడంతోపాటు పాఠశాల స్థాయి నుండి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కూడా పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగ పాఠశాలలోఈ నిర్వహిస్తున్న వంటలకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయున గొర్లె పద్మ, గ్రామ కార్యదర్శి ఈశ్వరరావు, బీజేపీ పార్టీ మండల నాయకులు ఇప్పిలి నీలకంఠం, సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ, గ్రామ నాయకులు ఇప్పిలి రాము, సచివాలయం సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద్ర స్వర్ణంధ్ర ప్రతి జ్ఞ చేసారు.

## పుస్తక పఠనంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు : లైబ్రేరియన్ ఎం.ఉషారాణి

చీపురుపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త



పుస్తకాలను చదవడం ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని చీపురుపల్లి లైబ్రేరియన్ ఎం, ఉషారాణి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చీపురుపల్లి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తకాల పట్ల ప్రతి ఒక్క విద్యార్థి ఆసక్తిని కనబరచాలని తద్వారా వారు ఉన్నతమైన భవిష్యత్తును అందుకోగలరని ఆమె సూచించారు. చిన్న వయసు నుండి పుస్తక పఠనం నీతి కథలు నైతిక విలువలు పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన పెంచుకోవడం వలన భవిష్యత్తులో చిరస్థాయిగా మరి కొంతమందికి ఆదర్శంగా నిలుస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల విద్యార్థులతో పాటు పాఠకులు పాల్గొన్నారు.

## పీఏసీ చైర్మన్‌కు ఘన సన్మానం..



శృంగవరపుకోట, నవంబర్15, ప్రభాతవార్త

ఎస్.కోట పీఏసీ చైర్మన్ జీఎస్.నాయుడుకు ఎస్.కోటలో ఘనంగా సన్మానం జరిగింది. జీఎస్ నాయుడును కూటమి ప్రభుత్వం ఇటీవల ఎస్.కోట పీఏసీ చైర్మన్‌గా నియమించడంతో ఎస్.కోట మండలం పుణ్యగిరి వెలమ సంక్షేమ సంఘం పెద్దలు నాయకులు కలిసి ఆయనకు సాలువాతో ఘనంగా సన్మానించారు. వెలమ సంక్షేమ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జీఎస్ నాయుడు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత ముఖ్యం : ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, నవంబర్15ప్రభాతవార్త



సమాజం బాగుండాలంటే- ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే మనం నివశించే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాంలోని ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, సర్వ శిక్షాభియాన్ ఏపిసి తేజేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, ఇంచార్జీ ఎంపీడీవో,మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, సుకేష్ చంద్ర పండా, బలగ రామకృష్ణ, కర్రి శ్రీను, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కురుపాం మండల కేంద్రంలోని కురుపాం 2 ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న స్థలంలో ఎంఆర్సి నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శనివారం భూమి పూజ చేశారు. భవన నిర్మాణం తొందరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆమె సూచించారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్ సత్యనారాయణ, మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, బలగ రామకృష్ణ, సుకేష్, కర్రి శ్రీను, వంటి, సోను మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అసంతృప్తి పి. జి. ఆర్. ఎస్. ఫిర్యాదులు పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి డివి మల్లికార్జునరావు

మెరకముడిదాం, నవంబర్ 15, ప్రభాతవార్త



మండలంలో శనివారం గర్భాం సచివాలయంలో సంబంధిత పిర్యాదైన్లతో వారు ఇచ్చిన నివేదిక ప్రాప్తికి అసంతృప్తి ఫిర్యాదుదారుల ఫిర్యాదులను నేరుగా ఫిర్యాదుదారులతో జిల్లా పంచాయతీరాజ్ అధికారి, మండల ప్రత్యేక అధికారి, డివి మల్లికార్జునరావు నేరుగా మాట్లాడి పరిశీలించడం జరిగింది. విలేకరులతో డిపిఒ మాట్లాడుతూ మండలంలోని 22 సమస్యలు పి.జి.ఆర్.ఎస్. (ప్రజా సమస్యల పరిష్కార వేదిక)లో అసంతృప్తి వాదులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడేందుకు ఇక్కడకు రావడం జరిగిందని ఆయన తెలిపారు. యాడిక గ్రామానికి చెందిన రెడ్డి బలరాం సాగు చేస్తున్న భూమి వన్ బి మరొకరి పేరున నమోదు అవ్వడం విషయమై ఫిర్యాదుదారుడితో మాట్లాడి పరిశీలించడం జరిగిందని డిపిఒ మల్లికార్జున రావు తెలిపారు. పిజిఆర్ఎస్ అసంతృప్తి ఫిర్యాదుదారుల దగ్గర నుండి తీసుకున్న వివరాలు ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని డిపిఒ తెలిపారు.

## వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రత ముఖ్యం

**ప్రతీ ఒక్కరూ డ్రై డే పాటించాలి: డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు**

గరుగుబిల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రత ముఖ్య మని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ డ్రై డే పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని సన్యాసిరాజు పేట గ్రామాన్ని ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ తెర్లి జగన్మోహనరావుతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా చేపడుతున్న డ్రై డే జరుగుతున్న తీరుపై గ్రామంలో పరిశీలించారు. లార్వా ఉనికి కోసం నీటి నిల్వలు,ఇంటి పరిసరాల్లో నీటి తొట్టెలు పరిశీలించారు. వెక్టర్ కంట్రోల్ హైజీన్ యాప్ లో నమోదు చేసిన దోమల లార్వా ప్రదేశాలు మరియు నివారణ చర్యలపై సిబ్బంది దిని అరా తీశారు. ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే జరపాలని, సకాలంలో జ్వర నిర్ధారణ జరగాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. స్థానికులకు వ్యాధులు, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో దోమలు పెరుగుటకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని, వాడకపు నీటి తొట్టెలని ప్రతీ మూడవ రోజు ఖాళీ చేసి మళ్లీ తాజాగా నింపుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, డ్రమ్ములపై మూత లు పూర్తిగా ఉంచాలన్నారు. అనంతరం రావు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య అవగాహన కరపత్రాలను అందజేసి వ్యాధులు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను ప్రతీ వారం క్రమం తప్పకుండా వేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్. బిఎస్.కె అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహన రావు, గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ ఎం కె తిరుమలప్రసాద్ ,వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేవలం 26కోట్లకు భూములు కొన్నారు..

**120కోట్లు ఖర్చు చేశామని చెప్పడం అబద్ధం.. ఎమ్మెల్సీ ఆరోపణ..**

శృంగవరపుకోట, నవంబర్15,ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర ప్రాంతంలో జిందాల్ అల్యూమిని యం పరిశ్రమ ఏర్పాటుకు గత 2006లో రైతులకు కేవలం 26కోట్లు చెల్లించి భూములు తీసుకున్నారని కానీ ఇప్పుడు 120కోట్ల రూపాయలు ఖర్చు చేశామని జిందాల్ యాజమాన్యం చెప్పడం అబద్ధమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆరోపించారు. శనివారం బొడ్డవర తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 18ఏళ్ల క్రితం జిందాల్ యాజమాన్యం పరిశ్రమ ఏర్పాటుకు భూములిస్తే ఉద్యోగాలు ఇస్తామని కంపెనీలో షేర్లు ఇస్తామని ఆర్ ఆర్ ప్యాకేజీ ప్రకటించి రైతులను మభ్యపెట్టి అక్రమంగా భూములు లాక్కొని వారికి అన్యాయం చేసారని ఆయన మండిపడ్డారు. ఎప్పటికైనా న్యాయ స్థానం రైతులకు మేలు చేస్తుందని నమ్ముతున్నామని రైతులకు అండగా పోరాటం సాగిస్తామని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు.

## కాపు శంబాం ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల హక్కుల కార్యక్రమం



గరివిడి నవంబర్,15 ప్రభాతవార్త

బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కాపు శంబాం ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల హక్కుల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఐసిడిఎస్.. సిడిపిఓ.. ఎన్. ఆరుద్ర విద్యార్థులకు వక్తృత్వ,ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు విద్యతో పాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో కాపు శంబాం ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయిని నాగ వల్లేశ్వరి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మల్లాజ్యోషుల జ్యోతి,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ శుభ్రత -పరిసరాల శుభ్రత - వ్యక్తిగత శుభ్రత



సాలూరు నవంబర్ 15 ప్రభాతవార్త

సర్కార్ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర (సాసా) కార్యక్రమం ప్రతినెల మూడో శనివారం మున్సిపల్ అధికారులు ఇంకా సిబ్బంది నిర్వహిస్తారు. అందులో భాగంగా శనివారం ఉదయం కమీషనర్ టి.టి. రత్నకుమార్ సూచన మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారి కూడలిలో మనవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేసారు. అనంతరం శానిటరీ ఇన్స్పెక్టర్ మాట్లాడుతు పట్టణ పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రతతో పారిశుద్ధ్య ప్రమాణాలు మెరుగుపరచడం ద్వారా ప్రజారోగ్యం ఇంకా పర్యావరణ భద్రతకు దోహద పడుతుందని క్లారిటీ ఇచ్చారు.డిఇ బి.వి.ప్రసాద్ శానిటేషన్ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.. ఎక్సైజ్ సీ.ఐ జనార్ధన్




దత్తరాజేరు, నవంబర్ 15, ప్రభాతవార్త

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ జనార్ధన్ అన్నారు గురువారం వార్త దినపత్రికలో పుట్టగొడుగుల బెల్ట్ షాపులు వైన్ షాపులు తరలిస్తున్న మద్యం వార్త శీర్షికలు వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని వివిధ గ్రామాలైన చౌదంతవలస కే.కృష్ణాపురం కే.కొత్తవలస దత్తి పాచలవలస కోమటిపల్లి వంగర పెదమానాపురం గ్రామాల్లో శనివారం బెల్ట్ షాపులను సీఐ జనార్ధన్, సిబ్బందితో తనిఖీలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అక్టోబర్ నెల నుండి ఇప్పటివరకు 1507 మంది బెల్ట్ షాపులు నిర్వహణదారులపై కేసు నమోదు చేసి 283.06 లీటర్ల మద్యం, 6.5 లీటర్ల బీరు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన లేక బెల్ట్ షాపులు వేలంపాటలు వేసిన కఠిన చర్యలు తప్పదు అన్నారు గ్రామాల్లో బెల్ట్ షాపులు లేదా నాటుసారా ఆనవాళ్లు అగుపించిన 944090237 నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయవలెనని తెలిపారు.

## ఈ-పంట నమోదులో జాప్యం వద్దు

**రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు సూచన**

గరివిడి నవంబర్,15 ప్రభాతవార్త



రైతులు ఈ-పంట నమోదులో జాప్యం చేయొద్దని, ఈ-పంట నమోదు వలన బహుళ ప్రయోజనాలు సమకూరుతాయని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు అన్నారు. మండలంలోని కోడూరులో ఈ-పంట సామాజిక తనిఖీ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రామారావు మాట్లాడుతూ ఈ పంట నమోదు వలన ధాన్యం కొనుగోలు, విత్తనాలు, ఎరువులు, పంటల బీమా పంట నష్ట పరిహారం,, వ్యవసాయ సబ్సిడీ పథకాలు పొందేందుకు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. చీపురుపల్లి సబ్..డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.కోటేశ్వరరావు, గరివిడి మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాద రావు,వి ఏ ఏ పర్వేజ్,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ పిలుపు



పార్వతీపురం, నవంబర్ 15, ప్రభాతవార్త:

కుష్టు వ్యాధి నిర్మూలనకు విశేష కృషి చేయాలని, అపోహలు వదిలి చికిత్స పొందాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17 నుండి కుష్టు వ్యాధిగ్రస్తులను గురించి కార్యక్రమాలు నిర్వహించాలని, కుష్టు వ్యాధిపై విద్యార్థులు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుష్టు వ్యాధి కేవలం మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే సాధారణ అంటువ్యాధని, భయంకరమైన వ్యాధి కాదని, చికిత్స తీసుకుంటే క్రమేపి తగ్గుతుందని ఆయన స్పష్టం చేసారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ గౌరి, మలేరియా ప్రోగ్రాం అధికారి టి.జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై శాసనసభలో ప్రస్తావిస్తా : ఎమ్మెల్యే బేబినాయన

రామభద్రపురం,నవంబర్ 15ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ రామభద్రపురంలో రహదారుల, కాలువలు, త్రాగునీటి సదుపాయాల సమస్యలపై శాషనసభలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని బొబ్బిలి శాసనసభ్యుడు ఆర్‌వియస్ యస్ కే రంగారావు బేబీనాయన హామీ ఇచ్చారు. శనివారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు తన ద్రుష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్,తారాపురం సర్పంచ్ ప్రతినిధి బెవర సీతారాం, నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలి :ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ



వేపాడ, నవంబరు15 ,ప్రభాతవార్త

సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల ప్రత్యేక అధికారి పిఎస్వి లక్ష్మీనారాయణ ఆదేశించారు. శనివారం వీలుపర్తి, వేపాడ, వల్లంపూడి, సోంపురం సచివాలయాలను ఆయన సందర్శించారు. సిబ్బంది హాజరు, మూమెంట్ రిజస్టర్, ఇ సర్వీస్ క్యాష్ రిజస్టర్, గ్రీవెన్స్ రిజస్టర్, స్కూల్ విజిట్స్ రిజస్టర్, స్టాక్ రిజస్టర్, పరిశీలించారు. సర్వేలన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం వారికే పీఎం ఆవాస్ యోజన సర్వేలా?

మక్కువ నవంబర్ 14 ప్రభాతవార్త:




మండలం తూరుమామిడిలో హౌసింగ్ అధికారులు చేసిన పిఎం ఆవాస్ యోజన సర్వే రహస్యంగా చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు చెప్పారు. గంగు నాయుడు తూరుమామిడిలో ప్రజలతో కలసి మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ అధికారులు చేసిన పి ఎం ఆవాస్ యోజన సర్వే రహస్యంగా చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చెప్పిన వారికే సర్వే చేశారని, స్థానిక, తెలుగుదేశం కార్యకర్తలను పక్కను పెట్టుకొని సర్వ్ చేశారని ఇల్ల లబ్ధిదారులకు ఫోటోలు తీశారని అన్నారు. మక్కువ మండలం హౌసింగ్ అధికారులు తెలుగుదేశం పార్టీకి తాబేదార్లా? అదికారులా? అని మండిపడ్డారు. గతంలో కూడా జగనన్న కాలనీ, అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించకుండా స్థానిక సర్పంచ్ కు 6 లక్షల రూపాయిలు బిల్లులు చేశారని, లోకాయుక్తలో కేసు వుంటుండగా జగనన్న కాలనీ అభివృద్ధి పనుల్లో పలు అక్రమాలు చేశారని అన్నారు. లబ్ధిదారులందరికీ సర్వే నిర్వహించకపోతే కలెక్టరేట్లో ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

**లబ్ధిదారులందరికీ పక్కాగా సర్వే చేస్తాం..**

మండలంలో అర్హులైన లబ్ధిదారులందరకు గృహ నిర్మాణానికి సంబంధించి సర్వే తప్పనిసరిగా నిర్వహిస్తామని హౌసింగ్ ఏఈ సింహాచలం తెలిపారు. తూరు మామిడిలో కూడా సోమవారం నుండి సర్వే ప్రక్రియ జరుగుతుందని అక్కడ ఉన్న అర్హులకు ఇంజనీరింగ్ సిబ్బంది సర్వే నిర్వహిస్తారని తెలిపారు.

## శతశాతం అక్షరాస్యతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నెల్లిమర్ల, నవంబర్ 15, ప్రభాతవార్త

శత శాతం అక్షరాస్యతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో కే రామకృష్ణ రాజు అన్నారు. ఉల్లాస్ అక్షర ఆంధ్ర రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగింది. ఎంపీడీవో రామకృష్ణారాజు మాట్లాడుతూ అక్షరాస్యతతోనే మానవ అభివృద్ధి దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. వెలుగు స్వయం సహాయక మహిళలు, ఉపాధి హామీ పథకం వేతన దారులు శత శాతం అక్షరాస్యులు కావాలని ఆయన సూచించారు. మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఉల్లాస్ కోఆర్డినేటర్ తిరుమలరెడ్డి శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో రామారావు, వెలుగు ఏపీఎం సురేష్ తదితరులు మాట్లాడారు. శిక్షణ కార్యక్రమానికి 350 మంది మహిళలు హాజరయ్యారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## బిత్రపాడు గ్రామ సమీపంలో ఏనుగుల గుంపు



కొమరాడ నవంబర్ 15 ప్రభాతవార్త

గజరాజులు గుంపు కొమరాడ మండల సరిహద్దులో ఉన్న బిత్రపాడు గ్రామ సమీపంలో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ సిబ్బంది తెలిపారు. సమీప ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో పంట పొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏనుగులు కనిపిస్తే కవ్వింపు చర్యలకు పాల్పడరాదన్నారు. ఏనుగుల గుంపు కొమరాడ మండలం వైపు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరా.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు..

శృంగవరపుకోట,నవంబర్15,ప్రభాతవార్త



ఎస్.కోటలోని గ్రంథాలయ శాఖ కార్యాలయంలో నిర్వహి స్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లైబ్రరియన్ డి.శ్రీధర్, రవితేజా స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ బీర్సా ముండ జయంతి



గజపతినగరం, నంబర్ 15, ప్రభాతవార్త

భగవాన్ బిర్సా ముండా జయంతి శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిర్సా ముండా జార?ండ్ నగరంలో గిరిజనుల కోసం చేసిన పోరాటలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎం.భాస్కరరావు, దొగ్గ దేవుడుబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి కే తవుడు, నల్లి ఆదినారాయణ, తవిటి నాయుడు, గోపి పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసులో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సేవలు బి పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర

గజపతినగరం, నవంబర్ 15,ప్రభాతవార్త



పెన్షనర్లు పోస్ట్ ఆఫీసులో సులభంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ను చేసుకోవచ్చునని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ, పెన్షనర్లు ఆధార్ కార్డు,మొబైల్ నంబర్, పిపిఓ వివరాల ఇచ్చి బయోమెట్రిక్/ ఫేస్ స్కాన్ ద్వారా 70 రూపాయలు చెల్లించి సులభంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ చేసుకోవచ్చునని తెలిపారు.సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోస్ట్ ఆఫీసులలో ఈ సేవలు అందుతాయని, దీనిని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9959990320ను సంప్రదించాలని కోరారు.

## 18 మంది నిందితులపై బైండోవర్ కేసు నమోదు



నెల్లిమర్ల, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలో గల వివిధ గ్రామాల పరిధిలో అనధికార మద్యం విక్రయిస్తూ పట్టుబడిన 18 మంది వ్యక్తులపై ఒక సంవత్సరం కాలం వరకు బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు నెల్లిమర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎం వెంకట్రావు తెలిపారు. ఈ బైండోవర్ కాలములో సత్ప్రవర్తనతో మెలుగు నిమిత్తం ఒక్కొక్కరి నుంచి రెండు లక్షల రూపాయలు విలువ గల బాండును పూచి కత్తుగా తీసుకున్నట్లు పేర్కొన్నారు. బైండోవర్ కాల పరిధిలో మళ్లీ నేరానికి పాల్పడితే రెండు లక్షల రూపాయలు అపరాద రుసుము క్రింద నిందితులు చెల్లించ వలసి ఉంటుందని ఆయన వివరించారు. ఆ విధంగా చెల్లించని యెడల చట్ట ప్రకారము జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని తహసీల్దారు కే శ్రీకాంత్ సదరు ముద్దాయిలకు కౌన్సిలింగ్ ద్వారా హెచ్చరించినట్లు సిఐ వెంకటరావు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో శివరాం విద్యార్థులకు రజితం

గరివిడి నవంబర్,15 ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి అండర్ 14 సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో మండలంలోని శివరాం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు రజత పతకాలు లభించాయి. విజయ నగరం జట్టుకి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం లభించగా, అదే జట్టులో కీలక భూమిక పోషించిన శివరాం ఉన్నత పాఠశాల విద్యార్థులు వాసు, వాసుదేవరావులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రజిత పతక సాధనకు తోడ్పడ్డారు. కాగా తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో రజిత పతకం సాధన జట్టులో కీలక ఆటగాళ్లుగా ఖ్యాతి గడించిన వాసు, వాసుదేవరావులకు శివరాం పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్‌వి రమణ, వ్యాయమ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు రమేష్‌నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## మా ఊరికి మలేరియా వచ్చింది



కొమరాడ నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలో చినకేర్జల గ్రామపంచాయతీ సర్వపాడు గ్రామంలో మలేరియా సోకడంతో..మా ఊరికి మలేరియా వచ్చిందనే కార్యక్రమాన్ని పార్వతీపురం డిఎల్‌పి ఓ నాగభూషణరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. డిఎల్పిఓ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఇంటిలో కూడా డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని కూడా నిర్వహించిన నాడే దోమలను లార్వా దశలోనే పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి దోమల నిర్మూలనకు చేయి చేయి కలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ కో కన్వీనర్ వి.రాఘవేంద్రరావు గ్రామ పంచాయితీ కార్యదర్శి రవీంద్ర, సచివాలయ సిబ్బంది,కొమరాడ పిహెచ్సి వైద్యులు, సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్ల్స్ హైస్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర... స్వర్ణాంధ్ర..


గజపతినగరం, నవంబర్ 15 (ప్రభాతవార్త)



స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులందరినీ వలయఆకారంలో నిలబెట్టి మధ్యలో "సాసా" ఆకృతిలో కూర్చొనిపెట్టారు. స్వచ్ఛ్ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ సామూహికంగా చేపట్టారు. సబ్ ఇన్స్పెక్టర్ కే.కిరణ్ కుమార్ నాయుడు, ఎంఈఓ ఎస్.విమలమ్మ, ఏవో పుష్పలత, ఐసిడిఎస్ పిఓ రాజేశ్వరి, సూపర్వైజర్ శకుంతల, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్‌కుమార్, ఈఓపిఆర్డి జనార్దన్‌రావు, ఎస్ఎంసి చైర్మన్ లెంకస్వామినాయుడు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా ఎల్.కోట మండలపరిషత్ సమావేశం.

**చందులూరు పి.ఎస్ ఆగడాలపై చర్యలు ఎందుకు తీసుకోరంటూ ఎంపీటీసి ఆగ్రహం -48గంటల్లో చర్యలు తీసుకోవాలంటూ ఎంపీపీ తీర్మానం**



లక్కవరపుకోట నవంబర్ 15 (ప్రభాతవార్త)

లక్కవరపుకోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన, ఎంపీడీఓ సింగంపల్లి అప్పారావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడి వేడి గా జరిగింది ఈ సమావేశంలో ఎమ్మెల్సీఇందు కూరి రఘురాజు పాల్గొన్నారు. ఎంపీడీఓ గత సమావేశంలో చేసిన తీర్మాణాలు వాటి పురోగతి పై సభకు వివరించారు. చందులూరు ఎంపీటీసి సభ్యుడు యడ్ల కిషోర్ కుమార్ మాట్లాడుతూ చందులూరు పంచాయతీ కార్యదర్శి ఎస్.సతీష్ ఆగడాలపై గత సమావేశంలో పిర్యాదు చేసినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని సభలో ప్రశ్నించారు. సతీష్ విధినిర్వహణలో బాధ్యతారహితంగా వ్యవహరించడమే కాక మహిళా ఉద్యోగులు, గ్రామంలోని మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని కిషోర్ మరోమారు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పలు వీదుల్లో 4నెలలుగా పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టడం లేదని, దీంతో గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తతో దుర్గంధం వెదజల్లుతుందని, 20రోజులుగా తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు నీటి కష్టాలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీధిదీపాల నిర్వహణ లేకపోవడంతో అంధకారంతో ప్రజల అవస్థలపై సభాముఖంగా వివరించారు. పంచా యతీ కార్యదర్శి ఆగడాలకు అడ్డుకట్ట వేసి అతనిపై చర్యలు తీసుకోవాల్సిన డిప్యూటీ ఎంపీడీఓ కె.వి.ఎస్. ఎస్.కుమార్ సైతం అతనితో కలిసి నాటాకాలాడటం సరికాదన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఈ విషయమై సభలో ప్రసంగిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అధికారులు వ్యవహరించడం మంచిదికాదని వారించారు.అనంతరం వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సభలో వినిపించారు. ఇదిలా ఉంటే పలు గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసిలకు బదులుగా వారి భర్తలు సభలో పాల్గొవడాన్ని పలువురు తప్పుబడుతూ సభలో దుమారం లేపారు. ఎంపీడఓ ఈ విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదంటూ మండల ప్రజలు, ప్రజా సంఘాలు పెదవివిరుస్తున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అవాల శ్యామాల, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, డిప్యూటీ తహసీల్దార్ టి.రమేష్, వైద్యాధికారి డాక్టర్ అనీల్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆర్.సన్యాసిరావు, ఉపాధి ఏపిఓ విజయలక్ష్మి, పిఆర్ జేఈ వీరలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, పలు గ్రామల సర్పంచులు, ఎంపీటీసిలు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్‌ను సందర్శించిన విద్యార్థులు



కోటబొమ్మాళి, నవంబర్ 15 ప్రభాతవార్త

ఓ.జే.టి (ఆన్ ది జాబ్ ట్రైనింగ్)లో భాగంగా శనివారం కళాశాల ఒకేషనల్ విద్యార్థులు, లెక్చరర్స్ మరియు ప్రిన్సిపాల్ కలిసి స్థానిక కోటబొమ్మాళి బ్రాంచ్ యూనియన్ బ్యాంక్‌ని సందర్శించారు. ఇందులో భాగంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్, అలాగే క్యాషియర్ ముఖ్య పాత్ర పోషిస్తూ విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక వ్యవస్థపై ఎలా ప్రభావితం చేస్తుందో చెప్పడం జరిగింది. అలాగే విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలు, లోన్స్, సైబర్ నేరాలు, ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకున్న విదేశీ విద్య ప్రోత్సాహం గురించి బ్యాంకు ఏవిధంగా విదేశీ విద్య గురించి ఆర్థిక సహకారం చేస్తుందో వివరించడం. అలానే విద్యార్థులకు విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో పాటు ఆర్థిక క్రమశిక్షణ కూడా ఉండాలని, ఇలా విద్యార్థులకు పలు అంశాలు చెప్పటం జరిగింది. అధ్యాపకులు పట్నాయకుని రాజా సురేష్, దుంప గణేష్, ప్రిన్సిపాల్ ఆరంగి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు

సీతంపేట, నవంబర్ 15 ప్రభాతవార్త



జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో ధర్తీ అభ భగవాన్ బిర్సా ముండా 151వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజన జాతికి బిర్సా ముండా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాకుళం అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పృథ్వీ రాజ్ కుమార్ మాట్లాడుతూ బిర్సా ముండా గిరిజన జాతికి సంబంధించిన అనేక హక్కులపై పోరాడారు. వాటిలో ముఖ్యంగా భూ సమస్యలకు సంబంధించిన హక్కులపై ప్రత్యేకంగా పోరాడారని అటువంటి బిర్సా ముండాను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇన్‌చార్జ్ ఏపీవో ఎస్.వి.గణేష్, ఈఈ రమాదేవి ఏవో వి.సునీల్ డిప్యూటీ డిఈవో రామ్మోహనరావు, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల భూదేవి, సీఎంవో చిరంజీవులు, ఐటిఐ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, తోట ముఖలింగం, పాల్గొన్నారు.



## చిన్నపాటి ప్రమాదానికి కాలుజారి బాలిక మృతి

### తల్లి.. మళ్ళీ రావా! అంటూ కుటుంబ సభ్యులు రోధనలు

రాజాం, నవంబర్ 15 ప్రభాతవార్త

తెర్లాం మండలం పాములవలస గ్రామానికి చెందిన తులసి కుటుంబం రాజాం పట్టణంలో బుచ్చంపేట సమీపంలో నివాసం ఉంటుంది. ఆమె భర్త కుమార్ అనారోగ్యంతో ఐదేళ్ల క్రితం చనిపోవడంతో ఓ కళాశాలలో మెస్ పర్యవేక్షకులుగా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంది. ఇటీవల అనారోగ్యం బారిన పడడంతో శస్త్ర చికిత్స జరిగింది. కుమార్తె హరిప్రియ (11) స్థానికంగా ఓ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. గురువారం రాత్రి ఇంట్లో అంతా సరదాగా ఉన్న సమయంలో పరుగున వచ్చే క్రమంలో కాలుజారి కింద పడిపోవడంతో తలకు గాయం అయ్యింది. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది. చదువుల్లో చురుకుదనం, నృత్యంలో చలాకీతనం, ఇంట్లోనూ అదే సందడి చేసేదని, ఒక్కసారిగా మృత్యువు రూపంలో కుమార్తెను చూడడంతో బంధువులు, స్నేహితులు, రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## సంతబొమ్మాళి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

సంతబొమ్మాళి, నవంబర్ 15 ప్రభాతవార్త



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు సిమన్న మాస్టారు, సాదు నరసింహమూర్తి మాస్టర్, ఎంపీపీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో వివిధ గ్రంథములు, ఇతిహాసములు, చిల్డ్రన్స్ బుక్స్. నవల్స్, ఆధ్యాత్మిక గ్రంథాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి కే.రామకృష్ణ నిర్వహించారు.

## మూలపేటలో ప్రత్యేక పారిశుద్ధ్యం



సంతబొమ్మాళి, నవంబర్ 15 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని తీర ప్రాంతానికి అనుకొని ఉన్న మూలపేట గ్రామంలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో పాఠశాల సమీపంలో, వీధులలో మురుగు కాలువలు శుభ్రం చేయించారు. కాలువల్లో పేరుకు పోయిన పూడిక తొలగించారు. వీధులను శుభ్రపరిచి మురికి కాలువల్లో చెత్తను తొలగించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా చెత్తను వీధులలో పారవేయవద్దని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు.

## ఎ.ఎస్.పల్లిలో స్వామిత్వ గ్రామసభ

కంచిలి, నవంబర్ 15 ప్రభాతవార్త



మండలం అరవసరియాపల్లి గ్రామంలో స్వామిత్వ గ్రామసభ శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో తిరుమలరావు మాట్లాడుతూ స్వామిత్వ ద్వారా గృహం కలిగిన ప్రతి ఒక్కరు అర్హులని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గృహ పట్టాదారులకు అందరికీ నోటీసులు పంపిణీ చేశారు. తప్పొప్పులు ఉంటే సవరణ చేసుకోమని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో, అలాగే కొల్లూరు గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే సాసా కార్యక్రమంలో పాల్గొని ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూడా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల పడిపూజ




ఆముదాలవలస, నవంబర్ 15 ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వామి మాలధారణ దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాస సందర్భంగా ఆముదాలవలస పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పడిపూజ కార్యక్రమాలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు 13వ వార్డు విద్యానగర్‌కు చెందిన పేరాపు వెంకటరమణ, వరలక్ష్మి దంపతుల మణికంఠలు రోహిత్ శ్రీకర్, యశ్వంత్, గోపాల్ కన్నె స్వాములుగా మాలాధారణ ధరించడంతో అయ్యప్ప దేవాలయంలో పడిపూజ కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో, శరణు ఘోషతో, అయ్యప్ప పాటలతో మారు మ్రోగింది. పేరాపు సావిత్రమ్మ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు సుమారు 200 మంది భక్తులకు అల్పాహారం వితరణ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు పలదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల రమణయ్య గురుస్వామి, తమ్మినేని విద్యాసాగర్ (తంబి) గురుస్వామి, బొడ్డేపల్లి సూర్యారావు గురుస్వామి, ఆలయ కమిటీ నిర్వహణ సభ్యులు అన్నెపు సురేష్, అయ్యప్ప భక్తులు కెవి రమణమూర్తి, గొండు రమణమూర్తి,రేగన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు సిద్ధం కండి

వీరఘట్టం, నవంబర్ 15 ప్రభాతవార్త :



రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని తహశీల్దార్ ఎ.సాయి కామేశ్వరరావు సూచించారు. శనివారం రెవెన్యూ కార్యాలయంలో రైస్ మిల్లర్ల యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. అలాగే బ్యాంక్ గ్యారంటీలు కార్యక్రమాలను పూర్తి చేయాలని ఎటువంటి పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన 19 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఖాళీ బస్తాలను సరఫరా చేయాలని ఆయన ఆదేశించారు. ఖాళీ గోనె సంచులు ఏజెన్సీ పీఏసీఎస్ దే కాబట్టి ఆ బాధ్యతలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలన్నారు. ఇప్పటికే 23,000 ఖాళీ బస్తాలు సిద్ధంగా ఉన్నట్లు వారు తహశీల్దార్‌కు వివరించారు. ఏది ఏమైనా ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఆయన అన్నారు.

## ముగిసిన మహామృత్యుంజయ యాగం



కోటబొమ్మాళి, నవంబర్ 15 ప్రభాతవార్త:

దేవాదాయశాఖ పరిధి శ్రీకొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గడిచిన మూడు రోజులుగా వేద పండితులు సునరావు గణపతి శర్మ, సద్గురు కృష్ణయాజీ, అంపోలు రుద్ర కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న మహా మృత్యుంజయ యాగం శనివారంతో ముగిసింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కోటబొమ్మాళితో పాటు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఐదురోజులు పాల్గొని యాగాలతో పాటు కుంకుమ పూజలు, ప్రత్యేక పూజల నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ అన్ని మౌళిక సదుపాయాలు కల్పించారు.

## విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలు అలవాటు చేసుకోవాలి



ఆమదాలవలస, నవంబర్ 15 ప్రభాతవార్త:

విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలు అలవాటు చేసుకోవాలని విశ్రాంతి ఉపాధ్యాయుడు తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. శనివారం 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు భాగంగా గ్రంథాలయాల్లో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలు ద్వారా చదువుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు. చిన్నప్పట నుండి ఏ రంగంలో స్థిరపడాలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అన్నారు. మరొక విశ్రాంతి ఉపాధ్యాయుడు అంపోలు సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థుల భవిష్యత్తుకు నాంది గ్రంథాలయాలేనని అన్నారు. అనంతరం న్యాయ నిర్ధాలుగా వ్యవహరించి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అన్నెపు కోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు అరెస్టు

### మొత్తం 22 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం

నరసన్నపేట, నవంబర్ 15 ప్రభాతవార్త



శుక్రవారం నరసన్నపేట సబ్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ తన పోలీసు సిబ్బందితో మడపాం టోల్‌ప్లాజా వద్ద నిర్వ హించిన వాహనాల తనిఖీల్లో భాగంగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు వేర్వేరుగా అరెస్టయ్యారు. మొదటి కేసులో బెంగళూరుకు 10.555 కేజీల గంజాయి తరలిస్తున్న త్రిలోచన ముదలి అనే వ్యక్తిని, రెండో కేసులో చెన్నైకి 11.515 కిలోల గంజాయి తరలి స్తున్న తపన్ కుమార్ మహంతి అనే వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరి వద్ద నుంచి గంజాయి మొత్తం సుమారు 22 కిలోలు, అలాగే 3 సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పై అంశాలపై రెండు కేసులను నమోదు చేసి నిందితులను అరెస్టు చేసిన విషయాన్ని నరసన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాస రావు శనివారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వివరించారు.



## వైభవంగా అభిషేకాంజనేయ విగ్రహ ప్రతిష్ట

ఇచ్ఛాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త:

స్థానిక చిదంబరేశ్వర ఆలయ ఆవరణలో అభిషేకాంజనేయ విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. మహాదీప స్థాపన, మండలపూజ, మహాస్నానం, హోమం నిర్వహించారు. అంతకుముందు భక్తులు పెద్ద సంఖ్యలో బహుదా నది నుంచి పూర్ణకళశాలతో పవిత్ర జలంను తీసుకు వచ్చి జలయాత్ర నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజర య్యారు. గొల్లవీధికి చెందిన సాలిన గంగులు కుటుంబ సభ్యులు సాలిన శంకర్, ధనూష, గాంధీ, స్వాతిలు విగ్రహాన్ని అందజేశారు. అర్చకులు విజయ్‌కుమార్ రౌళో పర్యవేక్షణలో పూర్ణచంద్ర పండా క్రతువు నిర్వహించారు. ఆదివారం గంగాహారతి, అఖండ దీపారాధన ఉంటుందని చెప్పారు.

## మత ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

ఇచ్ఛాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త



మతపరమైన ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ చెప్పారు. బూర్జపాడు పంచాయతీ డొంకూరులో రెండు మతాల మధ్య పాత కక్షల నేపథ్యంలో ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలో 8 మందికి గాయాలు కాగా స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఆరుగురిని ఇంటికి చేర్చగా మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో పలాస ఇన్‌చార్జ్ డిఎస్పీ లక్ష్మణరావు, సిఐ ఎం.చిన్నంనాయుడు, ఇన్‌చార్జ్ తహశీల్దార్ బలివాడ శ్రీహరిపట్నాయక్‌లు డొంకూరు వెళ్లి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గతంలో ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేసి ఉన్నామని మతపరమైన ఘర్షణలకు దిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పలాస ఆర్డీవో కార్యాలయంలో మరోసారి బైండోవర్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం ఏర్పడేంత వరకు ఘర్షణకు దిగిన వ్యక్తులు ప్రతిరోజు పోలీస్‌స్టేషన్‌కు హాజరు కావాలని ఆదేశించారు. అంత వరకు గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జ్ రూరల్ ఎస్సై ఎం.ముకుందరావు, కవిటి ఎస్సై రవివర్మ బందోబస్తు పర్యవేక్షించారు.

## నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌కు టీడీపీ నాయకులు ఘన సన్మానం

కొత్తూరు, నవంబరు 15 ప్రభాతవార్త



కొత్తూరు మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే.వెంకటేష్‌ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకులు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేయాలని వారు ఎస్సైకి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఆగతముడి మాధవ రావు, కొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు మాతల గాంధీ, మాజీ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఆగతముడి అరుణకుమార్, టి.తిరుపతిరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావుతో పాటు మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి చోడవరపు రాము, ముగితి కృష్ణారావు, బూరాడ నీలం నాయుడు, సీపాన కాంతారావు, జామి గోవింద, ఆసూరి ఆనందరావు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్‌దాసు నాయుడు, చోడవరపు లోకేష్, బోర రవికుమార్, కన్నెన రామారావు, లంకవలస రామారావు, టి.శంకర్ రావు, కాదూరి వాసు, గోవిందరావు, బర్రి గోవిందరావు, బి.హరికృష్ణ, నిమ్మక ధనుంజయ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## రట్టిని గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రామ సభ

మెళియాపుట్టి, నవంబర్ 15 ప్రభాతవార్త



మండలం రట్టిని గ్రామంలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో ఏవైనా కొత్తగా చేయవలసిన రోడ్లు మరియు డ్రైన్లు పనులు, గ్రామస్తులకు కావలసిన పనులు ఏమైనా ఉన్నాయో తెలుసుకొని వ్రాయడం జరిగింది. తొందరలో ప్రభుత్వం దృష్టిలో పెట్టి అవి శాంక్షన్‌గా చేస్తారని ఏపీఓ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఆదినారాయణ, ఎంఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, సర్పంచ్ ప్రతినిధి హరిచంద్ర సాములు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగరాజు, మేట్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శాఖాగ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

టెక్కలి, నవంబర్ 15 ప్రభాతవార్త

టెక్కలి శంభానవీధిలోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఎంఈఓ 1 డి.తులసిరావు, ఎంఈఓ 2 డి.చిన్నారావులచే పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి తమకు నచ్చిన పుస్తకాన్ని చదువుకుని విజ్ఞానవంతులు కావాలని, తెలుగు భాషలో గల కథలు, పుస్తకాలు, పురాణాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు చదివి సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి బి.రూపావతి, ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ సహాయకురాలు వి.అమ్మనమ్మ పాల్గొన్నారు.



## కోటబొమ్మాళిలో నేటి నుంచి ఉచిత యోగా శిక్షణ

కోటబొమ్మాళి, నవంబర్ 15 ప్రభాతవార్త:

నటరాజ్ యోగా సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడ్లా స్కూల్ అవరణలో ఆదివారం నుంచి ఉచిత యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని యోగా సొసైటీ సభ్యులు మద్ది రామారావు శనివారం తెలిపారు. యోగా ఇన్‌స్ట్రక్టర్ స్వామినాయుడు భోధన పర్యవేక్షణలో సంపూర్ణ ఉచిత యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 5.45 నుంచి 7 గంటల వరకు 15 రోజులు పాటు ఈ శిక్షణ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## దైవత్వంతోనే మానవ మనుగడ : ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



వీరఘట్టం, నవంబర్ 15 ప్రభాతవార్త

దైవత్వంతోనే మానవ మనుగడ సాధ్యమని, దీన్ని ప్రతి ఒక్కరు గుర్తెరగాలని, దైవత్వం వైపే మొగ్గు చూపాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వామి అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వామి అయ్యప్ప దేవాలయం వీరఘట్టం లో ఏర్పాటు కావడంతో మండలానికి సరికొత్త శోభ వచ్చినట్లు అయ్యిందని ఆయన అన్నారు. ఎంతో ఆకర్షణీయంగా నూతన ఆలయాన్ని నిర్మించి ప్రారంభం కావడంతో ఆధ్యాత్మిక పరిమళాలు మరింతగా వికసిస్తాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం, ప్రతిష్ట వివరాలు, తదితర అంశాలను ఆలయ కమిటీ ఎమ్మెల్సీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధమలపాటి వెంకటరమణ నాయుడు, వైకాపా సీనియర్ నాయకులు ధవళేశ్వరరావు, కళింగ ప్రేమ భూషణరావు. పిన్నింటి శ్రీనివాసరావు, శంభాన శ్రీనివాసరావు, భోగిమణి, కెంగువ ఆంజనేయులు, అంబల్ల రవి పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## 17 మందిపై బైండోవర్ కేసులు



వీరఘట్టం, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని 17 మంది వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై జి.ఫణీంద్ర బాబు శనివారం విలేకరులకు తెలిపారు. గతంలో బెల్టు షాపులు నిర్వహిస్తూ పాత ముద్దాయిలుగా గుర్తించిన వారిని తహశీల్దార్ వద్ద ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వీరు ఒక్కొక్కరికి రెండు లక్షలు షూరిటీతో పాటు రెండు సంవత్సరాలు కాల వ్యవధిగా నిర్ణయిస్తూ బైండోవర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## 1400 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం

వీరఘట్టం, నవంబర్ 15 ప్రభాతవార్త:



మండలంలోని గిరిజన గ్రామమైన చినగోర కాలనీ సమీపంలో శనివారం నిర్వహించిన దాడుల్లో 1400 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేసినట్లు ఎస్సై జి.కళాధర్ విలేకరులకు తెలిపారు. నాటు సారాను తయారు చేసినా, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పుస్తక ప్రదర్శన



పాతపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త:

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయం పాతపట్నం నందు శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విశ్రాంత శాఖా గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా మానసిక విశ్లేషకులు డాక్టర్ జి.రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయములో విజ్ఞానంనకు, వ్యక్తి వికాసంనకు, పోటీ పరీక్షలకు, నవలలు, ఆధ్యాత్మిక గ్రంథములు అనేకము ఉన్నాయని, వాటిని విద్యార్థిని విద్యార్థులు సకాలంలో వినియోగించుకొని వారి భావి జీవితంలో పోటీ పరీక్షల్లోనూ నిత్యజీవితంలో విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున రావు, విక్టరీ స్కూల్ డైరెక్టర్ బి.శంకర్ రావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వైకుంఠరావు, గ్రంథాలయ అధికారిణి డి.సాయమ్మ, సహాయకులు గుడియా సోమేశ్వరరావు, బీడీసీ ప్రతినిధులు ప్రభాకర్ రావు, కోటేశ్వరరావు, పాఠకులు లక్ష్మి, మల్లేశు, తరుణ్, ప్రవీణ, పవిత్ర, విక్టరీ స్కూల్, గాయత్రి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు బహూకరణ

పాతపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమములో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు పిలుపు నిచ్చారు. మండలంలో తిడ్డిమి గ్రామంలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ఎంపీడీవో హెచ్.వి రమణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో రవీంద్రతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కార్యాలయాలు మరియు వాటి పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలని, అలాగే గ్రామాల్లో ఎటువంటి అపరిశుభ్రత లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటే కార్యక్రమం చేయాలన్నారు. విద్యార్థులకు చేతులు శుభ్రపరచుకోవడంపై సరైన శిక్షణ ఇవ్వాలని ఆరోగ్య కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## జలుమూరులో ఘనంగా బాలల దినోత్సవం

జలుమూరు, నవంబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో భారత దేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవ వేడుకలను జలుమూరులో ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా లింగాలవలస జడ్పీహెచ్ఎస్ స్కూల్, కేజీబీవీ పాఠశాల, కరవంజి మోడల్ స్కూల్, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు జరిపారు. అదేవిధంగా కెవిఎన్ జిజిహెచ్ఎస్‌లో మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు మాట్లాడుతూ భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పిల్లలపై ఉన్న అపార ప్రేమను స్మరించుకుంటూ మన చిన్నారుల కలలు మరింత ఎత్తుకు ఎదగాలని, వారి బాల్యం నవ్వులతో నిండాలని కోరుకుంటూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.యశోద ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే పెన్ను, పెన్సిల్, ప్లాంకు ఈ సందర్భంగా అందజేశారు. అనంతరం స్వీట్స్‌ను పంచిపెట్టారు. మండల విద్యాశాఖ అధికారి టు ఎంవిఎన్ ప్రసాదరావు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి మాధవరావు, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్, కెవిఎన్‌జిజిహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రుంకానా అరుణ, ఉపాధ్యాయులు ఇప్పిలి వేణుగోపాల రావు, జల్లు రమణమూర్తి, చల్ల దుర్గాప్రసాద్, మెండ రామారావు,విశ్వనాథం పలువురు ఉపాధ్యాయులు పాల్గొని బాలల దినోత్సవం నిర్వహించారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

బలగ బ్రాంచ్, డి.నెం. 2-1-15/2A, నవీనా కాంప్లెక్స్, RIMS హాస్పిటల్ జంక్షన్, పాలకొండ రోడ్డు, బలగ, శ్రీకాకుళం – 532001 (ఏపీ). ఫోన్ : 08942-279792.

**ఋణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసు**

(సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీతలు : శ్రీమతి బలివాడ దివ్య, C/o జోయెల్ రాజ్‌కుమార పట్నాయక్ బలివాడ, ఫ్లాట్ నెం. 7, ఇంటి నెం. 217, శాంతినగర్, 4వ లైన్, ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ దగ్గర, శ్రీకాకుళం, ఏపి –532001.

విషయము: మా బలగ బ్రాంచ్, శ్రీకాకుళం నుండి పొందిన ఋణసౌకర్యాలు – అకౌంట్ నెం. 75510600006373 శ్రీమతి బలివాడ దివ్య, C/o జోయెల్ రాజ్‌కుమార పట్నాయక్ బలివాడ పేరున కలదు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా తేది.04.11.2025 న మీకు తిరుగు రశీదుతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మేము మీకు పంపిన రిజిస్టర్డ్ నోటీసు యొక్క ఎక్నాలెడ్జ్‌మెంట్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందజేయబడలేదు కావున, మేము ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.03.11.2025 నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము రూ. 38,48,282/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ రూ. 18,945.42/- (అక్షరాల పద్దెనిమిది వేల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయలు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) ప్లస్ వసూలు కాని వడ్డీ రూ. 79,529.62 (అక్షరాల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మరియు అరవై రెండు పైసలు మాత్రమే) ప్లస్ చక్రవడ్డీ మొత్తం రూ. 758/- (అక్షరాల ఏడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) నుండి వర్తించని వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

షెడ్యూలు-ఎ: శ్రీకాకుళం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు శ్రీకాకుళం మండలం మరియు జిల్లా, శ్రీకాకుళం మున్సిపల్ పరిధి, శ్రీకాకుళం టౌన్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, బలగ వార్డు, బలగ ఏరియా, భారతి నగర్ కాలనీ, యల్.పి.నెం. 128/1982, ఆర్.యస్.నెం. 236/1, నవీన డోర్ నెం. 1-3/6-15, టి.యస్.నెం. 408/1 ప్రకారం ఫ్లాట్ నెం. 48,49,52 & 53 నందు 1183.26 చ॥గ॥లు లేదా 989.72 చ॥మీ॥లలో (భౌతిక స్థలం ప్రకారం) విస్తీర్ణం. మొత్తం స్థలం హద్దులు: తూర్పు: రిజర్వ్ స్థలం, దక్షిణం: 60 అ॥లు వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 47 & 51, ఉత్తరం: 30 అ॥లు వెడల్పు లేఅవుట్ రోడ్డు.

షెడ్యూలు-బి: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రార్ పరిధి, శ్రీకాకుళం మండలం మరియు జిల్లా, శ్రీకాకుళం టౌన్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, బలగ ప్రాంతం, బలగ వార్డు, భారతినగర్ కాలనీ వద్ద ఆర్.యస్. నెం. 236/1, టి.యస్.నెం. 408/1 లో మొత్తం 1183.26 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 42.46 చ॥గ॥ లేదా 35.50 చ॥మీ॥ స్థలంతో "యస్.యస్. సంపత్ రెసిడెన్సి" లో స్టిల్ట్ ఫ్లోర్ లో 100 చ॥అ॥ కారు పార్కింగ్ మరియు ప్లింత్ ఏరియా విస్తీర్ణం 1065 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీ) కలుపుకొని మూడవ అంతస్థులోని ఫ్లాట్ నెం. 403 కలదు. మూడవ అంతస్థులోని ఫ్లాట్ నెం. 403 హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: ఫ్లాట్ నెం. 405 ఆ తర్వాత శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 402 ఆ తర్వాత శూన్యాకాశం.

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 9472/2023 తేది 12/10/2023 ప్రకారం శ్రీమతి బలివాడ దివ్య, C/o జోయెల్ రాజ్‌కుమార పట్నాయక్ బలివాడ పేరున ఆస్తి కలదు.

తేది : 04.11.2025
స్థలం : బలగ

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా